ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 172, పేజీలు : 12 వెల : 6.50



లలితసంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇకలేరు 2లో

రాజ్యసభ ప్యానెల్ వైస్‌చైర్మన్‌గా విజయసాయి




శుక్రవారం పోలవరం వద్ద వరద ఉధృతి దృశ్యం



ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గరిష్ఠ స్థాయికి చేరుకున్న వరద

## ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత

### మొదటి ప్రమాద హెచ్చరిక వద్ద నిలకడగా వరద

**ధవళేశ్వరం,జూలై 21, ప్రభాతవార్త:** అఖండ గోదావరికి వరదల సీజన్ గత యేడాదితో పోలిస్తే ఈ సీజన్ ఆలస్యంగా మొదలైంది. గత నాలుగు రోజులనుండి అల్పపీడన ప్రభావంతో గోదావరి వరద ఉధృతి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వచ్చినా, వరద ఉధృతి శుక్రవారం సాయంత్రం నుండి నెమ్మదిగా తగ్గుతూ వస్తోంది. భద్రాచలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 43.70 అడుగులకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, అనంతరం శుక్రవారం ఉదయం గం:11లు నుండి ≫2

## పేదల ఇళ్ల నిర్మాణం కేసులో హైకోర్టు తీర్పు వాయిదా




**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో సీఆర్డీఏ పరిధిలోని ఆర్‌జోన్ -5 భూముల్లో పేదలకు ఇళ్ల నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఆర్‌జోన్-5 భూముల్లో నివేశన స్థలాలు కేటాయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ,. స్టేను కోరుతూ ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను అమరావతి ప్రాంత రైతులు ఆశ్రయించారు. అయితే వారికి ప్రతికూలరీతిలో ఉభయకోర్టులు తీర్పును ఇచ్చాయి. దీంతో ఈ ప్రాంతంలో పేదలకు భూములను ఏపీ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలను కేటాయించింది. ఇక్కడ ఇళ్ళ నిర్మాణానికి సన్నద్ధమవుతుంది. దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఇళ్ళ నిర్మాణానికి అనుమతిని ఇవ్వలేదని వారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్ళను నిర్మించయకుండా న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జీవో నెంబరుపై 45పై హైకోర్టు, సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదని, కాబట్టి నిర్మాణాలు చేసుకోవచ్చుని అర్థమని ప్రభుత్వ న్యాయవాదులు తమ వాదనను ధర్మాసనానికి వివరించారు. గత ప్రభుత్వం ఇక్కడ 1652 ఎకరాలను విక్రయిస్తే స్పందించన వారు. పేదలకు ఇళ్ళస్థలాలను ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇస్తుంటే అడ్డుకుంటున్నారని న్యాయవాదులు వాదనలు విన్పించారు. ప్రతివాదులన్యాయ వాదులు ఈ భూములను రైతులుపూర్తిగా సీఆర్డీఏకి అప్పగించలేదనివాదించారు. భూ ములపై ప్రభుత్వానికిగాని, సీఆర్డీఏకిగాని హక్కులేదని వాదించారు. ఉభయ వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పునురిజర్వు చేసినట్లు ప్రకటించింది.

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్



శుక్రవారం చేనేత కార్మికుల ఖాతాల్లో నేతన్న నేస్తం నగదు బటన్ నొక్కి జమ చేస్తున్న సీఎం జగన్

### సిఎం జగన్ ఎద్దేవా

### దత్తపుత్రుని అసత్యప్రచారాన్ని ఎవరూ నమ్మరు

### వెంకటగిరిలో ఐదోవిడత 'నేతన్న నేస్తం' నగదు బటన్ నొక్కి జమచేసిన సిఎం

**వెంకటగిరి, జులై 21, ప్రభాతవార్త:** మాజీ సీఎం చంద్రబాబునాయుడు దగ్గర దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ వలంటీరుగా పని చేస్తున్నారని సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలో ఐదో విడత నేతన్న నేస్తం నగదు ల్యాప్‌టాప్ బటన్‌నొక్కి చేనేత కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి దత్తపుత్రుడు బాబుకు వలంటీరుగా పని చేస్తున్నట్లు విమర్శించారు. దత్తపుత్రుడు బాబు దగ్గర ప్యాకేజీ తీసుకొని విమర్శలు చేస్తున్నట్లు తెలిపారు. దుష్ట చతుష్టాలు ప్రభుత్వం, తమ మంత్రులు, ఎమ్మెల్యేలపై దుష్ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లను దత్తపుత్రుడు విమర్శించడం విచారకరమన్నారు. వలంటీర్లు అవ్వ తాతల వద్దకు వెళ్లి చిరునవ్వుతో ప్రతినెల ఒకటో తేదిన సూర్యోదయం ముందే పెన్షన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వంపై కట్ట కట్టుకొని కొంత మంది అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి అసత్య ప్రచారాల్నినమ్మరని చెప్పారు. 2024 ఎన్నికల్లో దత్తపుత్రుడు టీడీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. వైసీపీది సంక్షేమ ప్రభుత్వం అని, టీడీపీది సంక్షభ ప్రభుత్వం అని తెలిపారు. బీసీలు వెనుకబడిన వారు కాదని, బ్యాక్‌బోన్ లాంటివారని తెలిపారు. చేనేత పరిశ్రమ వలన దేశానికి మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. చేనేత కార్మికులకు ఇప్పటివరకు నాలుగు దఫాలు ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. ఇప్పుడు ఐదవ దఫా ఖాతాలో జమ చేస్తున్నట్లు వివరించారు. 80 వేల మంది చేనేత కార్మికులకు 193 కోట్ల 63 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు ≫2

# వివేకా హత్యకు అవినాశ్, భాస్కర్ రెడ్డి కుట్ర

### ఛార్జిషీట్‌లో వెల్లడించిన సిబిఐ

### 259వ సాక్షిగా షర్మిల

**హైదరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కలిసి కుట్ర పన్నారని సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో వుంది. గత జూన్ నెల 30వ తేదీన ఈ ఛార్జిషీట్‌ను సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేయగా దీనికి సంబంధించిన విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ ఛార్జిషీట్‌లో అనేక అంశాలను ప్రస్తావించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో వై.ఎస్ షర్మీల వాంగ్మూలాన్ని తీసుకోవడంతో పాటు ఆమెను 259వ సాక్షిగా పరిగణించారు. ఆమెతో పాటు ఎపి సిఎం జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి, ఎపి విశ్రాంత సిఎస్ అజయ్ కల్లాం సహా మరికొందరి సాక్ష్యాలను సిబిఐ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది.

వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ ముగింపు దశకు చేరుకున్న తరుణంలో గత నెల దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని అంశాలు రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్నాయి. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిల పాత్ర వుందని మొదటి నుంచి చెబుతూ వచ్చిన సిబిఐ దీనికి అనుగుణంగానే ఛార్జిషీట్‌లో వీరి గురించి అనేక వివరాలను పొందుపరచింది. వివేకా హత్యకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారనేది ముమ్మాటికీ వాస్తవమని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు తమ వద్ద వున్నాయని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు కుట్ర పన్నడంతో పాటు సాక్ష్యాల చెరిపివేతకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు పాల్పడ్డారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలోనే వివేకా హత్య కేసులో ఉదయ్ కుమార్ రెడ్డిని ఎ6గా, భాస్కర్ రెడ్డిని ఎ7గా అవినాష్ రెడ్డిని ఎ8గా చేర్చామని సిబిఐ పేర్కొంది. రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగిందని సిబిఐ పేర్కొంది. కడప జిల్లా రాజకీయాల్లో వివేకా చురుకైనపాత్రపోషిస్తుండడంతో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ≫2




## సోలార్ పరిశ్రమలో విరిగిపడిన మట్టిపెళ్లలు

### ఇద్దరు కార్మికులు దుర్మరణం

### మరో నలుగురికి తీవ్రగాయాలు



**నంద్యాల, జూలై 21, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం ప్రాంతంలో ఉన్న సోలార్ పరిశ్రమలో శుక్రవారం మట్టిపెళ్ళలు పడి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు గత కొన్ని నెలలుగా ఆ పరిశ్రమలో పనిచేస్తున్నారు. శుక్రవారం పనిచేయడానికి టన్నల్‌లోకి ప్రవేశించిన కార్మికులు ఐదుమంది ముందుగానే లోపలికి వెళ్లారని మరో ఇద్దరు వెళ్తుండగా మట్టి పెళ్లలుపడి అక్కడికక్కడే మృతిచెందారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మోనో బిక్ బొక్తా (42) సోనా బోక్తా (33)అనే కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయినట్లు తెలుస్తోంది. మరికొంతమంది ≫2



## రోడ్డుప్రమాదంలో యువకుని మృతి

### కాన్వాయ్ నుంచి దిగి మానవత్వం చాటుకున్న మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని చూసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి చలించిపోయి కాన్వాయ్ దిగి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలులో జరిగే ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంత్రి మార్కాపురం నుంచి ఒంగోలుకు బయలుదేరారు. మార్గమధ్యంలోని పేర్నమిట్ట వద్ద కొద్దిక్షణాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలోఓయువకుడు మృతిచెంది రోడ్డుపై ≫2



కోల్‌కతాలో శుక్రవారం టిఎంసి మద్దతుదారులు భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# బాబు వద్ద వలంటీర్‌గా పవన్

తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఒక నిజం, ఆయన ఒక నమ్మకం అని సంబోధించారు. మాట తప్పని మడమ తిప్పని నేత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతర పండుగను గుర్తించాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బీసీ భవన్, అల్లూరుపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిధులు కావాలని కోరగా ఆయన వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పండుగ గుర్తిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనంమ్మ, ఎమ్మెల్యేలు సంజీవయ్య, బియ్యంరెడ్డి, ఎమ్మెల్సీ మురళీధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ- సర్వే పరిధిలో ఇనాం భూముల వివరాల నమోదు

## ప్రభుత్వ తాజా నిర్ణయం

**విజయవాడ,జూలై21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భూముల సమగ్ర రీ సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా మరుగ్గా సాగుతున్న ఈ రీసర్వే పరిధిలో ఇనాం సర్వీసు భూముల వివరాలను చేర్చాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు వీలుగా ఇనాం భూములను రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని నిర్ణయించింది.ఇందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ అధికార యంత్రాంగం జిల్లా అధికారులకు ఆదేశించింది.ప్రభుత్వం సమగ్ర రీసర్వేను నిర్వహించింది.భూములకు హక్కులకు శాశ్వత ప్రయోజనం కల్పిస్తోంది.ఇప్పటికి రాష్ట్ర వ్యాప్తం భూమి హక్కు రీసర్వేను 2000లకుపైగా గ్రామాల్లో నిర్వహించింది.తద్వారా హక్కుదారులకు భూహక్కు ధ్రువీకరణ పత్రాలను అందజేసింది.అయితే ఈ రీ సర్వే సందర్భంలో ఇనాం సర్వీసు భూముల వివరాలు నమోదు చేయడం లేదని పలువురు ప్రభుత్వానికి ఆయా కార్యక్రమాల్లోను,స్పందనలోను ఫిర్యాదు చేశారు.వీటిపై స్పందించిన ప్రభుత్వం ప్రజలనుంచి వచ్చిన అభ్యర్థనలపై రెవెన్యూశాఖ స్పందించి ఆ ఇనాం భూములను రీసర్వే పరిధిలోకి తీసుకుని వెళ్లాలని ఆదేశించింది.ఇనాం రద్దు(సవరణ) చట్టం 16/2013ను అనుసరించి రైతు వారి పట్టాపై అమ్మిన భూములను నిషిద్ధ జాబితాలో చేర్చారు. రీ- సర్వే సమయంలో వాటి వివరాలను రికార్డుల్లో నమోదు చేయడం లేదు.ఈ క్రమంలో ప్రజా అభ్యర్థనను అనుసరించి ఇనాం సర్వీసు భూముల పట్టాదారులు/వారసులు/అనుభవదారులు, కొనుగోలుదారుల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని ఆ శాఖకు స్పష్టతను ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో ఇనాం భూముల హక్కుదారులకు వారి ఆధీనంలో భూము లపై శాశ్వత పరిష్కారానికి వీలు చిక్కుతుంది.ఈ సమస్యపై సుదీర్ఘకాలం ఇనాం దారులు ప్రభుత్వా నికి విజ్ఞాపనలు చేస్తూ వస్తున్నారు.రీసర్వేవలన ఇనాం భూములకు ప్రత్యేకించిన గుర్తింపు ఉంటుంది.

# వివేకా హత్యకు అవినాష్, భాస్కర్ రెడ్డి కుట్ర

శివశంకర్ రెడ్డిలు రాజకీయ కారణాలతో కక్ష పెంచుకుని వివేకాకు వ్యతిరేకంగా కుట్ర పన్నారని సిబిఐ తన ఛార్జిషీట్‌లో వివరించింది. 2017 ఎంఎల్‌సి ఎన్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మినహా మిగిలిన ప్రాంతాలలో గెలవడం వైసిపి శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని సిబిఐ తెలిపింది. గెలుస్తామన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని, అయితే పులివెందుల డివిజన్‌ను అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు వర్గవైక్షిస్తూ వివేకా ఓటమికి కారణమయ్యారని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు తనకు వెన్నుపోటు పొడవడంతో వివేకా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఎర్ర గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని సిబిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కడప ఎంపి టికెట్ అవినాష్ రెడ్డికి దక్కకుండా వుండేందుకు వివేకా యత్నించారని, దీంతో అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి వివేకాపై కక్ష పెంచుకుని, నేర చరిత్ర వున్న శివశంకర్ రెడ్డి ద్వారా హత్యకు కుట్ర పన్నారని సిబిఐ పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిల పాత్రపై మరిన్ని ఆధారాల కోసం ఫోటోలు, గూగుల్ టేకౌట్, ఫోన్ల లోకేషన్ డేటా వివరాలను ఈ సందర్భంగా సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. వివేకా హత్య కేసులో ఇప్పటి వరకు దొరకని సమకూర్చారని ఇంకా వెల్లడికా లేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసుపై ఇంకా విచారణ సాగుతోంది. వివేకా ఇంట్లో వైఫై రూటర్లకు కనెక్షన్ల వారి వివరాలను సేకరిస్తున్నట్లు సిబిఐ ఛార్జిషీట్‌లో వుంది. ఇందుకోసం ఆపిల్ అధికారులతో సంప్రదించామని సిబిఐ వెల్లడించింది. పలు మొబైల్ ఫోన్లకు సంబంధించిన ఫోరెన్సిక్ నివేదికలు త్రివేండ్రం సీడాక్ నుంచి అందాల్సి వుందని, ఇదే సమయంలో హత్య జరిగిన సమయంలో వివేకా రాసిన లేఖపై నిన్ హైడ్రిన్ పరీక్ష నివేదిక కూడా రావాల్సి వుందని సిబిఐ కోర్టుకు తెలిపింది. వివేకా హత్యలో వివేకా పిఎ కృష్ణారెడ్డి పాత్రపై అనుమానాలు వున్నా తగిన ఆధారాలు లభించలేదని సిబిఐ పేర్కొంది. ఈ కేసులో వివేకా ఇంట్లో పనిమనిషి లక్ష్మీ ఆమె కుమారుడు ఏదుల ప్రకాష్‌లు ఈ కేసులో అనుమానితులని సిబిఐ పేర్కొంది. వివేకా హత్యకు సంబంధించిన సాక్ష్యాలను చెరిపివేసినపుడు వై.ఎస్ మనోహర్ రెడ్డి అక్కడే వున్నా , అతని ప్రమేయంపైనా ఆధారాలు లభించలేదని సిబిఐ ఛార్జిషీట్‌లో వెల్లడించింది. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సవాల్ చేయడంపైనా సిబిఐ ప్రస్తావించింది. సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జూలై 18వ తేదీన విచారించిన సుప్రీం ధర్మాసనం, జూన్ 30వ తేదీన దాఖలు చేసిన ఛార్జిషీట్ వివరాలను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పాటు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పైనా రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ రెండు అంశాలపై సెప్టెంబర్ రెండవ వారంలో విచారణ జరగనున్నందున దీని తరువాత సుప్రీం కోర్టు ఆదేశానుసారం వివేకా హత్య కేసులో తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది.

**వివేకా హత్య కేసులో 259వ సాక్షిగా షర్మిల**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో వై.ఎస్ షర్మిలను సిబిఐ అధికారులు సాక్షిగా పరిగణించారు. షర్మిలను 259వ సాక్షిగా పేర్కొన్న సిబిఐ ఈ సందర్భంగా ఆమె వాంగ్మూలాన్ని కోర్టుకు సమర్పించింది. కాగా షర్మిల వాంగ్మూలంలో పలు కీలక విషయాలు వుండడం గమనార్హం. హత్యకు కొన్ని నెలల ముందు వివేకా బెంగళూరులోని తన ఇంటికి వచ్చారని షర్మిల సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు. కడప ఎంపీగా పోటీ చేయాలని ఆయన తనను కోరారని, ఎంపీగా అవినాష్ రెడ్డి పోటీ చేయరాదని వివేకా చెప్పారని ఆమె తన వాంగ్మూలంలో వివరించారు. అవినాష్‌కు కడప ఎంపి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పించాలని ఆయన కోరారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా పలుమార్లు ఒత్తిడి చేయడంతో తాను ఎంపికి పోటీ చేసేందుకు ఇష్టపడ్డానని షర్మిల తెలిపారు. తన తల్లి విజయమ్మపై బాబాయ్ పోటీచేసిన తరువాత తమ కుటుంబంతో ఆయనకు కొంత దూరం పెరిగిందని, ఈ కారణంగానే ఎంపి టికెట్ తనకు రావాలని ఆయన భావించి వుంటారని షర్మిల తెలిపారు. తన బాబాయ్ వివేకా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓడిపోయేందుకు అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలతో పాటు మరికొందరు కారణమని షర్మిల సిబిఐకి తెలిపారు. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా...లోపల కోల్డ్ వార్ వుండేదని షర్మిల తెలిపారు. కాగా షర్మిలతో పాటు ఏపి సిఎం జగన్ ఓఎస్‌డిగా వున్న కృష్ణ మోహన్ రెడ్డి, ఏపి విశ్రాంత చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లాం, వైసిపి సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జగన్ అటెండర్ గోపరాజు నవీన్‌ల వాంగ్మూలం కూడా సిబిఐ తన ఛార్జిషీట్‌లో వుంచింది.




మహిళలపై దుశ్చర్యలకు నిరసనగా మణిపూర్‌లో గిరిజనులు శుక్రవారం భారీ ప్రదర్శన జరిపిన దృశ్యం

# ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లు ఎత్తివేత

44.70 అడుగులకు చేరుకుని స్థిరపడింది.గోదావరి ఎగువ భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకోవడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను పూర్తిగా ఎత్తివేసారు.దాంతో తొమ్మిది లక్షల 75 వేల 187 క్యూసెక్కుల వరదనీరు నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది.ధవళేశ్వరం బ్యారేజీ వద్ద శుక్రవారం సాయంత్రం 11.60 అడుగుల వరకు వరద ఉధృతి కొనసాగి సాయంత్రం ఏడు గంటలనుండి నిలకడగా మారింది.మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు రాకుండా వరదనీరు నెమ్మదిస్తుండడంతో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు కొంత ఊరట లభించింది.గోదావరి పరివాహక ప్రాంతాలలో గత 24 గంటలలో అల్పపీడన ప్రభావం తగ్గి వర్షాలు కురవకపోవడంతో రాబోయే రెండు, మూడు రోజుల్లో నది తీవ్రత బాగా తగ్గి సాదారణ స్థాయికి చేరుకోగలదని అధికారులు బావిస్తున్నారు.

గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం,పేరూరులలో నది నీటిమట్టాలు తగ్గుతూ వస్తున్నాయి.భద్రాచలంలో 44.20 అడుగుల నుండి 41.74 అడుగులకు, పోలవరంలో 11.640 మీటర్ల నుండి తగ్గుతూ వస్తోంది.శుక్రవారం డెల్టా కాలువలకు 11,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

# రాజ్యసభ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా విజయసాయి



**విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వి.విజయసాయిరెడ్డి రాజ్యసభ వైస్ చైర్మన్ల ప్యానెల్‌కు ఎంపికయ్యారు. ఈ ప్యానల్‌ను ఇటీవల పునర్వ్యవస్థీకరించినట్టు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ గురువారం సభలో ప్రకటన చేశారు. ప్యానల్ వైస్ చైర్మన్లలో సగంమంది మహిళలు ఉన్నారని ఆయన చెప్పారు. కొత్త ప్యానెల్ వైస్ చైర్మన్లుగా ఎంపికైన సభ్యుల్లో విజయసాయిరెడ్డితో పాటు పిటి ఉష, ఎస్.ఫాం గ్నోన్ కోన్యాక్, ఫౌజియా ఖాన్, సులతా దేవ్, ఘనశ్యామ్ తివారీ, హనుమంతయ్య, సుఖేందు శేఖర్ రాయ్ ఉన్నారు. రాజ్యసభ నిబంధనల ప్రకా రం ఎంపీలను ఈ ప్యానెల్‌కు చైర్మన్ నామినేట్ చేయాలి. చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమ యంలో వీరిలో ఒకరు సభను నడుపుతారు.

# రోడ్డుప్రమాదంలో యువకుని మృతి

పడిఉండటాన్ని చూసిన మంత్రి తీవ్రంగా చలించిపోయాడు. తన వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేసి కాన్వాయ్ నుంచి దిగిన మంత్రి సురేష్ యువకుడు మృతదేహం వద్దకు వెళ్లి విచారం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన వివరాలను తెలుసుకున్న మంత్రి సత్వర చర్యలు చేపట్టాలని ప్రమాదస్థలం నుంచే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అధికారులు, పోలీసులతో మాట్లాడిన మంత్రి త్వరితగిన యువకుడి మృతదేహానికి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. యువకుడు కోల్పోయిన బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని, వాహన చోదకులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. యువకుడి ప్రమాదఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# విరిగిపడిన మట్టిపెళ్లలు

కార్మికులు తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్నారు. ఈసంఘటనపై యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు. కార్మికులు మృతి చెందడంతో మిగతా వందలాది మంది కార్మికులు ఆవేశంతో అక్రోశంతో రగిలిపోయి అక్కడ ఉన్నటువంటి కారును, ఫ్యాక్టరీ సామానును ధ్వసం చేశారు. కంపెనీ యాజమాన్యం ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికులను పనిలో దింపడం విశేషం. జిల్లా అధికారులు కూడ కంపెనీ యాజమాన్యం ఇష్టానుసారం చేసిన పనులు చూసి చూడనట్లు వ్యవహారిస్తుందని ఆరోపిస్తున్నారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలించారు. వర్షాలు పడుతున్నందున టన్నల్ పై కెనాల్ ప్రవహిస్తున్నందున మట్టిపెళ్ళలు విరిగిపడి ఇద్దరు కార్మికులు మృతిచెందారని తెలిపారు. సంఘటన స్థలాన్ని సిపిఎం, సిపిఐ, సిఐటియు నాయకులు శ్రీదర్‌యాదవ్, గౌస్‌దేశాయ్, భాస్కర్, బాలవెంకటేలు, టిడిపి నాయకుడు గౌరు వెంకటరెడ్డి సందర్శించి బాధితులను పరామర్శించారు. బాధితులకు కార్మిక చట్టం ప్రకారం న్యాయం జరగాలని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శవాలు తీసివేయకుండా తోటి కార్మికులు అడ్డుతగిలి న్యాయం జరగాలని అక్కడే భీష్మించుకొని కూర్చొన్నారు. జిల్లా లేబర్ అధికారి బషిరున్నిసా బేగం యాజమాన్యంతో మట్లాడి ఒక్కొక్క కుటుంబానికి రూ.28 లక్షల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు జరగకుండా కంపెనీ యాజమాన్యం పనిభద్రతతో పాటు రక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# ఎన్ఐఎ అదుపులో ఆర్‌కె సతీమణి శిరీష

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** మావోయిస్టు అగ్రనేత, దివంగత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ ఆర్‌కే సతీమణి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన శిరీషను శుక్రవారం సాయంత్రం ఎన్ఐఏ కేంద్ర దర్యాప్తు సంస్థ వారు ప్రత్యేక బలగాలతో ఆలకూరపాడు వచ్చి కారులో బలవంతంగా తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు. బంధువులకు ఎలాంటి సమాచారం లేకుండా బలవంతంగా శిరీషను అదుపులోకి తీసుకోవడం విరసం అగ్రనాయకులు శిరీష భావ జి.కళ్యాణ్‌రావు ఆవేదనతో టంగుటూరు పోలీసు స్టేషన్ వద్ద విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎంత ఎన్ఐఏ సంస్థ అయిన రాజ్యాంగాన్ని వారి చేతుల్లోకి తీసుకొని ఈ విధంగా అరెస్టు చేయడం ఇది ప్రజాస్వామ్యమా అని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అదుపులోకి



తీసుకున్న శిరీషను వెంటనే విడుదల చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. శిరీషను ఎక్కడికి తీసుకెళ్లిందని కూడా పోలీసులు చెప్పడం లేదని కళ్యాణ్‌రావు ఆవేదనవెలిబుచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళనలో ఉన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:21/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 689123
2nd Prize Rs.7000/- 76110
3rd Prize Rs.3500/-
14261 22915 27554 31521 33756
53639 58742 65129 67622 72590
4th Prize Rs.200/-
0253 0347 0982 1327 1362 2827 4109
5172 5670 6170
5th Prize Rs.100/-
0781 0833 2729 3340 3503 4384 7699
7867 7887 8453
6th Prize Rs.50/-
0004 0980 3107 4436 5822 7171 9115
0078 1408 3444 4449 5858 7174 9138
0081 1667 3468 4453 5865 7292 9252
0091 1698 3483 4594 5891 7592 9268
0115 1783 3522 4636 5898 7618 9328
0190 1797 3759 4772 6067 7637 9535
0214 2040 3761 4873 6174 7725 9574
0313 2362 3777 4898 6177 8142 9612
0331 2583 3792 4943 6549 8150 9686
0395 2615 3875 5253 6563 8170 9763
0517 2877 4165 5349 6775 8203
0565 3006 4298 5434 6834 8532
0694 3010 4333 5600 6890 8627
0791 3046 4345 5665 6922 8974
0954 3100 4348 5783 6993 9072

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 193852
2nd Prize Rs.7000/- 44580
3rd Prize Rs.3500/-
03989 16892 28665 32125 57800
60379 62803 66174 69763 88806
4th Prize Rs.200/-
0221 1129 1375 5166 5427 6323 6485
7167 8501 8564
5th Prize Rs.100/-
1439 2342 2599 3270 3527 4447 6284
9012 9546 9826
6th Prize Rs.50/-
0435 2373 3570 5031 6290 7395 8975
0576 2381 3597 5082 6466 7559 9253
0612 2562 3678 5113 6587 7646 9260
0642 2573 3779 5156 6601 7740 9265
1012 2645 3801 5260 6691 7751 9331
1081 2648 4018 5312 6764 7805 9473
1183 2780 4107 5320 6801 7910 9711
1185 2915 4243 5366 6861 7978 9750
1695 2931 4286 5542 6917 8286 9804
1697 3004 4585 5549 7016 8322 9811
1762 3089 4687 5577 7037 8366
1926 3152 4774 5592 7039 8432
1976 3352 4890 5641 7042 8509
2113 3473 4954 5879 7375 8754
2116 3528 4972 6188 7386 8814

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:21/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 756779
2nd Prize Rs.7000/- 36171
3rd Prize Rs.3500/-
08617 13264 21296 35833 54745
63480 64671 69735 77615 81449
4th Prize Rs.200/-
0055 0931 1015 1582 2551 2709 3233
3713 5505 8257
5th Prize Rs.100/-
1195 1360 1581 2533 2807 4794 7845
9185 9383 9451
6th Prize Rs.50/-
0015 1483 2338 3187 5154 6664 9169
0090 1508 2339 3207 5204 6731 9270
0116 1529 2355 3354 5215 6798 9418
0262 1653 2397 3688 5222 6813 9542
0368 1879 2515 3689 5586 7387 9696
0421 1904 2604 4030 5617 7413 9705
0700 1969 2779 4095 5781 7476 9736
0734 1992 2790 4312 5951 7791 9830
0908 2127 2825 4343 6046 7835 9895
0911 2163 2872 4400 6093 7857 9972
0985 2219 2941 4470 6188 7910
1171 2223 3075 4508 6201 7948
1244 2274 3080 5018 6220 7982
1403 2276 3124 5034 6255 7987
1425 2326 3151 5080 6392 8761

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 417544
2nd Prize Rs.7000/- 87246
3rd Prize Rs.3500/-
04233 13252 45319 49172 50881
57380 59700 73606 75325 96766
4th Prize Rs.200/-
0762 0830 1141 1507 3326 3691 4403
6581 9453 9852
5th Prize Rs.100/-
0817 1154 1619 2553 2723 6149 6409
8086 8779 9937
6th Prize Rs.50/-
0075 1335 2820 4215 6598 7443 9289
0275 1356 3138 4435 6606 7457 9520
0297 1424 3192 4485 6630 7532 9581
0353 1550 3323 4697 6814 7578 9702
0419 1770 3354 4789 6820 7624 9747
0497 1969 3458 4941 6931 7762 9889
0546 2102 3482 5143 6959 7921 9929
0679 2126 3489 5256 6998 7955 9971
0718 2176 3586 5385 7000 8228 9975
0990 2178 3602 5885 7039 8322 9995
1018 2466 3623 5923 7057 8375
1030 2511 3682 6224 7102 8430
1163 2608 3761 6450 7136 8623
1210 2798 3972 6588 7144 8637
1322 2808 4161 6589 7296 8646

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 888118
2nd Prize Rs.7000/- 70612
3rd Prize Rs.3500/-
00732 02165 09113 25891 32541
32857 39517 40629 74136 75960
4th Prize Rs.200/-
1243 2469 2739 3384 3501 4245 4520
5055 7080 8387
5th Prize Rs.100/-
0479 1028 1077 2788 4379 5249 5528
7186 7203 8428
6th Prize Rs.50/-
0025 1671 3037 3729 5071 7201 8835
0104 1739 3072 3787 5119 7227 9018
0289 2065 3150 3912 5391 7271 9082
0398 2077 3201 4021 5431 7325 9131
0418 2085 3310 4197 5479 7402 9383
0800 2143 3333 4237 5486 7448 9489
0808 2177 3343 4317 5558 7518 9563
0860 2187 3356 4493 5745 7624 9623
0926 2466 3367 4496 6113 7852 9654
1081 2627 3386 4570 6316 7930 9957
1144 2677 3499 4796 6323 7973
1214 2859 3601 4801 6334 8052
1254 2862 3603 4896 6420 8290
1617 2932 3617 4931 6477 8760
1643 3017 3619 5049 7017 8834

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 429836
2nd Prize Rs.7000/- 32820
3rd Prize Rs.3500/-
20454 21601 22377 25404 31523
35278 44465 55446 55948 58043
4th Prize Rs.200/-
1018 1491 2178 2505 3751 4373 4515
4997 6459 6650
5th Prize Rs.100/-
2398 3196 6537 7032 7372 7483 7736
8735 9642 9663
6th Prize Rs.50/-
0020 2124 3048 4876 6001 7512 9043
0236 2339 3050 5023 6194 7548 9120
0369 2381 3155 5060 6226 7664 9485
0452 2451 3247 5161 6364 7704 9503
0540 2550 3306 5266 6383 7763 9545
0587 2567 3318 5288 6431 7799 9607
1061 2613 3380 5290 6668 7953 9627
1091 2678 3674 5386 6698 8024 9809
1094 2696 3723 5514 6739 8192 9877
1322 2734 3762 5712 6758 8345 9961
1447 2821 3912 5744 6984 8573
1472 2878 3986 5787 7210 8601
1660 2887 4153 5835 7259 8750
1732 2914 4506 5878 7448 8911
1800 2964 4575 5942 7475 8965

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 797375
2nd Prize Rs.7000/- 18070
3rd Prize Rs.3500/-
30366 37858 50434 54236 58892
62019 63506 83686 84172 92770
4th Prize Rs.200/-
0016 1993 3551 4703 5230 5702 6826
7469 7498 9261
5th Prize Rs.100/-
0127 0720 0908 1732 2851 4223 4710
5208 6180 8322
6th Prize Rs.50/-
0079 1936 3487 4865 5959 7262 8646
0270 2280 3505 5063 6030 7443 8749
0402 2352 3542 5077 6116 7461 8898
0655 2375 3571 5091 6190 7531 9082
0670 2476 3658 5308 6266 7584 9444
0762 2481 3827 5510 6358 7590 9445
1165 2534 3886 5552 6388 7662 9467
1173 2561 3900 5562 6455 7738 9578
1267 2705 4071 5579 6533 7742 9780
1332 2806 4144 5621 6682 7854 9927
1385 2858 4542 5756 6785 8089
1696 2949 4553 5767 6800 8153
1766 2950 4765 5797 6866 8314
1848 3348 4806 5848 7128 8412
1906 3404 4841 5953 7162 8436

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 548542
2nd Prize Rs.7000/- 66863
3rd Prize Rs.3500/-
05691 19796 25008 26862 27289
48957 68812 77807 81706 98566
4th Prize Rs.200/-
1511 2339 5097 5130 5303 5481 5687
5907 5953 6068
5th Prize Rs.100/-
2603 3045 3774 5536 6213 8077 8489
8829 9243 9317
6th Prize Rs.50/-
0169 1244 2948 4518 6420 8057 9400
0204 1277 3002 4526 6458 8149 9444
0218 1376 3009 4576 6644 8212 9478
0269 1433 3214 4594 6694 8213 9479
0276 1541 3301 4645 6777 8294 9621
0487 1556 3421 4708 6856 8330 9641
0598 1788 3468 4822 7001 8472 9648
0817 1848 3577 5100 7111 8500 9768
0865 2095 3765 5154 7138 8616 9815
0879 2124 3771 5656 7180 8882 9916
0965 2338 3813 5803 7370 8884
1040 2439 3887 5911 7710 8899
1109 2495 4307 6044 7829 8921
1110 2756 4504 6062 7873 8978
1241 2775 4515 6130 8035 9195

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:21/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 422838
2nd Prize Rs.7000/- 35919
3rd Prize Rs.3500/-
07082 09165 22817 49472 52265
58823 74474 77283 81198 88783
4th Prize Rs.200/-
0825 0910 1375 1952 6747 7175 7811
8075 9443 9911
5th Prize Rs.100/-
0563 2769 3688 3772 4485 4567 5748
6205 8941 9816
6th Prize Rs.50/-
0088 1569 3227 4599 6258 7738 8927
0127 1603 3365 4643 6404 7766 9136
0295 1685 3425 4646 6554 8048 9163
0429 1927 3555 4721 6587 8070 9388
0520 1989 3581 4821 6763 8164 9644
0568 2081 3846 4833 6801 8278 9739
0736 2176 3929 4875 6951 8281 9809
0746 2499 4038 5252 7151 8285 9910
0749 2527 4107 5601 7171 8366 9947
0872 2582 4111 5636 7198 8574 9984
1012 2846 4227 5820 7446 8606
1223 2977 4338 6083 7466 8621
1427 3031 4363 6181 7566 8758
1460 3077 4413 6236 7599 8781
1482 3154 4588 6243 7688 8888

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 137479
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
03678 10907 14676 22808 27427
34064 37204 80138 95282 99762
4th Prize Rs.200/-
0878 3254 4046 5627 6774 7450 7835
8476 8938 9574
5th Prize Rs.100/-
0073 2913 3141 3486 6993 7665 8672
8724 8731 9589
6th Prize Rs.50/-
0053 1581 4009 5140 6815 8123 9256
0284 1802 4025 5181 6894 8130 9282
0409 1937 4061 5259 6895 8292 9315
0477 1943 4067 5422 6939 8385 9364
0756 2024 4161 5426 7079 8437 9458
0822 2039 4219 5461 7155 8482 9500
0895 2125 4508 5538 7196 8577 9691
0903 2204 4589 5596 7339 8583 9878
0916 2468 4617 5709 7409 8696 9894
1084 2616 4792 5800 7412 8698 9923
1142 2623 4981 6007 7423 8701
1235 2877 4991 6058 7504 8841
1287 3446 5015 6108 7652 9156
1358 3665 5046 6279 7780 9165
1393 3819 5125 6471 7836 9209

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:21/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 948972
2nd Prize Rs.7000/- 72438
3rd Prize Rs.3500/-
15508 26330 37216 37860 48631
59406 61703 72808 83320 94105
4th Prize Rs.200/-
0902 3038 3342 4640 5560 5912 5947
6631 8451 9887
5th Prize Rs.100/-
0701 0928 1187 1434 1867 3460 5718
5998 7572 7672
6th Prize Rs.50/-
0027 1270 2972 4716 6439 7749 9187
0144 1350 3014 4740 6501 7781 9420
0154 1508 3160 4866 6629 7831 9531
0163 1606 3282 5090 6725 8144 9687
0212 1634 3429 5259 6769 8156 9846
0395 1731 3491 5309 6884 8309 9852
0413 1788 3629 5528 7083 8362 9867
0574 1805 3726 5651 7253 8444 9898
0775 1868 3915 5690 7257 8817 9963
0907 1904 3968 5848 7333 8843 9980
0908 1991 4328 5877 7413 8854
1023 2240 4331 5896 7562 8861
1026 2256 4419 5970 7603 8865
1051 2846 4536 6036 7666 8924
1193 2957 4551 6342 7744 9131

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 725932
2nd Prize Rs.7000/- 47934
3rd Prize Rs.3500/-
14508 25371 36377 47226 58876
69712 71527 82270 82585 93405
4th Prize Rs.200/-
1372 1422 2136 2601 2746 3174 3826
6379 7540 8934
5th Prize Rs.100/-
0613 2891 3234 3537 3555 5143 7595
7644 7871 8327
6th Prize Rs.50/-
0096 1387 2848 4573 5991 7855 9255
0119 1390 2869 4613 6042 8039 9305
0148 1439 2979 4650 6096 8144 9326
0206 1497 3001 4665 6162 8226 9360
0324 1618 3049 4901 6168 8359 9512
0388 1660 3123 4994 6227 8375 9687
0536 1726 3175 5192 6633 8414 9710
0660 1729 3345 5225 6744 8502 9820
0668 1839 3368 5385 7125 8516 9853
0743 2058 3700 5388 7172 8892 9952
0955 2193 3832 5590 7290 9055
1047 2421 4178 5657 7351 9140
1112 2447 4332 5735 7527 9142
1198 2505 4389 5746 7602 9174
1265 2587 4492 5772 7662 9191

# లలిత సంగీత విద్వాంసుడు చిత్తరంజన్ ఇక లేరు

## 1500 పాటలకు సంగీతం, 8వేల గీతాలాపనలు సంగీతంపై అనేక విప్లవాత్మక పరిశోధనలు రేపు అంత్యక్రియలు



చిత్తరంజన్ (ఫైల్)

**హైదరాబాద్, జులై 21 ప్రభాతవార్త :** అమ్మ నేర్పించిన పలుకులతో స్వరాలు నేర్చుకొని ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహాభాష్యం చిత్తరంజన్ (84)తుదిశ్వాస విడిచారు. సుమారు 1500 పాటలకు సంగీతం అందించడంతో పాటు 8వేల పాటలు పాడారు. గానరత్న, కళారత్న, లలిత గంధర్వ, కళానిధి, లలిత సంగీత చక్రవర్తి, మధుర స్వరనిది, లలిత సంగీత సామ్రాట్ లాంటి అనేక బిరుదులు చిత్తరంజన్ సొంతమయ్యాయి. కులదైవం, స్వర్ణగౌరీ, విధివిలాసం, సూర్యచంద్రులు చిత్రాలకు పాటలు పాడిన ఆయన మన మహాత్ముడు, శ్రీయాదగిరి లక్ష్మీనంసింహస్వామి మహత్యం సినిమాలకు సంగీత దర్శకత్వం కూడా వహించడంతోపాటు అనేక డాక్యుమెంటరీ చిత్రాలకు సంగీతాన్ని అందించారు. రంగాచార్యులు పేరుందేవిలకు జన్మించిన డాక్టర్ చిత్తరంజన్ నగరంలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. వయోభారంతో అనారోగ్యం పాలు కాగా చాలా రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇతనికి ముగ్గురు ఆడపిల్లల సంతానం కాగా ఇద్దరు అమ్మాయిలు కూడా మరణించారు. రేపు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి పేరుందేవి స్వరాలు నేర్పిందని, ఆమె ఇంట్లోనే వయోలిన్ నేర్చుకునేదని, అది ఎంతో శ్రద్ధగా విని తనకు సంగీతంపై ఆసక్తి పెంపొం దించుకున్నారు. లలిత సంగీతం నేర్చుకోవటు సంగీతంపై పరిశోధన చేయాలని ఆలోచనతో దేశంలోనే మొదటిసారిగా లలిత సంగీతాన్ని యూనివర్సిటీ కోర్సుల్లో చేర్చిన ప్రత్యేకత కూడా చిత్తరంజన్‌కే దక్కుతుంది. తండ్రి మహాభాష్యం రంగాచార్యులు దక్కన్ రేడియోలో ఇంజనీర్గా పనిచేస్తుండడంతో రేడియోలో ప్రసారమయ్యే పిల్లల కార్యక్రమాల్లో కూడా చిత్తరంజన్ చురుగ్గా పాల్గొనేవారు.మంగళంపల్లి బాలమురళీకృష్ణ వద్ద కూడా శిష్యరికం చేసి అనేక గీతాలను ఆయన ఆలపించారు. రేడియోలో చేస్తున్న కార్యక్రమాల ద్వారా సాహిత్య దిగజం దేవులపల్లి కృష్ణశా, సినీ సంగీత దర్శకుడు, గాయకుడు ఘంటసాలతో మంచి స్నేహం ఏర్పడి అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఆల్‌ఇండియా రేడియోలో రెగ్యులర్ గాయకుడిగా సంగీత దర్శకుడిగా పనిచేసిన ఆయన 1997లో పదవి విరమణ చేశారు. చిత్తరంజన్ అంతిక్రియలను శనివారం నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## వారం - వర్జ్యం

**22-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
చవితి ఉ.05-54; పుబ్బ మ.02-30
వర్జ్యం రా.10-21 ల 12-05
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. రుణాలు తీరుస్తారు.

**వృషభం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం:** అనుకోని ధన ప్రాప్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. స్వల్ప ధన నష్టం.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతల నుంచి విరాళాలు భారీగా చేకూరు తున్నాయి. ఇందులో టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన దాత న్యాయవాది శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఉదయం 10లక్షల రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. గతనెలలోనూ ఈ దాత ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసులురెడ్డిని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు.



## జింకపిల్ల మృతి

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి జింకలపార్కులో అనారోగ్యంతో జింకపిల్ల మృతి చెందింది. తిరుమలకు అలిపిరి కాలినడక మార్గంలో జింకలపార్కు ఉంది.దీనిలో అనేకరకాల జింకలు, దుప్పులున్నాయి. వీటిల్లో జింకపిల్ల అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది.పోస్టు మార్టమ్‌కోసం ఎస్వీ పశువైద్యకళాశాలకు తరలించారు.

## అభిషేకాలకు పాలప్యాకెట్లపై ఆంక్షలు

### టిక్కెట్లు లేని భక్తుల నిషేధం

### ఇఒ ఆదేశాలు

**శ్రీకాళహస్తి,జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాలకు భక్తులు బయటి నుంచి తెచ్చే పాలపాకెట్లను అనుమతించవద్దని ఇఒ కెవిసాగర్‌బాబు ఆదేశాలు జారి



అభిషేకం అనంతరం విశేషాలంకరణలో మృత్యుంజయస్వామి

చేసారు.అభిషేకాల సమయంలో టిక్కెట్లు లేని భక్తులను అనుమతించవద్దని స్పష్టం చేసారు. ముఖ్యంగా గురువారం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద గురువారం విశేష సంఖ్యలో పూజలు అభిషేకాలు నిర్వహిస్తుంటారని అయితే టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు కాలుమోపటానికి కూడా వీలుండటం లేదని ఉచిత భక్తులు ముందు వరుసలో ఉంటున్నారని పేర్కొన్నారు. టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు అవకాశం కల్పించుటకు ఆలయ తనిఖీ దారులు,పర్యవేక్షకులు, ఆలయ సహాయకార్యనిర్వహణాధికారి పకడ్బందీగా పని చేయాలని ఆదేశించారు. అభిషేక సమయంలో టిక్కెట్లు లేని భక్తుల ప్రవేశం నిషేధించాలన్నారు. అభిషేక సామగ్రి తెచ్చినా సిబ్బంది తీసుకొని అర్చకులకు అప్పగించాలన్నారు.

**సహజసిద్ధమైన పాలనే వాడాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు అభిషేకాలు నిర్వహిస్తుంటారు. అయితే స్వామి అమ్మవార్లు,పరివార దేవతలకు అభిషేకాలకు పాకెట్ పాలను వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేవలం 'సహజసిద్ధమైన పాలనే' ఉపయోగించాలని ఆదేశించారు.ఈ అంశానికి సంబంధించి దేవాదాయశాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలందిఉన్నాయని వాటిని అమలుచేయాలని ఇఒ సిబ్బందికి సూచించారు.భక్తులు అందించే కొబ్బరి కాయ, పూలు, పండ్లు కాకుండా ఇతర మరే నైవేద్యాలను అందించినా మూలమూర్తులకు నివేదన చేయరాదని సూచించారు. అర్చకులు దేవస్థానం ఇచ్చే దిట్టంతోనే ప్రసాదాలు తయారు చేసుకోవాలని ఆదేశించారు. దానినే నివేదించాలన్నారు.ఈ అంశా లకు సంబంధించి ఫిర్యాదులం దినా వైఫల్యం చోటుచేసుకున్నా వైదిక, సెక్యూలర్ సిబ్బందిపై శాఖ పరమైన కఠినచర్యలు తీసుకోబడుతుందని పేర్కొన్నారు.

**ఆదేశాలు సరే! సమాచారం ఎక్కడ?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నియమనిబంధనలకు కొదవ లేదు. ధర్మకర్తల మండలి పలు సంస్కరణలకు సంబంధించి నిర్ణయం తీసుకుంది.అలాగే డ్రెస్‌కోడ్‌కు సంబందించి, సెల్‌ఫోన్లకు సంబంధించి రాష్ట్ర దేవాదాయశాఖ నుంచి సూచనలందాయి. అన్నింటిని అమలు చేయమని ఇఒ సింపుల్‌గా సిబ్బందికి ఆదేశాలు జారి చేస్తున్నారు.కానీ ఆలయంలో అమలు చేయాల్సినవి చేయకూడని అంశాలకు సంబందించి సమగ్ర సమాచారం, ప్రచారం లేనందువల్ల అమలు జరగటం లేదు. అంతేకాక ఆలయంలో నిషేధిత వస్తు సామగ్రి గురించి భక్తులకు సమాచారం అందించాల్సిన అధికారులు ఆ దిశగా ఎందుకో ఆచరించటం లేదు. దాంతో ఆలయంలో సిబ్బంది భక్తుల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా అధికారులు నియమనిబంధనలు తూ.చ.తప్పక పాటించాలనే అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉంది. లేదంటే నిబంధనలు రికార్డులకు ఆచరణ గాలికి అన్నట్లు మారుతుంది.

# భక్తులకు సౌలభ్యంగా గోవిందుని దర్శనం,సేవా టిక్కెట్ల క్యాలెండర్

### గదుల బుకింగ్‌కు అవకాశం

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల్లోని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు బుక్‌చేసుకునేందుకు వీలుగా క్రమపద్దతిలో కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోలేని పరిస్థితి వచ్చేది.



ఇప్పుడు టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జితసేవలకు సంబంధించి ప్రతినెలా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 20వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తుంది. ఈ సేవా టిక్కెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు నమోదు చేసుకునే సదుపాయం కలుగుతుంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారు చేసుకోవాలి.అలాగే మిగిలిన ఆర్జితసేవలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవా టిక్కెట్లు కోటాను 20వతేదీ ఉదయం 11.30గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా ను 20వతేదీ మధ్యాహ్నం 3గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. 21న అంగప్రదక్షణ టోకెన్లు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. వృద్ధులు,దివ్యాంగుల దర్శనం కోటా మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. 24న వర్చువల్ సేవా టిక్కెట్లు,25న రూ.300 ఎస్ఇడి టిక్కెటు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. గదులకోసం 26,27న ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదు పాయం ఉంది.

# రాజకీయాలకోసం శ్రీవాణిట్రస్ట్‌పై ఆరోపణలు

### ఆధారాలతో ముందుకురావాలని మంత్రి అంబటి సవాల్

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మిక ప్రచారం కోసమే శ్రీవాణ ట్రస్ట్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తోందని, ఈ ట్రస్ట్‌కు పనిగట్టుకుని రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం మంచిదికాదని రాష్ట్రమంత్రి అంబట



రాంబాబు పేర్కొన్నారు. ఆరోపణలపై ఆధారాలుంటే ముందుకురావాలని పిలుపునిచ్చారు. శ్రీవాణిట్రస్ట్ నిధులను టిటిడి ధార్మిక ప్రచారం కోసం వినియోగిస్తుందని వెల్లడించారరు. గొప్ప ఆశయంతో తీసుకువచ్చిన ఈ ట్రస్ట్‌ను అప్రతిష్టపాల్జేయడం మంచిదికాదన్నారు.శ్రీవాణి ట్రస్ట్ విధానాలు దళారీలకు చోటులేని విధంగా ఉందని అన్నారు. ట్రస్ట్ విధివిధానాలు, కార్యకలాపాల గురించి ఏమాత్రం తెలియని వాళ్ళే ఆరోపణలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇటీవల రాష్ట్రంలో ప్రతిపక్షాలు తిరుమల శ్రీవాణి ట్రస్ట్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ విమర్శించడం ,టిడిపి అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్‌కల్యాణ్ దీనిపై విమర్శనాస్త్రాలు సంధించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి అంబటిరాంబాబు తన అనుచరులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వాణిజ్యశాఖ కార్యాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ

**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగుల హేతుబద్దీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అందుకు అనుగుణంగా ఆయా కార్యాలయాల పరిధిలో తగిన చర్యలు చేపట్టేందుకు అధికార యంత్రాంగానికి ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది.రెవెన్యూశాఖలో గతంలో విభాగపరంగా జరిగిన పునర్వ్యస్థీకరణ-1లో కొన్ని సమస్యలు ఏర ్పడ్డాయి.దాంతో వాణిజ్యశాఖలో కొత్తగా ఏర్పాటైన,ఇప్పటికే ఉన్న కార్యాలయాల అవసరాలకు తగ్గట్లుగా ఉద్యోగులను నియమించారు.అయితే కొన్ని కార్యాలయాల పరిధిలో అవసరానికి మించిన ఉద్యోగులను గుర్తించారు.మరి కొన్ని కనీస విధుల నిర్వహణకు తగినట్లు ఉద్యోగులు లేరని గుర్తి ంచారు.ఈ అంశంపై పునః పరిశీలన జరిగింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయం,డివిజన్లు,సర్కిళ్ళు , ప్రాంతీయ కార్యాలయాలు, అప్పిలేట్ అథారిటీ,ఇతర కారా ్యలయాల్లోని అవసరాలకు అనుగుణంగాదా ఉద్యోగుల హేతు బద్ధకరణ జరిగింది.దీనిపై జారీ చేసిన నోటిఫికేషన్ ఆగస్టు 7వ తేదినుంచి అమలులోకి వస్తుంది.ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మొత్తం వాణిజ్య పన్నుల శాఖా కార్యాలయాల పరిధిలో ఖాళీలు లేకుండా చర్యలు తీసుకునే దిశలో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.ఇందుకు వీలుగా అధికంగా కార్యాలయాల్లో ఉన్న సిబ్బందిని,లేని కార్యాలయాల్లోని ఖాళీల్లో భర్తీ చేస్తోంది.

# వెంకన్న సేవలో సినీప్రముఖులు

**తిరుమల,జులై 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేం కటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం పలువురు సినీనటులు దర్శించుకున్నారు. స్వామివారి దయతో అంతా మంచి జరగాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించామన్నారు. సినీరంగానికి మంచి రోజులు రావాలని కోరుకు న్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమ యంలో సినీనటులు ప్రభుదేవా కుటుంబం, వేణు ఆలయం వద్దకు చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు. ఆనందనిలయంలోని శ్రీనివా సుడిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# కిడ్నీ వ్యాధితో పిట్టల్లా రాలిన గిరిపుత్రులు

**ఎ కొండూరు, జులై 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో గత కొన్నేళ్లుగా కిడ్నీ మహమ్మారి కోరల్లో చిక్కుకొని వివిధ గిరిజన (లంబాడా) తండాల్లో గిరిపుత్రులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ కిడ్నీ సమస్య గత 20 సంవత్సరాలు పైగా ఉంది. ఈ కిడ్నీ సమస్యపై గత పాలకులు కూడా శాశ్విత పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణ నిధి ఈ విషయాన్ని సిఎం జగనన్న దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి ఈ కిడ్నీ మహమ్మారి శాశ్విత నివారణకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నో చర్యలు చేపట్టారు. ప్రభుత్వం డయాలసిస్ రోగులకు రూ.10వేలు పింఛన్, మందులు, ఉచిత డయాలసిస్ కొరకు తిరువూరులో డయాలసిస్ యూనిట్ ఏర్పాటుతో పాటు, స్థానికంగా ఎ కొండూరులో డయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర మంత్రి విడదల రజని ద్వారా ప్రారంభించడం పట్ల బాధిత గిరిజన తండాల లంబాడాలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు. ఈ రోగుల కోసం అంబులెన్స్ సౌకర్యం ఇంకా ఇతర ఎన్నో సౌకర్యాలు గత ప్రభుత్వం కంటే మెరుగ్గా చర్యలు తీసుకొని ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు తీసుకుంటున్నారు. దానికంటే ముందే కుదవ సంప్‌వెల్ ద్వారా తండా గ్రామాల్లో దళిత పేటల్లో సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేసి ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా సింటెక్స్ ట్యాంకులను ప్రతిరోజు నింపడం ద్వారా వీరికి కృష్ణావాటర్ నిరాటంకంగా సరఫరా జరుగుతుంది. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఈ ప్రభుత్వం తమపట్ల జాలి చూపడం, దాని వెనుక ఎమ్మెల్యే రక్షణనిధి కృషి ప్రశంసనీయమని పలువురు గిరిజనులు కొనియాడుతున్నారు. ఇటీవల కాలంలో ఈ కిడ్నీ వ్యాధి పెద్దలకు యువకులకు కూడా సోకడంతో మరణమృదంగా ఎక్కువగా కొనసాగుతుంది. ఇకనైనా ఈ కిడ్నీ మరణ మృదంగంపై ముఖ్యంగా 14 గిరిజన తండా గ్రామాల్లో తాగునీటిలో సిలికా ఎక్కు వగా ఉందని సర్వే నివేదికల్లో తేలిందని కేంద్ర మంత్రి సైతం ప్రకటించారు. ఇకనైనా ఈ నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాలకు కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరాకు చర్యలు ఈ కిడ్నీ వ్యాధి భవిష్యత్ తరాలకు సోకకుండా శాశ్విత నివారణ చర్యలుతీసుకొని గిరిపుత్రుల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా కుటుం బాలు అనాథలు కాకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు, గిరిజన బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



కిడ్నీ వ్యాధితో మరణించిన వారు (ఫైల్)

# ఇంత ఆలస్యంగా పని చేస్తే ఎలా?: అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్



ముత్యాలమ్మ ఆలయంలో కళ్యాణమండపం పనులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు


**శ్రీకాళహస్తి,జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ కళ్యాణమండపం, పట్టణానికి సమీపంలోని ఊరందూరు గ్రామంలో చేపట్టిన నీలకంఠేశ్వరస్వామి జీర్ణోద్ధారణ మరమ్మత్తు పనుల నత్తనడకన సాగుతుండటం పట్ల ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అసంతృప్తి వ్యక్తం చేసారు.కళ్యాణమండపం ఆధునికత పనులను రూ.34లక్షలతో, నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ రూ.40లక్షలతో చేపట్టారు.ఇక్కడ జరుగుతున్న పనులను శుక్రవారం ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి చైర్మెన్ పరిశీలించారు.ముత్యాలమ్మ కళ్యాణమండపాన్ని 2003లో నిర్మించారని అయితే ఇక్కడ నేటి అవసరాలు, జనం అభిరుచికి తగ్గట్లు ఏర్పాట్లు లేదని కాబట్టి మరమ్మతుల అవసరాల్ని గుర్తించి రూ.34లక్షలతో చేపట్టామన్నారు. ఇక్కడ విట్రిఫైడ్ టైల్స్, గ్రానైట్స్, స్టెయిన్లెస్ స్టీల్, ఎసి ఏర్పాటుకు పనులు చేపట్టామన్నారు. తాము బాధ్యతలు చేపట్టిన తరువాత ఏ ఏ ఆలయం జీర్ణోద్ధారణ గావించాలి? ఎక్కడెక్కడ ఏ సదుపాయాలు కల్పించాలనే దిశగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు.

**నీలకంఠేశ్వరస్వామి పనుల పరిశీలన:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని కొన్ని దశాబ్దాలుగా పాలకులు పట్టించుకోలేదు.దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత పలు పురాతన ఆలయాలకు ప్రాధాన్యత కల్పిం చుటకు ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయాన్ని రూ.40లక్షలతో పనులు చేప ట్టారు. ఈ పనులు చాలా ఆలస్యంగా జరుగుతుండటంతో ఇంజనీరింగ్ అధికారు లనో ఇలా అయితే ఎలా' వచ్చేనెల బ్రహ్మో త్సవాల లోపు పూర్తి చేసి కుంబాభిషేకం చేయటానికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. దేవాలయాలకు సంబంధించిన పనులను తీసుకునే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయక చకచకా చేయాలని ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగంచర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను వేగవంతం చేయటానికి స్థపతి స్పందించాలని కూడా సూచించారు. ఎవరికి వారు కాకుండా అందరూ జవాబుదారితనంతో పని చేయాలని చైర్మెన్ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తుంటే ఎందుకు పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని చైర్మెన్ ప్రశ్నించారు. చైర్మెన్‌తో పాటు ఇంజనీరింగ్‌ఇఇ నూకారత్నం, ఎఇఇలు పవన్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్స్ పెక్టరన బాలాజి, ఎలక్ట్రికల్ ఎఇఇ మురళి,స్థపతి కుమార్ పాల్గొన్నారు. పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.

# ఇక గగన్‌యాన్‌పై ఇస్రో దృష్టి: ఎస్‌ఎంపిఎస్ పరీక్షలు విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 21 ప్రభాతవార్త:** చంద్రయాన్ తర్వాత ఇస్రో గగన్‌యాన్‌పై దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ముందస్తు పరీక్షలు మళ్లీ మొదలయ్యాయి. ఇందులో భాగంగా గగన్‌యాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టం (ఎస్‌ఎంపిఎస్)ను విజయవంతంగా నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తల ఆధ్వర్యాన తమిళనాడులోని మహేంద్రగిరిలో ఉన్న ఐపిఆర్‌సి సెంటర్‌లోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో ఈ పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. ఈ పరీక్షలో 440 ఎన్ థ్రస్ట్‌తో ఐదు లిక్విడ్ అపోజి మోటార్ ఇంజన్లు, 100 ఎన్ థ్రస్ట్‌తో 16 రియాక్షన్ కంట్రోల్ సిస్టంలు పరీక్షించారు. సుమారు 250 సెకన్ల పాటు నిర్వహించిన పరీక్షలో లిక్విడ్ అపోజి మోటార్ ఇంజన్లు, రియాక్షన్ కంట్రోల్ సిస్టం థ్రస్టర్లను పరీక్షించి సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ఇటువంటి హాట్ టెస్ట్‌లు గగన్‌యాన్ ప్రయోగానికి ముందు ఇంకా మరికొన్ని జరపాల్సి ఉంది. అన్నీ విజయవంతమైన తర్వాత మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరపడానికి శాస్త్రవేత్తలు ఉవ్విళ్లూరుతున్నారు. ఇటీవల జరిగిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌కు ఉపయోగించిన రెండు అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్లు గగన్‌యాన్ ప్రయోగానికి సరికొత్త ఊతమిచ్చినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఎస్200లుగా పిలిచే ఆ బూస్టర్లను సరికొత్త సామర్థ్యంతో శక్తివంతమైనవిగా రూపొందించడం, అవి గగనతలానికి గురితప్పకుండా దూసుకెళ్లడం వల్ల ఇటువంటి బూస్టర్లను గగన్‌యాన్ ప్రయోగానికి ఉపయోగించే అవకాశం ఉన్నట్లు ఇస్రో వర్గాలు చెబుతున్నాయి.

**పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం 30న:** శ్రీహరికోట నుంచి ఈ నెల 26న జరపతలపెట్టిన పిఎస్‌ఎల్‌వి సి-56 కమర్షియల్ రాకెట్ ప్రయోగాన్ని ఈ నెల 30కి మార్పు చేశారు. ఆ రోజు ఉదయం 6.30గంటలకే ఈ రాకెట్ సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలతో అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఈ నెల 25న చంద్రయాన్-3కి సంబంధించి 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ జరపనున్న కారణంగా ఇస్రోశాస్త్రవేత్తలు ఆ మరునాడు ఉదయమే మరో ప్రయోగం హడావుడిగా జరపడం ఎందుకని, నాలుగురోజులు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది.



ఇస్రో నిర్వహించిన గగన్ యాన్ సర్వీస్ మాడ్యూల్ పరీక్ష

# మహిళలను కించపరిచే పోస్టింగులు చేసే వారికి బుద్ధి చెబుతాం

### తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత



**విజయవాడ,జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలను కించపరుస్తూ పోస్టింగులు చేసే వారి ఇళ్ళకు వెళ్ళి తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళా ఏపీ విభాగం అధ్యక్షురాలు,మాజీ ఎంఎల్‌ఏ వంగలపూడి అనిత హెచ్చ రించారు.విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ఆత్మగౌరవ నిరసన దీక్షా కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో జగన్ బుగ్గలు నిమిరి, ముద్దులు విసిరి ఓట్లే యించుకున్నారన్నారు.ఓట్లేయించుకున్న జగన్ మహిళా ద్రోహి అని ఆరోపించారు. ఏపీ మహిళా మంత్రులు,శాసనసభ్యులు తప్పించి,మహిళలంతా బాధతో ఉన్నార న్నారు. పదవి పోయిన తరువాత ఇంకా తన పదవి ఉందనే భ్రమలో మహిళా కమి షన్ చైర్మన్ వాసిరెడ్డి ఉన్నారన్నారు.అమరావతి నిర్మాణం గురించి అడిగితే అమరా వతి మహిళల కట్టుబొట్టుగురించి మాట్లాడతారన్నారు. మణిపూర్‌లో కంటే మహిళల కంటే దారణమైన పరిస్దితిని ఏపీలో మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు.జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే ఆయన భార్య గురించి మాట్లాడతారన్నారు. తల్లుల పెంపకం బాగోలేదని ఒక మంత్రి,ఒకటి,రెండు రేపులకే ఇంత గొడవ అని మహిళా మంత్రులే మాట్లాడ్డం విచారకరమన్నారు. వాలంటీర్లు మహిళలను వేదిస్తున్నారన్నారు.ఇందుకు సంబంధించి సుమారు 500ల కేసులు నమోదయ్యాయన్నారు. అయ్యన్న వంటి వాళ్ళపై రేప్ కేసులు పెడతారటా, వలంటీర్లపై కేసులు పెట్టరట అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.సామాజిక మాధ్యమాల్లో మహిళలను ,ముఖ్యంగా ప్రభుత్వాన్ని ఆయా అంశాల్లో నిలదీసే వారిని అవమాన పరిచే వారిపై అత్యంత దారుణంగా ట్రోలింగ్స్ పెడుతున్నారన్నారు.,ఈ దుర్మార్గపు చర్యలపై పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళినా ఉపయోగం లేదన్నారు.ఈ వ్యవహారాన్ని తెలికగా తీసుకుంటే లాభం లేదన్నారు.మహిళల ఆత్మగౌరవాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ట్రోలింగులకు ఏడుస్తూ పోస్టులు పెట్టొద్దన్నారు.ఏడిపించే రీతిలో పోరాడాలన్నారు. ప్రతి శుక్రవారం ఆత్మగౌరవ దినోత్సవం అంటూ వాసిరెడ్డి పద్మ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తాము కుడా శుక్రవారమే ఆత్మగౌరవ నిరసన దీక్ష చేపడతామన్నారు.



పట్టిసీమ ఎత్తిపోతల నుండి కృష్ణాకు నీరు విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

# పట్టిసీమ ద్వారా కృష్ణాకు నీరు

**పోలవరం జూలై 21 ప్రభాతవార్త:** పోలవరం మండలం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి గోదావరి నీటిని ఇరిగేషన్ అధికారులు స్విచ్ ఆన్ చేసి శుక్రవారం పట్టిసీమ వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కృష్ణాకు నీటిని విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి జలాలు పోలవరం వద్ద 15మీటర్లు దాటడంతో రెండు మోటర్లు ఆన్ చేశామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.రెండుమోటర్లు ఆన్ చేసిన వరద నీరు ఇటికలకోట డెలివిరీ పాయింట్ నుండి కుడికాలువ ద్వారా కృష్ణా తరలి వెళుతుందన్నారు.కృష్ణా డెల్టాలకు అవసరాన్ని బట్టి మరి కొన్ని మోటర్లు ఆన్ చేస్తామన్నారు.

**పెరుగుతున్న గోదావరి:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద జలలాలు పెరుగుతున్నాయి.కూనవరం వద్ద గోదావరి నదిలో కలుస్తున్న శబరి నదికితోడు కొండవాగులు కలుస్తుండంతో భారీగా వరద నీరు ప్రాజెక్టు వద్దకు చేరుకుంటుంది.డయాఫ్రమ్ వాల్‌ప్రాంతం అంతా వరద నీటితో మునిగిపోతుంది. మోటార్లు సహాయంతో నీటిని తోడిస్తున్న ఎగువ కాపర్ డ్యాం నుండి దిగువకు సిపిజీ ద్వారా పనులు చేసే ప్రాంతానికి భారీగా నీరు చేరుకుంటుంది.దీంతో పోలవరం ప్రాజెక్టులో పనులుకూడా నత్తనడకన నడుస్తున్నాయి.స్పిల్‌వే నుండి 7,38, 262 లక్షల క్యూసెక్కులవరద దిగువకు ఇరిగేషన్ అధికారులు విడుదల చేస్తున్నారు.



నూతన డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

# విశాల దృక్పథంతో సమస్యలు పరిష్కరించండి

### నూతన డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌ను కోరిన ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి

**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార విషయంలో విశాల దృక్పథంతో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరారిమరెడ్డి డార్ఎం మనీష్ అగర్వాల్‌ను కలిసి విజ ్ఞప్తి చేశారు. గుంతకల్లు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మనీష్ అగర్వాల్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తన పార్టీ నాయకులు దేవేంద్రప్ప తదితరులతో కలిసి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబిగా మార్చే అంశంతోపాటు, కసాపురం వంతెన విస్తరణ పనులపై విస్తృతంగా చర్చించారు. ఏమైనా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం నూతన డార్ఎం మనీష్ అగ ర్వాల్‌ను కలిసి గత కొన్ని సంవత్సరాలుగా అపరిస్క1తంగా ఉన్న పలు క ఆర్మిక సమస్యలను తక్షణం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో సీనియర్ డిసిఎం ఎన్.మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే జనరల్ తరగతి ప్రయాణికులకై ఎకానమీ మీల్స్

**గుతకల్లు రైల్వే, జులై 21 ప్రభాతవార్త:** రైల్వేమంత్రిత్వ శాఖ సాధారణ తరగతి బోగీల్లో ప్రయాణించే ప్రయానికుల సౌకరార్యర్థం పరిశుభ్రమైన, నాణ్యమైన భోజ నాన్ని సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకగా ఎకానమీ మీల్స్ విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో హైదరాబాద్, విజయవాడ,గుంతకల్లు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో జనరల్ తరగతి ప్రయాణికులకై రెండురకాల భోజన విధానాన్ని తాజాగా ప్రవేశపెట్టింది. వీటిలో తొలిరకం విధా నంలో రూ.20లకు 7పూరీలు, విజిటబుల్ కర్రీ, కాగా రెండో రకం విధానలో రూ.50లకుభోజనం పాకెట్‌లను అందిస్తారు. ఐఆర్‌సిటిసి ఆహార విభాగాలు జనరల్ తరగతి ప్రయాణికుల ఆకలిబాధను తీర్చాలనే ఉద్దేశ్యంతో తాజాగా ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ నూతన విధానం ఫలప్రదం అయితే రాబోయే రోజుల్లో ఈ విధానాన్ని రైల్వే అంతటా విస్తరిస్తామని రైల్వే వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా శుభ్రమైన, స్వచ్ఛమైన తాగునీరును కూడా ఆరు నెలలపాటు ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రయాణికుల స్పందనను బట్టి కొనసాగిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మత్స్యశాఖ
ఆర్.సి.నెం.1001/సి1/2019 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 20.07.2023
రాష్ట్ర మత్స్యసాంకేతిక పరిజ్ఞాన సంస్థ, కాకినాడ వారికి గల LCMSMS మరియు GCMSMS ల్యాబ్‌లకు 62 KVA జనరేటర్ సరఫరా కొరకు ఆథరైజ్డ్ డీలర్స్ నుండి ఆన్‌లైన్ టెండర్ కొటేషన్లు 25.07.2023 నుండి కోరడమైనది. పూర్తి వివరాలు https://tender.apeprocurement.gov.in/login.html నందు లభించును. ఫోన్ నెం.0884-2378552.
సం/-. ప్రిన్సిపాల్/మత్స్యశాఖ అదనపు సంచాలకులు, రాష్ట్ర మత్స్యసాంకేతిక పరిజ్ఞాన సంస్థ, కాకినాడ.
DIPR.No.10277/CL/Advt/1/1/2022-23 తేదీ: 21.07.2023

వార్త

స్నేహితుడైనప్పటికి అవినీతిపరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.

-చాణక్యుడు

# అరాచకానికి పరాకాష్ట!

శాంతిలేనిదే అభివృద్ధిలేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. శాంతిభద్రతలు క్షీణిస్తే అరాచకమే ప్రబలుతుంది. ఆ అరాచకంలో కూడా ప్రస్తుతం మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న సంఘటనలు పరాకాష్టగా చెప్పొచ్చు. సభ్యసమాజం తలవంచుకునేలా వ్యవహరించారు. దారుణమైన ఈ సంఘటన యావత్ భారత్‌ను కుదిపేసింది. గురువారం అటు పార్లమెంట్‌లోనూ, ఇటు దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రస్తావనకు వచ్చింది. మణిపూర్‌లో కుకీ గిరిజన తెగకుచెందిన ఇద్దరి మహిళలను నగ్నంగా ఊరేగించి ఆ తర్వాతవారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. మరొకపక్క పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో తొలిరోజే ఉభయ సభల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకి సభా కార్యక్రమాలను స్తంభింపచేశాయి. దేశవ్యాప్తంగా ఈఘోర సంఘటనపై తీవ్ర నిరసనలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండో రోజుకూడా ఇదే సంఘటనపై పార్లమెంటులో విపక్షాల నినాదాలహోరుతో ఎలాంటి చర్చ చేపట్టకుండానే వాయిదాపడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన విలేకరులతో ఆవేదనాభరితంగా మాట్లాడారు. మణిపూర్‌లో వెలుగుచూసిన సంఘటన సభ్యసమాజానికి తలవంపుస్తున్నదని ఈ పాపనేరం ఎవరు చేసినా మొత్తం దేశానికే అపఖ్యాతి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. 140 కోట్ల మంది ప్రజలు సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి సంఘటనలు ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్,మణిపూర్‌లోనేకాదు దేశంలో ఏ రాష్ట్రంలో చోటుచేసుకున్నా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.నేరస్తులు ఎవ్వరూ తప్పించుకోలేరనే హామీ ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇక దేశంలో అన్నిరాజకీయ పార్టీలు ఈ సంఘటనను తీవ్రంగాఖండించాయి. అయితే ఇలాంటి సంఘటనలు అక్కడ ఎన్నిజరిగాయో, ఎందరు బలయ్యారోఅనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మే నాలుగో తేదీన జరిగిన ఈ దారుణం మొన్న బుధవారం వెలుగులోకి వచ్చింది.వాస్తవంగా గత రెండు నెలలుగా రెండు తెగల మధ్య హింస కొనసాగుతున్నది. తమపై హింసకుపాల్పడే అవకాశం ఉందని సమాచారం అందుకున్న కుకీలకు చెందిన ఒక కుటుంబం మే మూడోతేదీ రాత్రి తప్పించుకోవడానికి సమీపంలోని అరణ్యంలోకి వెళ్లేందుకు ఇంటిబయటకు వచ్చినట్లు సమాచారం. అప్పటికే ఆ ప్రాంతంలో రెండు తెగల మధ్య ఆ ప్రాంతంలో హింసరాజుకుంది. కుకీలే లక్ష్యంగా మైతీలు విరుచుకు పడబోతున్నారని సమాచారం అందడంతో గ్రామంలోని కుకీలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. అందులో భాగంగానే యాభైయేళ్ల వ్యక్తి మరో పంతొమ్మిదేళ్ల యువకుడు మరో ఇద్దరు మహిళలు అడవిలోకి పారిపోయే ప్రయత్నంలో ఉండగా అల్లరిమూకలు చుట్టుముట్టాయి. మహిళలను వివస్త్రలను చేశాయి. వారిముందే వారితండ్రిని, తమ్ముడిని దారుణంగా చంపేశారు.ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపై అత్యాచారం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.ఇదంతా పోలీసులు చూస్తున్నామౌనంగా ఉన్నారనే స్వయంగా బాధితులే వాపోతున్నారు. అయితే ఫిర్యాదు లేదనే కారణంతో కేసు నమోదు చేయలేదు.ఈ సంఘటన వెలుగులోకి రావడంతో జూన్ 30న కేసు నమోదుచేశారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితులను వైద్యపరీక్షకు తరలించే తదితర చర్యలేమీ తీసుకోలేదు.ఈ దారుణ వీడియోబయటకు వచ్చాక పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టుచేశారు. ఈవీడియో వెలువడకపోతే అరెస్టులు,కేసులు ఏమీ ఉండకపోయేవనే విమర్శలకు జవాబులేదనే చెప్పొచ్చు.మణిపూర్‌లో అల్లర్లు మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు 142 మందికిపైగా చనిపోయినట్లు మొన్న నాలుగో తేదీన కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. 181 మందిని అరెస్టు చేసినట్లు ఆ నివేదికలో వెల్లడించింది.అసలు ఇలా వెలుగు చూడని కేసులు ఎన్ని ఉన్నాయో అంతుపట్టడం లేదు.వీడియో ఆధారంగానే గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం సుమోటోగా కేసు నమోదుచేసి విచారణచేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్,జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది.మణిపూర్‌లో జరిగిన అమానవీయ సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దారుణాలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదంది.ఈ ఉదంతంపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రీతిలో స్పందించకుంటే సుప్రీంకోర్టే చర్యలు చేపడుతుందని హెచ్చరించింది. మరొకపక్క ఈ సంఘటనకు నిరసనగా మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలంటూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. ప్రధానసూత్రధారి వీరాదాస్‌తోపాటు మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మిగతా నిందితులకోసం పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారని, నిందితులకు మరణశిక్ష విధించేలాచర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఏదిఏమైనా ఈ సంఘటనపట్ల దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పోలీసులవైఫల్యం స్పష్టంగా కన్పిస్తున్నది. పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు లేనప్పుడే నేరస్తులు ఇలాంటి అరాచకాలకుపాల్పడతారు. మణిపూర్‌లో అదే జరిగింది. ఇలాగే పరిస్థితులు కొనసాగితే ఇలాంటి దారుణ సంఘటనలు ఆ రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే అవకాశాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

భగవంతుడు బంధువులను ఇస్తాడు. కానీ మిత్రులను ఎన్నుకునే అవకాశం మనకే ఇచ్చాడు. దానిని సద్వినియోగం చేసుకున్నవాడే సుఖంగా జీవిస్తాడు.



నేతాజీ

నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు

### మణిపూర్ దైన్యం, హైన్యం

ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న గుంపునిచూపిస్తూ ఒక వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ అయింది. అది మణిపూర్‌లో రెండు నెలల క్రితం జరిగిన హీన చర్యగా తెలియవచ్చింది. దేశం యావత్తూ అక్కడ జరుగుతున్న అమానవీయ దృష్టాంతాల్ని నేరుగా చూసి దిగ్భ్రాంతి చెందింది. నిజంగా ఈ ఘటన మనసుల్ని కలచి వేసిన హేయమైన చర్య. అయినా ఇంతవరకూ చట్టంవైపునుండి ఎలాంటిస్పందన లేకపోవడంఅక్కడి దుస్థితికి అద్దంపడుతుంది. ఇప్పుడు ఈవీడియో ద్వారా బయట ప్రపంచానికి తెలిసిన పిమ్మటసమాజం నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న వేళ ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని చెప్తున్నారు. అన్నింటికీ మించి తమని పోలీసులే ఆ గుంపుకి అప్పగించారంటూ ఒక బాధిత మహిళ చెప్పడం తీవ్ర అభిశంసనీయం.ప్రభుత్వాలు చేతులెత్తేసే తామే న్యాయం చేస్తామంటూఅత్యున్నత న్యాయస్థానం ఆగ్రహంతో చెప్పడాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకుని మత్తు వదలాలి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వపు వైఫల్యాన్ని కప్పిపుచ్చి ఉంచడంలో అర్థం లేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వైఖరి మారాలి

మోడీ పేరు ఉన్న వారందరిని ఏకం చేసి ఒక మాట అన్నందుకు బిజెపివాళ్లు రాహుల్ గాంధీపై కక్షగట్టారు. ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేసి కోర్టులచుట్టూ తిరిగేలా చేస్తున్నారు. మహిళలపై లైంగిక వేధింపులు జరిపి వారిని మానసిక క్షోభకు గురిచేసిన తమ పార్టీఎమ్‌పిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు.బిజెపి నాయకులు ఆయన పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన్ని రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వపక్షం వారిని రక్షించడం, విపక్షం వారిని శిక్షించడం ఇలా చేయడం న్యాయమేనా? తమకోనీతి పరులకో నీతి అనేదే బిజెపి సిద్ధాంతమా?

-మిథునం, హైదరాబాద్

### పదోన్నతులు ఇవ్వాలి

రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి.ఇప్పటికే ఉపాధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతూ ఉంది. బదలీల మీద స్టే కొనసాగుతున్న క్రమంలోమొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. అన్ని పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు స్పందించి బదలీలు, పదోన్నతులు నిర్వహించాలి.

-కె.సతీష్, భూపాలపల్లిజిల్లా

### ఉచిత విద్యుత్‌పై ఎందుకు లొల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నాన్నాళ్లు రైతులనిపట్టించుకోలేదు. ఉచిత విద్యుత్ ఊసేఎత్తలేదు. రైతులకు ఉచితవిద్యుత్ ఇమ్మనిఅడిగితే సాధ్యం కాదన్నారు. పైగా అలాఅడిగిన వారిని ఎగతాళి చేశారు. పరిహాసంగామాట్లాడారు.అయితే ఎవరెన్నివిమర్శలు చేసినా హేళనగా మాట్లాడినా కాంగ్రెస్ పార్టీలెక్క చేయలేదు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి మాటనునిలుపుకుంది. ఇప్పుడు ఆపార్టీ అదే మాట అంటోంది. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని, కాని బిఆర్ఎస్ నాయకులు మంత్రులు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తున్నారు. ఆయన ఒకటంటే వాళ్లు ఇంకేదో అన్నాడంటు గోరంతను కొండంత చేస్తున్నారు.

-దివ్య, హైదరాబాద్

### రాకపోకలు బంద్

వర్షాలు పడితేచాలు వంశధార నదీతీరప్రాంత వాసులకు ముఖ్యంగా భామిని మండలం వాసులకు ముంపు భయం తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను సైతం నష్టపోవాల్సివస్తోంది. వరద తీవ్రత తగ్గుముఖం పట్టేవరకూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సివస్తోంది. గత నాలుగేళ్లలో కరకట్టల నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించకపోవడం వలన ముంపు ప్రాంతాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గతంలో చేసిన కరకట్టల పనులు నదీతీరంలో వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. దీంతో వంశధారకు వరదలు వస్తే కీసర, కోసలి జంటగ్రామాలు, బిల్లుమడ, సింగిడి, లివిరి, ఘనసర, తదితర గ్రామాలు యేటా ముంపునకు గురవుతున్నాయి. ఆయా ప్రాంతాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వయోపరిమితికి ప్రాధాన్యం ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ కళాశాలలో, గురుకులాలలో, కాంట్రాక్టు లెక్చరర్స్, గెస్ట్ ఫ్యాకల్టీ, పార్ట్‌టైం టీచింగ్ స్టాఫ్‌ల నియామకాలలో ఎస్సీ,ఎస్టీ బిసి వికలాంగులకు తగిన విద్యార్హతతోపాటుగా పరిశోధనాఅంశాలలోప్రాధాన్యంకల్పించాలి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితి దాటిపోతున్న సీనియర్స్‌కు అవకాశాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వఉద్యోగాల భర్తీ కోసంబ్యాక్‌లాగ్‌ఉద్యోగాలను కూడాభర్తీచేయాలి.ఎంప్లాయిమెంట్ సీనియారిటీ ప్రకారం ఉపాధి అవకాశాలు ఇవ్వాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు?

**అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

'కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. శిక్షణాతరగతులు అంటారు, ధర్నాలంటారు, రాస్తారోకోలంటారు, సభలు, సమావేశాలకు ప్రజలను తరలించుకురావాలంటారు. స్థానికంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టి విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలంటారు. ఇలా ఒకటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పోని ఒక్కయేడాదితో ముగిసిపోయేది కాదు. నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ప్రధానంగా నాయకులు సమావేశాలకు జనాన్ని తరలించుకురావడం కార్యకర్తలకు తలకుమించిన భారంగా పరిణమిస్తున్నది. సమావేశాలకు వచ్చే వారికి భోజనం, రవాణాతోపాటు కొంత మొత్తం కూడా చెల్లించాల్సిన పరిస్థితులు కొన్ని ప్రాంతాల్లో నెలకొన్నాయి. ముఖ్యనాయకులు వచ్చినప్పుడు జనాన్ని తరలించేందుకు వాహనాల సేకరణ, అందులో జనాన్ని ఎక్కించడం, వారిని తీసుకువెళ్లి, మళ్లీ తిరిగి గ్రామానికి తీసుకువచ్చి వదిలిపెట్టేంతవరకు బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇందులో కొంత ఆర్థిక భారం స్థానిక నేతలు భరించినా జనసేకరణ మాత్రం రానురాను సమస్యగానే మారిపోతున్నది. ఏ పార్టీ సమావేశాలకు అయినా ముఖ్యమంత్రులు, చివరకు ప్రధానమంత్రి ప్రసంగించే సమావేశాలకు కూడా ప్రజలు తమంతటతాము వచ్చేరోజులు పోయాయి. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడం ఎంత వ్యయప్రయాసలతో కూడిందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచిస్తే నాయకులకే బోధపడుతుంది. ఇలాంటి కార్యక్రమాలు రానురాను పెరిగిపోతుండడం కార్యకర్తల్లో ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లనే నైరాశ్యం పెరిగిపోతున్నది. దీనికితోడు వారి కుటుంబ సభ్యులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ తట్టుకుని అంతోఇంతో ఆర్థికంగా ఖర్చుపెట్టుకొని పార్టీకి సేవలు అందించినా ఏనాటికి తమకు గుర్తింపు ఇస్తారో? అసలు గుర్తింపుపొందే యోగం తమకు ఉందా? అనే వారి సంఖ్య పెరిగిపోతున్నది. యేళ్లకొద్దీ, దశాబ్దాలకొద్దీ చేస్తూనే ఉండాలి. అలా చేసిన వారు చేస్తున్నవారు ఎందరో ఉన్నారు. పైకి ఏమనలేకపోయినా ఏన్నాళ్లీ కష్టమనుకునేవారి సంఖ్య రోజురోజుకు ఎక్కువైపోతున్నది. అయినా ఏనాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదోపదవి రాకుండాపోతుందా? అనే ఆశతో ఈరాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఎందరో కార్యకర్తలు పార్టీకోసం ఇల్లు, ఒళ్లు గుల్లయినా లెక్కచేయకుండా కొనసాగుతూనే ఉన్నారు. అయితే ఇలా గతంలో కార్యకర్తలుగా రాజకీయజీవనం ప్రారంభించిన వారెందరో సర్పంచ్‌లుగా, మండలాధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, ముఖ్యమంత్రులుగా కేంద్రమంత్రులుగా ఎదిగిన పెద్దలు ఎందరో మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉన్నారు. ఇందుకు ఎందరినో ఉదహరించవచ్చు. దీనికితోడు కొత్తపార్టీలు ఉద్భవించినప్పుడు పార్టీల నాయకుల మధ్య వైరుధ్యాలు పెరిగి పోటీ తీవ్రమైనప్పుడు కార్యకర్తలుగా సేవలు అందించి ప్రజాభిమానం పొందినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి అధికార, ప్రతిపక్షపార్టీల అభ్యర్థులను మట్టికరిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరాకాంగ్రెస్ ఏర్పడినప్పుడు నాయకులు కరవై, కార్యకర్తలే ,అందులోనూ మూడు, నాలుగు కిందిస్థాయిలో ఉన్న వారు సైతంనాయకత్వం వహించి ప్రజాభిమానం పొంది పెద్దపెద్ద పదవులకు ఎదిగారు.ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ ఎంతోమంది కార్యకర్తలు నాయకులుగా ఉద్భవించారు. ఇక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆ ఉద్యమంలోపాల్గొన్న వారితోపాటు సాధారణ కార్యకర్తలు కూడా నాయకులయ్యారు. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి.ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానాలతో పదవులకు ఎంపిక చేసే కాలం చెల్లిపోయింది. రాజకీయమే ఒకవ్యాపార రంగంగా రూపు దాల్చింది. పెట్టుబడి పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తమ పెట్టుబడిని రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి...ఒక విషవలయంగా ఏర్పడింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ వలయంలో నెగ్గుకు రాగలుగుతున్నారు. సామాన్య కార్యకర్తలు ఆవైపు కన్నెత్తి చూసే ధైర్యం కూడా చేయలేకపోతున్నారు. దీనికితోడు తమ కుటుంబ

ఒక్క మాట

సభ్యులనో,బంధువులనో రంగంలోకి దించడం కొందరి నాయకులకు పరిపాటిగా మారిపోయింది. ఇదేమీ కొత్తవిషయం కాదు. పేర్లు రాసి ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ వారసత్వరాజకీయాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి.ఈ దురదృష్టపు పరిస్థితుల్లో శిక్షణలు, ఉపన్యాసాలంటూ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం? సొంత పనులు మానుకొని, ఖర్చులు పెట్టుకొని ఈ శిక్షణాశిబిరాలకు సామాన్యకార్యకర్తలు రావాలంటే వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి?ఎన్నాళ్లు ఈ వ్యయప్రయాసాలు భరించగలుగుతారనేది జవాబులేని ప్రశ్నలే. నిజంగా సొంత డబ్బులు వెచ్చించి ఎంత మంది కార్యకర్తలు ఈ శిక్షణాశిబిరాలకు హాజరవుతున్నారనే విష యం పరిశీలిస్తే కొన్నివాస్తవాలు తెలుస్తాయి.పోని ఇంతటి శిక్షణలు ఇచ్చి కార్యకర్తలుగా, నాయకులుగా తయారు చేస్తే వారు ఏమైనా అంటిబెట్టుకొని ఉంటారా అనేవిషయం చెప్పక్కర్లేదు. అసలు నిజంగా శిక్షణఇవ్వాల్సివస్తే ముందుగా పదవులు వెలగబెట్టి పార్టీ ప్రతి ష్టను, పరువును బజారులో పెడుతున్న పడకకుర్చీ నాయకులకు ఇవ్వాలి.పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. ఎన్ని శిక్షణలు ఇచ్చినా, మరెన్ని కార్యక్రమాలు చేపట్టినా ఈ కప్పదాట్లను ప్రోత్సహించినంతకాలం ఇవన్నీ నిరుపయోగమే. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అధికారం కోసం ఆరాటపడే ప్రతి పార్టీది ఇదే పరిస్థితి. గత సాధారణ ఎన్నికల్లో ఆయా పార్టీల టిక్కెట్లపై గెలిచిన వారు ఎంతమంది పార్టీలు ఫిరాయించారో వేరే చెప్పక్కర్లేదు. అన్నింటికంటే ఆశ్చర్యకరంగా క్రమశిక్షణ, తమపార్టీ సిద్ధాంతాలు,నిబద్ధత గురించి వేదికలెక్కి ఉపన్యాసాలిచ్చిన పెద్దలే చొక్కా మార్చినంత తేలికగా పార్టీలు మార్చేస్తున్నారు.అంతవరకు ఆ పార్టీల్లోనే ఉండి అధినేతను, పార్టీ సిద్ధాంతాలను నెత్తినపెట్టుకొని మోసిన పెద్దలే తెల్లవారేసరికి పార్టీలు మార్చేస్తున్నారు.మొత్తంమీద దేశవ్యాప్తంగా కూడా రాజకీయాల్లో యువత భాగస్వామ్యం తగ్గిపోతున్నది. భారత రాజ్యాంగంలోని 112వ సవరణ బిల్లు 2009లో లోక్‌సభలో ఆమోదంపొందిన తర్వాత స్థానిక సంస్థల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ కల్పించే అవకాశాలు దక్కాయి. దాని ఫలితంగా క్రమేపీ రాజకీయాల్లో మహిళల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. కానీ యువత విషయంలో చట్టసభలకు పోటీ చేసే అవకాశాలు దక్కడం లేదని భారత ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. డేటా ఇంటెలిజెన్స్ యూనిట్ 2019 నివేదిక ప్రకారం తెలంగాణలో 45శాతం, జార్ఖండ్‌లో 39 శాతం, హర్యానాలో 36శాతం, యువ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నలభైయేళ్లలోపు వారిలో ఎక్కువశాతం స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. కానీ ప్రధాన రాజకీయపార్టీల నుంచి పోటీ చేసిన వారిలో యువతరం సంఖ్య అతి తక్కువగా ఉంది. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు యువతరానికి కల్పించిన అవకాశాలు పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 19 శాతం, ఒడిశాలో 16 శాతం, మహారాష్ట్రలో 15శాతం, బీహార్‌లో 14శాతం, జార్ఖండ్‌లో 13 శాతం, హర్యానాలో 11 శాతం మాత్రమే యువకులున్నారు. ఎన్నికల్లో యువతకు తగిన న్యాయం చేయడం లేదని స్పష్టమవుతుంది. ఈ పరిస్థితుల దృష్ట్యా చాలా పార్టీల్లో కార్యకర్తలు వైరాగ్యంతో కొందరు, ఆగ్రహంతో మరికొందరు, ఆవేదనతో ఇంకొందరు డీలాపడిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు ఇందుకు భిన్నంగా లేరు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ, ఇటు తెలంగాణలో కానీ పాలకులు ఎన్నో పథకాలు, మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా కార్యకర్తల ద్వారా అవిఅంతగా ప్రచారానికి నోచుకోవడం లేదు. ఆశించిన మేరకు ప్రజల్లోకి వెళ్లడం లేదు. ఎన్నికలప్పుడే గుర్తుకువస్తాం, ఇప్పుడు తమతో పనేమిటని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. అసలు ఈ శిక్షణల కంటే క్రమశిక్షణ పాటించని నేతలకు శిక్ష తప్పదనే సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలి. క్రమశిక్షణారాహిత్యం అనేది ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీల్లోనూ అంతర్భాగం అయిపోయింది. అయితే కొన్ని పార్టీల్లో కొద్దిగా తక్కువ శాతం ఉండొచ్చు. మరికొన్ని పార్టీల్లో ఎక్కువ ఉండొచ్చు. ఏదిఏమైనా కార్యకర్తల విషయంలో అన్ని పార్టీలు ఆలోచించాల్సిన సమయమిది. దశాబ్దాల తరబడి అటూ ఇటూ చూడకుండా పక్కదారి తొక్కకుండా పార్టీద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. కార్యకర్తలే పార్టీకి పునాదులనే విషయాన్ని విస్మరించరాదు. కార్యకర్తలు లేని పార్టీ పునాదులు లేని భవనంలాగా కూలి కనుమరగయ్యేలా పార్టీకూడా ఉనికిని కోల్పోక తప్పదు. ●

# మానవత్వానికి మాయని మచ్చ మణిపూర్ ఘటన!

డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్

మణిపూర్‌లో పరిపాలన చేతకాక, శాంతి భద్రతలు నశిస్తుంటే గత రెండు నెలలుగా బిజెపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించి నీచ రాజకీయం చేస్తున్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియోలు, అసాంఘిక శక్తుల దురాగాతాలను స్పష్టంగా చూపుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలను రక్షించాల్సిన పోలీసులు, పారామిలటరీ దళాలు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. మణిపూర్‌లో స్త్రీల మానాలకు, పురుషుల ప్రాణాలకు రక్షణలేకుండా పోయింది. మణిపూర్‌లో మానవత్వం మంటకలిసింది. పశుప్రవర్తన పెచ్చుపెరిగింది.' మైనార్టీలకు మన దేశంలో రణక్ష లేదు ' అని ఈ వీడియోలు ప్రపంచానికి ఎలుగెత్తిచాటుతున్నాయి. ఒక్క బిజెపి పాలనలో తప్ప గతంలో ఎన్నడూ మనదేశ ప్రతిష్ట ఇంతగా దిగజారలేదు. మణిపూర్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి ఆధీనంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కారే పాలిస్తుంది. వారి పాలనలో ప్రభుత్వ అనుకూల మూకలు పశుప్రవర్తనతో ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ తెస్తున్నారు. మణిపూర్‌లో ముగ్గురు గిరిజన స్త్రీలను అల్లరిమూకలు గుంపులుగా చుట్టుముట్టారు. కర్రలు, కత్తులు, ఆయుధాలు ధరించి, వారిని వివస్త్రలను చేసి, వీధులలో తోసుకుంటూ బహిరంగంగా ఊరేగిస్తూ పొలాలలోకి ఈడ్చుకుంటూపోతున్న దృశ్యాలు ఈ వీడియోలో కనపడుతున్నాయి. అక్కడ ఆ స్త్రీలపై సామూహిక మానభంగాలు చేశారు. వారిలో 21 సంవత్సరాల కాలేజీలో చదువుకుంటున్న అమ్మాయి కూడా ఉంది అని వార్తలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఆమె సోదరుడికి 19 సంవత్సరాల వయసు ఉంటుంది. అతడిని కూడా కొట్టి హింసించి చంపేశారు. రాక్షసులు కూడా ఇంత నీచానికి వడిగట్టరు. మణిపూర్ గత రెండు నెలలుగా తగలబడుతుంటే బాధ్యత లేని ప్రధాని ఎన్నికల ప్రచారాలకు విదేశీ పర్యటనలకు వెళ్లడం,దానికి దేశం, విదేశాల్లో బిజెపి అనుకూలవర్గాలు జేజేలు పలకడం అమానుషత్వానికి పరాకాష్ట. కనీసం ప్రధాని బాధితులను ఓదార్చలేదు. వారికి ధైర్యం చెప్పలేదు. శాంతి భద్రతలపై సమీక్షచేయలేదు. మణిపూర్‌ను వదిలి ఇతర ప్రాంతాలకు ప్రాణభయంతో వలసలు పోతున్నవారికి భరోసా కల్పించలేదు. పోలీసులకు మార్గదర్శకత్వం చూపలేదు. మణిపూర్‌లో గత రెండు నెలలుగా హింసా సంఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. గృహదహనాలు కొనసాగుతున్నాయి. స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అహాకారాలు చేస్తున్నారు. స్త్రీలపై హత్యాచారాలు కొనసాగుతున్నాయి. పోలీసుల కాల్పుల్లో 86 మంది పైచిలుకు మరణాలు సంభవించాయి. మరో గుజరాత్ మారణకాండను మరిపించేలా మైనార్టీ గిరిజనులపై సామూహిక హింసాకాండ జరుగుతూనే ఉంది. తమను రక్షించమని, తమ ప్రాణాలను కాపాడమని భగవంతుణ్ణి వేడుకుంటున్న వందలాది క్రైస్తవులపై పోలీసులు లాఠీఛార్జీ చేశారు. వారి వందలాది ప్రార్థనా మందిరాలైన చర్చిలను ధ్వంసం చేశారు. హిందూ మతంమత్తులో హింస హద్దులుదాటింది. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన వీడియోల ఆధారంగా కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఘాటైన హెచ్చరికలు చేసింది. ఇకనైనా మోడీ ప్రభుత్వం కనీసం స్పందిస్తుందా? ఈ దురాగాతాలకు బాధ్యత వహిస్తుందా? లేదా ఎప్పటి మాదిరిగానే 'దున్నపోతు మీద వర్షం పడినట్లు' స్థబ్దంగా, మౌనంగా ఉండి పోతుందా? వేచిచూడాలి. ఈ విషయంలో సుప్రీంకోర్టు సుమోటోగా కేసును తీసుకొని, మణిపూర్ సంఘటనలపై తన ప్రత్యక్ష పర్యవేక్షణలో సత్వరవిచారణ జరిపించి దోషులను కాలయాపన లేకుండా కఠినాతికఠినంగా శిక్షించాలి. మణిపూర్‌లో జరిగిన, జరుగుతున్న అరాచకత్వంపై మానవతా వాదులు, ప్రజాస్వామిక వాదులు మనుషులుగా స్పందించాలి. అసమర్థ బిజెపి పాలనను ఐక్యంగా ఎండగట్టాలి. దేశ విదేశీ (ప్రింట్, ఎలక్ట్రానిక్) మీడియా కళ్లు తెరవాలి. సోషల్‌మీడియా ప్రజాపక్షం వహించి మణిపూర్ దురాగతాన్ని ఖండించాలి. ఇలాంటి సంఘటనలు దేశంలో మరో చోట జరగకుండా చర్యలు తీసుకోవాలి. ●

# ప్లాస్టిక్‌పై నిషేధం అమలు ఎక్కడ?

డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా యేడాదికి 400 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ తయారుకావడం, అందులో సగానికిపైగా ప్లాస్టిక్ ఒకేసారివాడి పారవేస్తూ (సింగిల్ యూజ్),10శాతం తిరిగి వాడుకోవడం ( రీసైకిల్), 20మిలియన్ టన్నుల ప్లాస్టిక్ చివరికి నదులు,సరస్సులు, సముద్రజలాలతో కలవడం మనకు తెలియకుండానే జరిగిపోతున్నది. మునిసిపల్ ఘనవ్యర్థాలు, ప్లాస్టిక్ ఫిలిమ్స్, మురుగునీరు, రసాయన ఎరువుల రూపంలో నేల మన్నుకాలుష్యం అవుతున్నది. తీవ్రమైన ప్లాస్టిక్ కాలుష్య ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ఈ యేడాది ప్రపంచ పర్యావరణ దిన 2023నినాదంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తరిమేద్దాం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం సముచితంగా ఉన్నది. ఔషధాలు, సౌందర్య సాధనాలు లాంటి పలుపరిశ్రమలు విరివిగా మైక్రోప్లాస్టిక్స్‌ను విచక్షణారహితంగా వాడుతున్నాయి. నేడు మానవాళి వాడుతున్న తాగునీటితోపాటు పీల్చే గాలి, నడిచే నేలలో కూడా అధిక పరిమాణంలో మైక్రోప్లాస్టిక్స్ అవశేషాలు కనిపిస్తున్నాయి. ప్రజారోగ్య పరిరక్షణ, సకల ప్రాణికోటి రక్షణ, దేశవాసుల సంక్షేమం, దేశ సుస్థిరాభివృద్ధి,మానవాళి సుఖజీవనానికి బాటలు వేసే మార్గంగా ప్లాస్టిక్ నిషేధమనే ముఖ్య నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషదాయకం. అతి ప్రమాదకర 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్) వాడకాన్ని నిషేధిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా నిర్ణయం తీసుకుంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన 100 దేశాల జాబితాలో ఇండియా 94వ స్థానంతో చేరినట్లు అయింది.గతంలో కూడా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ప్రయత్నించడం జరిగినా ఆశించిన ఫలితాలు అమలులో కనిపించలేదు. భూమండలానికి జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరుముతూ దేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజల ఆయురారోగ్యాలను కాపాడడంలో ఈ నిర్ణయం ప్రముఖ పాత్రను వహిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. దేశవ్యాప్తంగా మహానగరాలు, పట్టణాలు, వీధులు, నాలాలు, పల్లెలు, నదులు, మహాసముద్రాలు నేడు గరళప్లాస్టిక్ కాలుష్యంతో అకాలమరణాలు, కేన్సర్, హృదయనాళ జబ్బులు, జీర్ణకోశ వ్యాధులు, కాళ్లనొప్పులు, దీర్ఘకాలిక వాపులు, న్యూరో సంబంధ వ్యాధులు, స్ట్రోక్స్ లాంటి తీవ్ర అనారోగ్యాలు కలుగుతున్నాయి.ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మకోల్, డిస్పోజబుల్ ప్లాస్టిక్, కప్స్,గ్లాసెస్, ఇయర్‌బడ్స్, ఐస్‌క్రీమ్ కప్స్, స్వీట్ బాక్సులు, కత్తులు, పివిసి బ్యానర్లు, ప్లేట్లు, స్ట్రాలు, ట్రేలు, స్పూన్లు, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ అలంకార సామాగ్రి, సిగరెట్ పెట్టెలు లాంటి 19 రకాల సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ వస్తువుల వినియోగ ఉత్పత్తులను నిషేధించడం ముదావహం. నేడు సింగిల్ యూజ్‌ప్లాస్టిక్ ఉత్పత్తులను



తయారుచేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా, విక్రయించినా, చట్టవ్యతిరేకం. దండనీయమని తెలుసుకోవాలి. ప్లాస్టిక్‌వ్యర్థాల నియంత్రణలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఒకేసారి వాడుకునే ప్లాస్టిక్స్‌ను నిషేధిస్తూ,ఘనప్లాస్టిక్ దిగుమతులను రద్దుచేస్తూ ప్రజారోగ్యానికి పట్టం కట్టడానికి కంకణబద్ధులం అవుదాం. ఇండియాలో యేడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వినియోగం కావడం, అనంతరం కాలుష్యభూతంగా మారడం చూస్తున్నాం. వాడిపడేసిన జీవ విచ్ఛిన్నం చెందని ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయగల యంత్రాంగం లేకపోవడంతో ప్లాస్టిక్ విషవ్యర్థాలతో మానవాళి సహజీవనం చేయాల్సిన అగత్యంఏర్పడింది. 1950 నుంచి నేటివరకు భారతదేశవ్యాప్తంగా 8.3 బిలియన్‌టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కావడం, దీనిలో కనీసం 60 శాతం నేల, నీటిలో నిక్షిప్తం కావడంతో మానవ మనుగడకే ముప్పు ఏర్పడింది. ఐరాస అంచనాల ప్రకారం కనీసం 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలను చేరి జలచరాలకు ప్రాణాంతకంగా మారడం చూస్తున్నాం. పలు జలచరాలు, ఇతర జంతువుల శరీరాల్లోకి మైక్రోప్లాస్టిక్ చేరి అనారోగ్య కారణంగా మారడం వాస్తవమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ విచ్ఛిన్నం కావడానికి కనీసం వంద ఏళ్లు అయినా పడుతుందని గమనించాలి. క్రమంగా దశలవారీగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు జోరందుకోవడం హర్షదాయకం. నేటిసమాజం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ నిషేధం కూడా తీసుకురావాలి. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయంతో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుతాయని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కుటిల విజ్ఞపనలు చేయడం హాస్యాస్పదం స్వార్థపూరితం, ఆక్షేపణీయంగా తోస్తున్నది. అగ్నికి ఆజ్యం పోసినట్లు 2060 నాటికి 1.2 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తికి శిలాజ ఇంధనాలు వాడడంతో కార్బన్ ఉద్గార సంక్షోభానికి ఊతం ఇవ్వడమే కాకుండా సాలీనా 1 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలకు జననానికి కారణం అవుతుందని నిపుణులు వాపోతున్నారు. ఐరాస పర్యావరణ కార్యక్రమం అంచనా ప్రకారం నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడుపోవడంతో పాటు సాలీనా ఐదు ట్రిలియన్ల ప్లాస్టిక్ సంచులు ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. మొత్తం ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి నిర్లాక్షిణ్యంగా పడేయడం జరుగుతోందని ప్లాస్టిక్ సమస్య ప్రపంచ సమస్యగా అవతరించడం చూస్తున్నాం. ప్లాస్టిక్ కట్టడికి ప్రపంచ దేశాలు సత్వరమే నడుం బిగించాల్సిందే. జనవరి 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం పండ్లు, కూరగాయలు, సరుకుల ప్యాకింగ్‌ల్లో ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధించడం శుభపరిణామం. నేడు భారత ప్రభుత్వం తీసుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణతో ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 ప్రకారం ఒక లక్ష వరకు ఫైన్, ఐదేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు ఏకకాలంలో విధించవచ్చనే విషయాలను బహుళ ప్రచారం చేయాలి. ●

# పోలీసులే మమ్మల్ని అల్లరిమూకకు అప్పగించారు : మణిపూర్ బాధితురాలు

**ఇంఫాల్, జులై 21:** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపుపై కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన 21 ఏళ్ల మహిళ నేషనల్ మీడియా సంస్థకు సంచలన విషయాలు వెల్లడించారు. ఆ రోజున జరిగిన అమానవీయ ఘటన గురించి చెప్పారు. కాపాడాలని పోలీసులను ఆశ్రయిస్తే వాళ్లే తమను ఆ ఆందోళన చేస్తున్న గుంపు వద్ద వదిలేశారని పేర్కొన్నారు. అయితే ఈ వీడియో తీసిన సంఘటన తనకు గానీ, తన కుటుంబానికి గానీ తెలియదని తెలిపారు. ఆ అల్లరి మూకలో ఉన్న యువకులు తమపై అనాగరికంగా వ్యవహరించారని పట్టపగలే తనపై అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మే 3వ తేదీన కుకీ తెగకు చెందిన వారు భారీగా ర్యాలీ తీయడంతో మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభం అయ్యాయి. ఆ మరుసటి రోజు ఈ ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నారు. మెయిటీ వర్గానికి చెందిన 800 మంది నుంచి వెయ్యి మంది గుంపు తమ గ్రామంపై దాడి చేస్తున్నారన్న సమాచారంతో తాను, తన తండ్రి, సోదరుడితో కలిసి పారిపోయి అటవీ ప్రాంతంలో తలదాచుకున్నట్లు వివరించారు. తమతో మరో ఇద్దరు మహిళలు కూడా వచ్చినట్లు తెలిపారు. అయితే పోలీసులు తమను అక్కడి నుంచి స్టేషన్‌కు తీసుకెళ్లే సమయంలో మెయితీ వర్గానికి చెందిన గుంపు అడ్డుకుందని దాంతో పోలీసులు తమను వారికి అప్పగించారని వెల్లడించారు. వారు తమపై దాడి చేస్తుండగా అడ్డుకున్నందుకు తన తండ్రి, సోదరుడిని అక్కడికక్కడే కొట్టి చంపారని చెప్పారు. ఇద్దరు పురుషులు చనిపోవడంతో మిగిలిన ముగ్గురు మహిళల్లో ఒక మహిళ తప్పించుకుందని అనంతరం తనతో పాటు మరో మహిళపై ఆ గుంపు అమానుషంగా ప్రవర్తించినట్లు వివరించారు. ఆ ఇద్దరు మహిళల్లో వయసులో చిన్న అయిన తనను పట్టపగలే బహిరంగంగా గ్యాంగ్‌రేప్ చేశారని తెలిపారు. పోలీసులే తమను ఆ అల్లరి మూకకు అప్పగించారని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమను బట్టలు విప్పాలని తీవ్ర బలవంతం చేశారని అనంతరం నగ్నంగా చేసి ఊరేగింపు చేశారని పేర్కొన్నారు. తమ ప్రైవేట్ భాగాలపై చేతులు వేసి ఇష్టం వచ్చినట్లు చేశారని జరిగిన ఘోరాన్ని తలచుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఆ తర్వాత తనపై అత్యంత అమానవీయంగా సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పారు. అనంతరం ఆ అల్లరి మూక తమను అక్కడే వదిలేసి వెళ్లారని దీంతో తాము అక్కడి నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై మే 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్నారని ఆ మహిళ పేర్కొన్నారు. అయినా నిందితులను పట్టుకోవడంగానీ అరెస్టులు చేయడంగానీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై గ్యాంగ్ రేప్ చేసిన వారిలో కొంతమందిని మాత్రమే తాను గుర్తుపట్టగలనని మిగతా వారు ఎవరో తనకు తెలియదని పేర్కొన్నారు. తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారిలో తన సోదరుని స్నేహితుడు కూడా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో బయటకు వచ్చేంత వరకు తనకు గానీ, తన కుటుంబానికి గానీ వీడియో తీసినట్లు తెలియదని పేర్కొన్నారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస కారణంగా ఇంటర్నెట్‌పై నిషేధం విధించారని అందుకే ఇంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఘటనపై బాధితురాలి భర్త కూడా స్పందించారు. తాను భారత సైన్యంలో పనిచేశానని కార్గిల్ యుద్ధ సమయంలో పోరాటం చేసినట్లు చెప్పారు. ఆ అల్లరిమూక జంతువులలాగే తన భార్య, మరో మహిళపై అమానవీయంగా ప్రవర్తించారని, ఆయుధాలతో చంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.

# శ్రీలంక తమిళుల కోసం 13వ అధికరణం అమలుచేయాలి

**న్యూఢిల్లీ,జులై 21:** శ్రీలంకతమిళులపట్ల ఆత్మగౌరవం, హుందాజీవనం కలిగించేందుకువీలుగా శ్రీలంక రాజ్యాంగంలోని 13వ అధికరణాన్నిఅమలుచేయాలని ప్రధాని నరేంద్రమోడీ ఆదేశ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కోరారు. శ్రీలంక అధ్యక్షుడు సంక్షోభం తర్వాత మొట్టమొదటిసారిగా భారత్‌లోపర్యటించారు. ప్రధాని మోడీతో భేటీ అయిన రణిల్ అనేక మౌలికవనరుల ప్రాజెక్టులపై సుదీర్ఘచర్చలుజరిపారు. రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరగాలంటే అభివృద్ధిపరంగా సంయుక్త కార్యాచరణ అవసరమని మోడీ సూచించారు. భారతీయ సంతతికి చెందిన తమిళుల ఆర్థిక వృద్ధికి అభివృద్ధికి సహాయ ప్యాకేజిని కూడా యమోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. శ్రీలంకలో తమిళులు నివసించడం ప్రారంభించి 200 ఏళ్లు అవుతున్న సందర్భంగా అక్కడి తమిళులకు ప్రధానిమోడీప ప్యాకేజిని ప్రకటించారు. గత ఏడాది తీవ్రసంక్షోభంలో ఉన్న సమయంలో భారత్ అందిం చిన సాయం మరువ లేనిదని సవాళ్ల మ య కాలం లో భా రత్ చే యూ త నిచ్చిందని రణిల్ విక్రమ్ సింఘే పేర్కొన్నారు.

అధ్య క్షుడు విక్రమ్‌సింఘే తనకు సమగ్ర ప్రణాళిక అంద చేసారని, శ్రీలంక తమిళుల ఆకాంక్షలను అక్కడిప్రభుత్వం నెరవేర్చగలదని పూర్తి నమ్మకంతో ఉన్నట్లు మోడీ పేర్కొన్నారు.

## నేడు ప్రధాని మోడీ 77 వేలమందికి నియామక పత్రాలు
### దేశవ్యాప్తంగా 44 కేంద్రాల్లో వర్చువల్‌గా ప్రారంభం

**న్యూఢిల్లీ,జులై 21:** ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి ఉద్యోగాలు పొందిన 70వేల మందికి నియామక పత్రాలను అందించనున్నారు. శనివారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఈనియామకపత్రాల జారీ కార్యక్రమం ప్రారంభిస్తారు. దేశవ్యాప్తంగా ఈరోజ్ గార్‌మేళాల 44 కేంద్రాల్లోజరుగుతుంది కేంద్రప్రభుత్వ శాఖల్లో ఈ నియామకాలు జరుగుతాయి. కేంద్రపాలితప్రాంతాలు, కేంద్రప్రభుత్వ సర్వీసుల్లో ఈ కొత్త అభ్యర్థులు నియమితులవుతారని ప్రధాని కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఆ తర్వాత అభ్య ర్థులనుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. రెవెన్యూ, ఆర్థికసేవలు, పోస్టల్‌శాఖ, పాఠశాల విద్య, ఉన్నతవిద్య, రక్షణరంగం, ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవరులు, వ్యక్తిత్వ వికాసం శిక్షణ, హోంశాఖ వంటి వాటిల్లో వీరికి నియామకాలుజరిగాయి. ఉపాధికల్పనకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, యువతకు భరోసా ఇచ్చేందుకు ఈ పత్రాలు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యువతకు అర్థవంతమైన, అనుకూలమౌఐన అవకాశాలు లభిస్తాయి. నియామకపత్రాలు అందుకున్న వారిని సుశిఇతులగా తయారుచేసేందుకు కర్మయోగి ప్రారంభం అనే ఆన్‌లైన్ మాడ్యూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఐజిఒటి కర్మయోగి పోర్టల్‌లో ఇపుడు 580కి పైగా ఈలెర్నింగ్‌కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఎక్కడినుంచయినా, ఏ ఎలక్ట్రానిక్‌ఫరికరంనుంచి అయినా సరే అందుబాటులోకి తెచ్చుకునే సౌకర్యం ఉందని పిఎంఒ కార్యాలయం వెల్లడించింది.

## జడ్జిల ప్రొటోకాల్ అనేది విశేషాధికారం కాదు: సిజెఐ

**న్యూఢిల్లీ, జులై 21:** న్యాయమూర్తుల ప్రొటోకాల్ అంశంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదేం విశేషాధికారం కాదని, ఆ సౌకర్యాలతో ఇతరులకు ఇబ్బంది కలిగించడమూ సరికాదని, తద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల్లో గౌరవమూ తగ్గిపోతుందన్న అభిప్రాయమూ ఆయన వ్యక్తంచేశారు. ఈ మేరకు పలు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు తన అభిప్రాయంతో కూడిన లేఖలు రాశాయన. తీర్పులతోనే కాదు, ప్రొఫెషనల్ ఆటిట్యూడ్‌లోనూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తరచూ వార్తల్లో నిలుస్తుండడం చూస్తున్నాం. సుప్రీం కోర్టు కఫేటేరియాను సందర్శించడం, న్యాయస్థానం కార్యాలయాల పనితీరుతో పాటు అక్కడ పనిచేసే వాళ్ల పోస్టుల పేర్లను మార్చాలని ప్రతిపాదించడం లాంటి చర్యలతో ప్రశంసలు అందుకున్నారాయన. ఈ క్రమంలో తాజాగా ఓ హైకోర్టు న్యాయమూర్తి తనకు రైలు ప్రయాణంలో ఎదురైన ఇబ్బందికర అనుభవం పట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తూ, సదరు రీజినల్ రైల్వే మేనేజ్ నుంచి కోర్టు రిజిస్ట్రార్ ద్వారా వివరణ కోరడం తెలిసే ఉంటుంది. ఈ పరిణామంపై స్పందించే క్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖలు రాశారు. రైల్వే సిబ్బందిపై హైకోర్టుకు క్రమశిక్షణా పరిధి' ఉండదని సిజెఐ డివై చంద్రచూడ్ లేఖల్లో న్యాయ మూర్తులకు గుర్తు చేశారు. అలాగే ప్రొటోకాల్ అనేది విశేషాధి కారం కాద న్న విషయం గుర్తిం చు కోవాలని సూచిం చా రా యన. ఈ క్రమంలో న్యాయ వ్యవస్థలో స్వీయ ప్రతిబింబం, కౌన్సెలింగ్ అవసరమంటూ అభిప్రాయపడ్డారాయన. న్యాయమూర్తులు తమకు అందుబాటులో ఉన్న ప్రొటోకాల్ సౌకర్యాలు ఉపయోగించు కోవడంలో తప్పు లేదు. కానీ, ఆ సమాజం నుంచి వాళ్లను వేరే చేసే విధంగా, లేదంటే తమను తాము ప్రత్యేక వ్యక్తిగా చూపించుకునే ప్రయత్నం చేయకూడదు. కోర్టుల్లోనే కాదు, బయటా న్యాయపరమైన అధికారాన్ని తెలివిగా అమలు చేయాలి. తద్వాఆర న్యాయవ్యవ స్థపై విశ్వసనీయత, చట్టబద్ధతను అలాగే న్యాయమూర్తుల సమాజ. గౌరవం నిలబడుతుంది. అంతేకానీ, ఆ సౌకర్యాలతో ఇతరులను ఇబ్బంది పెట్టకూడదు. అలాగే న్యాయవ్య వస్థపై బహిరంగ విమర్శలు చేసేందుకు దారి తీయకూడదు. నా ఈ అభిప్రయాలను తెలియచేస్తున్నానని, ఇక మీ అభిప్రా యాలను తనతో పంచుకోవాలని' హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులను కోరారాయన. అలహాబాద్ హైకోర్టు జడ్జి గౌతమ్ చౌదరి తాజాగా రైలు ప్రయాణంలో ఇబ్బంది ఎదుర్కొన్నారు. తన భార్యతో కలిసి పురు షోత్తం ఎక్స్‌ప్రెస్‌లో న్యూఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్ వెల్తున్న సమయంలో ఆయ నకు చేదు అనుభవం ఎదురైంది. రైలు ఆలస్యం తో పాటు సమయానికి భోజనం దొరక్కపోవడం లాంటి పరిస్థి తులను ఎదుర్కొన్నారు. ఆ సమ యంలో ఆయన రైల్వే పోలీస ులు, రైల్వే సిబ్బంది నుంచి బదులు కోసం చూడగా, ఫలితం లేకుండా పోయింది. దీంతో న్యాయమూర్తి అనే తన గౌర వానికి భంగం వాలిల్లిం వదం టూ ఆయన ప్రయాగ్ రాజ్‌లోని నార్త్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌ను వివరణ కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ ద్వారా లేఖ పంపించారు.

## పొరుగు రాష్ట్రాల నుంచి మణిపూర్‌కు డిఐజి స్థాయి అధికారులు

**న్యూఢిల్లీ, జులై21:** జాతుల మధ్య ఘర్షణలో అట్టుడుకుతున్న మణిపుర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి సీనియర్ పోలీస్ అధికారులను తరలి స్తున్నారు. ఈ క్రమంలో నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి ఇద్దరు డిఐజి స్థాయి అధికారులను మణిపుర్‌కు పంపారు. ఆ రాష్ట్రంలోని దాదాపు 5,000 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లను మరింత ప్రభావవంతంగా వినియోగించుకునేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను నిర్వ హించే పరిధులను పునర్వ్యవ స్థీకరించారు. ఈ క్రమంలోనే సీనియర్ అధి కారులను తరలించి బాధ్యతలు అప్పగించారు. పునర్ వ్యవస్థీకరణ చేసిన పరిధి లోని సిఆర్‌పిఎఫ్ కార్యకలాపాలను కొత్త అధికారులు చూడ నున్నారు. సీఆర్‌పిఎఫ్ డిజి సుజయ్‌లాల్ థోసెన్ కేంద్ర హోం శాఖతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది పూర్తిగా అసాధారణ పరిస్థితి. గతంలో ఇక్కడ కేవలం ఆరు కంపెనీల సిఆర్‌పిఎఫ్ దళాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 57 కంపెనీలు విధులు నిర్వహిస్తున్నాయి. ఈ కొత్త అధికారులు అక్కడ కనీసం ఆరు నెలల పాటు విధులు నిర్వహిస్తారు. దీంతో వారు అక్కడ తగిన రీతిలో బాధ్యతలు నిర్వహించ గలుగుతారు అని కేంద్ర హోంశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఇటీవల ఐజి ఆయుష్మాన్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తు తం మణిపూర్‌లో పరిస్థితి దృష్ట్యా సిఆర్‌పిఎఫ్ దళ్ళాలు భారీ ఎత్తున మోహరించాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి డిఐజిస్థాయి అధికారుల అవసరం తీవ్రంగా ఉంది. నాగాలాండ్‌లోని కోహిమ, అస్సాంలోని సిల్చర్ నుంచి డిఐజి స్థాయి అధికారులు ఇక్కడి బాధ్యతలను స్వీకరిస్తారు అన్నారు.

**Ref.B1/307/2021, dated 20-07-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

### ఫారమ్ నెం. VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

### రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అల్లూరి సీతారామరాజు కూనవరం మండలం టేకుబాక గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ ను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంనను సరించి చేయబడినది.

### రూఢి ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూల్

జిల్లా : **అల్లూరి సీతారామరాజు** గ్రామం : **టేకుబాక** మండలం : **కూనవరం**

| వ. నెం. | సర్వే నెం. | భూ వివరములు | డోర్. నెం. | ప్లాటు నెం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వభావం | హద్దులు: తూ | ప | ఉ | ద | చెట్ల వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 24 | గ్రామ కంఠం | 1-1 1-1/A | 1 | టొప్పన శ్రీ సత్యరామ విజయ చంద్ర తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల గొడౌన్ బోర్, నుయ్యి | ఖాళీ స్థలం | V.V.రాజ్ కుమార్ | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | జామ-1, నారింజ -1, కొబ్బరి -1 వేప -1, సుబాబుల్-1, చింత - 1, మామిడి 1, జామ-1, సీతఫలం -1, రేగు -1 |
| 2 | 24 | గ్రామ కంఠం | 1-2 | 3 | టొప్పన వి.వి.రాజకుమారి తండ్రి శివ కామేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు | టొప్పన సత్యరామ విజయ చంద్ర | పంచాయితీ కార్యాలయము | C.C.రోడ్ | V.V.నాగేశ్వర రావు | .. |
| 3 | 24 | గ్రామ కంఠం | 1-2/A | 4 | టొప్పన వీర వెంకట నాగేశ్వర రావు తండ్రి శ్రీరామమూర్తి | సిమెంటు రేకుల గొడౌన్ | టొప్పన సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | టొప్పన సత్యరామ విజయ చంద్ర | ఖాళీ స్థలం | వేప - 1, తాటి చెట్లు -3, రావి - 1, చింత చెట్లు - 2, రేగు - 1 |
| 4 | 24 | గ్రామ కంఠం | 1-4 | 5 | బొల్లి రాంబాబు తండ్రి నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | పంచాయితీ కార్యాలయము | నైతంరాజు సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | జామ-1 |
| 5 | 24 | గ్రామ కంఠం | 1-5 | 6 | బట్టు భాస్కర రావు తండ్రి వెంకటరత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | అదమ్మ | రోడ్ | నైతంరాజు సావిత్రి | .. |
| 6 | 24 | గ్రామ కంఠం | 1-6 | 7 | నైతంరాజు సావిత్రి భర్త బాజీ | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి రాంబాబు | సావిత్రి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 7 | 24 | గ్రామ కంఠం | 1-10 1-9/A | 8 | ఈసంపల్లి ఆదమ్మ భర్త అచ్చయ్య ఈసంపల్లి రమణ భర్త నాగేశ్వర రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ మోటర్ | బట్టు భాస్కర రావు | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | జామ 2, బత్తాయి - 1 |
| 8 | 24 | గ్రామ కంఠం | 1-13 | 9 | కర్నాటి లక్ష్మి భర్త నాగేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | పెల్లంకి వెంకన్న | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 9 | 24 | గ్రామ కంఠం | 1-11 | 10 | పెల్లంకి వెంకన్న తండ్రి రాంబాబు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | కర్నాటి లక్ష్మి | అంజనేయస్వామి గుడి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 10 | 24 | గ్రామ కంఠం | 1-14 | 11 | పచ్చిక శ్రీదేవి భర్త వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇలు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్ | తాటి చెట్లు - 3 |
| 11 | 23 | గ్రామ కంఠం | 1-17 | 12 | బల్లెం చుక్కమ్మ భర్త, లేటు నారాయణ | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | ఖాళీ స్థలం | బల్లెం జగన్నాధం | బల్లెం పెదరాంబాబు | ఖాళీ స్థలం | జామ 3 |
| 12 | 23 | గ్రామ కంఠం | 1-15 | 13 | బల్లెం పెద రాఘవులు తండ్రి చినవీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | రోడ్ | బల్లెం వెంకటరావు | బల్లెం నారాయణ | నారింజ 1, జామ 1 |
| 13 | 23 | గ్రామ కంఠం | 1-16 | 14 | బల్లెం వెంకట రావు తండ్రి పెద రాఘవులు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | కుమారస్వామి | రోడ్ | పెద రాఘవులు | జామ 1, |
| 14 | 23 | గ్రామ కంఠం | 1-18 | 15 | బల్లెం జగన్నాధం తండ్రి మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బల్లెం నారాయణ | బల్లెం వెంకటేశ్వర్లు | N.కుమారస్వామి | రోడ్ | నారింజ 1, జామ 1 |
| 15 | 23 | గ్రామ కంఠం | 1-19 | 16 | బల్లెం వెంకటేశ్వర్లు తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | జగన్నాధం | ఖాళీ స్థలం | బల్లెం చిట్టెమ్మ | దారి | .. |
| 16 | 23 | గ్రామ కంఠం | 1-20 | 17 | బల్లెం చిట్టమ్మ భర్త మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు | జగన్నాధం | ఖాళీ స్థలం | కుమారస్వామి | వెంకటేశ్వర్లు | -- |
| 17 | 23 | గ్రామ కంఠం | 1-21 | 18 | నాగులంచ కుమారస్వామి తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు | దారి | రాధాకృష్ణ | వెంకటరెడ్డి | చిట్టెమ్మ | తాటి చెట్టు - 1, సీతాఫలం - 4, |
| 18 | 23 | గ్రామ కంఠం | 1-22 | 19 | బల్లెం రాధాకృష్ణ తండ్రి పెదరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | రాము | దావీదు | ఖాళీ స్థలం | సీతాఫలం 1 |
| 19 | 23 | గ్రామ కంఠం | 1-22A | 20 | చిత్రపు వెంకటరెడ్డి తండ్రి గురువులు | సిమెంటు రేకుల ఇల్లు | దారి | దావీదు | కుమారస్వామి | రోడ్ | -- |
| 20 | 23 | గ్రామ కంఠం | 1-24 | 21 | నాగులంచ దావీదు తండ్రి రాజు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి. ఐ షీట్‌షెడ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | వెంకటరెడ్డి | సరోజిని | రోడ్ | రాధాకృష్ణ | .. |
| 21 | 23 | గ్రామ కంఠం | 1-25 | 22 | మామిళ్ళ సరోజినీ భర్త వెంకటేశ్వర్లు | తాటాకుల ఇల్లు | దావీదు | సత్యనారాయణ | రోడ్ | రాము | .. |
| 22 | 23 | గ్రామ కంఠం | 1-26 | 23 | మామిళ్ళ రాము తండ్రి ధర్మయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల షెడ్ తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్ | జగన్నాధం | సత్యనారాయణ | సరోజిని | ఖాళీ స్థలం | .. |
| 23 | 23 | గ్రామ కంఠం | 1-27 | 24 | మామిళ్ళ నరేశ్ తండ్రి రాము | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రాము | ఖాళీ స్థలం | జామ 1 |
| 24 | 23 | గ్రామ కంఠం | 1-29 | 25 | కర్రి సత్యనారాయణ తండ్రి సుబ్బయ్య | పెంకుటిల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్ | సరోజిని | రాజేశ్ | రోడ్ | ఖాళీ స్థలం | మామిడి 1 |
| 25 | 23 | గ్రామ కంఠం | 1-30 | 26 | సాయిలి రాజేశ్ తండ్రి సుబ్రహ్మణ్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆర్‌సిసి గొడౌన్ ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్, నుయ్యి | సత్యనారాయణ | రోశయ్య | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 26 | 23 | గ్రామ కంఠం | 1-30/1 | | సాయిలి శ్రీనివాస్ తండ్రి సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 27 | 23 | గ్రామ కంఠం | 1-30/2 | | సాయిలి జయశ్రీ భర్త సుబ్రహ్మణ్యం | | | | | | .. |
| 28 | 23 | గ్రామ కంఠం | 1-31 | | సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ | | | | | | జామ 1(సాయిలి జయలక్ష్మి భర్త సత్యనారాయణ) |
| 29 | 23 | గ్రామ కంఠం | 1-31/1 1-32 | | సాయిలి అశోక్ కుమార్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | .. |
| 30 | 23 | గ్రామ కంఠం | 1-31/2 | | సాయిలి అనిల్ కుమార్ తండ్రి సత్యనారాయణ | | | | | | .. |
| 31 | 23 | గ్రామ కంఠం | 1-33 | 27 | కొక్కిరేణి చిన రమణ తండ్రి వెంకటరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోశయ్య | ఖాళీ స్థలం | జామ 1 |
| 32 | 23 | గ్రామ కంఠం | 1-34 | 28 | కొక్కిరేణి రోశయ్య తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పెదరమణ | చిన రమణ | సీతాఫలం 1 |
| 33 | 23 | గ్రామ కంఠం | 1-34/1 | | కొక్కిరేణి వెంకన్న తండ్రి రోశయ్య | | | | | | |
| 34 | 23 | గ్రామ కంఠం | 1-35 | 29 | కొక్కిరేణి రమణ భర్త అంజన రావు | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు తాటాకుల పంటషెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ | సాయిలి రాజేశ్ | రాములు | రోడ్ | రోశయ్య | .. |
| 35 | 23 | గ్రామ కంఠం | 1-36 | 30 | కొక్కిరేణి ఉమాశంకర్ తండ్రి రాములు | తాటాకుల ఇల్లు | రోశయ్య | వెంకటేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 36 | 23 | గ్రామ కంఠం | 1-37 | 31 | కొక్కిరేణి రాములు తండ్రి ముక్కయ్య | ఆర్‌సిసి ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | రమణ | వెంకటేశ్వర రావు | రోడ్ | ఉమాశంకర్ | జామ 1 |
| 37 | 23 | గ్రామ కంఠం | 1-38 | 32 | సాయిలి వెంకటేశ్వర్లు తండ్రి సత్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లులు-2 సిమెంటు రేకుల పశువుల షెడ్స్-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ బోర్-1 | రాములు | కర్రి శ్రీనివాస్ | రోడ్ | ఖాళీ స్థలం | కొబ్బరి 1, జామ 1 |
| 38 | 23 | గ్రామ కంఠం | 1-39 | | సాయిలి సత్యం తండ్రి వీరయ్య | | | | | | |
| 39 | 23 | గ్రామ కంఠం | 1-40 | 33 | కర్రి శ్రీనివాసు తండ్రి వెంకట అప్పయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సాయిలి వెంకటేశ్వర రావు | సత్యనారాయణ | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 3 |
| 40 | 23 | గ్రామ కంఠం | 1-41 | 34 | సుధా జోగరావు తండ్రి రామయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-3 ప్రహరీగోడ బోర్-1 | కర్రి శ్రీనివాసు | పూర్ణానందం | రోడ్ | సాయిలి వరప్రసాద్ | కొబ్బరి 1, నారింజ 1 |
| 41 | 23 | గ్రామ కంఠం | 1-45 | | సుధా సూర్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 42 | 23 | గ్రామ కంఠం | 1-43 | | సుధా సత్యనారాయణ తండ్రి రామయ్య | | | | | | |
| 43 | 23 | గ్రామ కంఠం | 1-42 | 35 | సుధా కొండలరావు తండ్రి జోగరావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | పూర్ణానందం | సుధా జోగరావు | ఖాళీ స్థలం | కొబ్బరి 1, సీతాఫలం 1 |
| 44 | 23 | గ్రామ కంఠం | 1-46 | | S.V.N.K.L.P.వినోద్ కుమార్ తండ్రి సూర్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | సపోట 1 |
| 45 | 23 | గ్రామ కంఠం | 1-44 | | సుధా సాయివరప్రసాద్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | కొబ్బరి 1, |
| 46 | 23 | గ్రామ కంఠం | 1-47 | 36 | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల పశువుల షెడ్ | సుధా సత్యనారాయణ | ఖాళీ స్థలం | రోడ్ | పూర్ణానందం | -- |
| 47 | 23 | గ్రామ కంఠం | 1-48 | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | సుధా సత్యనారాయణ | మామిళ్ళ గురు | పూర్ణానందం | పూర్ణానందం | |
| 48 | 23 | గ్రామ కంఠం | 1-48/A | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పూర్ణానందం | ఖాళీ స్థలం | |
| 49 | 23 | గ్రామ కంఠం | 1-49 | 37 | మామిళ్ళ రాజు తండ్రి ధర్మయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | ఖాళీ స్థలం | మామిళ్ళ గురు | ఖాళీ స్థలం | సీతాఫలం 2 |
| 50 | 23 | గ్రామ కంఠం | 1-50 | 38 | మామిళ్ళ గురుప్రసాద్ తండ్రి రాజు | తాటాకుల ఇల్లు తాటాకుల పశువుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణానందం | శకుంతల | రోడ్ | రాజు | నారింజ 1 |
| 51 | 23 | గ్రామ కంఠం | 1-51 | | మామిళ్ళ గాంధీ తండ్రి రాజు | | | | | | |
| 65 | 23 | గ్రామ కంఠం | 1-66 | 50 | ముదిగొండ సావిత్రి భర్త అక్కాలు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్స్-2, సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 ప్రహరీగోడ బోర్‌మోటర్ | వెంకట సత్యనారాయణ | పూర్ణయ్య | రోడ్ | గంగాధర్ | .. |
| 66 | 23 | గ్రామ కంఠం | 1-67 | | ముదిగొండ వెంకటేశ్వర రావు తండ్రి అక్కాలు | | | | | | .. |
| 67 | 23 | గ్రామ కంఠం | 1-70 | 51 | నైతంరాజు గంగాధర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | అరవ రమణయ్య | పూర్ణయ్య | వెంకటేశ్వర రావు | ఖాళీ స్థలం | .. |
| 68 | 23 | గ్రామ కంఠం | 1-69 | 52 | ముదిగొండ పూర్ణయ్య తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | వెంకటేశ్వర రావు | కామేశ్వర రావు | రోడ్ | ఖాళీ స్థలం | వేప చెట్టు - 1, జామ 1, సీతాఫలం 1 |
| 69 | 23 | గ్రామ కంఠం | 1-71/1 | 53 | పగిలి ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు | పూర్ణయ్య | సతీశ్ | రోడ్ | కామేశ్వర రావు | -- |
| 70 | 23 | గ్రామ కంఠం | 1-73 | | పగిలి రాజేశ్వరి భర్త వెంకటేశ్వర్లు | | | | | | |
| 71 | 23 | గ్రామ కంఠం | 1-72 | 54 | పగిలి కామేశ్వర రావు తండ్రి వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పూర్ణయ్య | సతీశ్ | రాజేశ్వరి | ఖాళీ స్థలం | .. |
| 72 | 23 | గ్రామ కంఠం | 1-74 | 55 | కర్రి వానమ్మ భర్త భాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | కామేశ్వర రావు | నరసింహారావు | రోడ్ | కర్రి సతీశ్ | -- |
| 73 | 23 | గ్రామ కంఠం | 1-75 | 56 | కర్రి సతీశ్ కుమార్ తండ్రి భాస్కర్ రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | కామేశ్వర రావు | నరసింహారావు | వానమ్మ | ఖాళీ స్థలం | జామ 1 |
| 74 | 23 | గ్రామ కంఠం | 1-76 | 57 | సాయిలి నరసింహారావు తండ్రి వీర వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ బోర్-1 | వానమ్మ | శకుంతల | రోడ్ | ఖాళీ స్థలం | జామ 1 |
| 75 | 23 | గ్రామ కంఠం | 1-77 | 58 | సింహాద్రి శకుంతల భర్త వెంకటేశ్వరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | నరసింహారావు | దారి | రోడ్ | ఖాళీ స్థలం | .. |
| 76 | 23 | గ్రామ కంఠం | 2-4 | 59 | అరవ రాంబాబు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | తాటి చెట్లు - 5, జామ 2 |
| 77 | 23 | గ్రామ కంఠం | 2-3 | 60 | అరవ శ్రీను తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | తాటి చెట్లు - 5, కానుగ - 1, జామ 1 |
| 78 | 23 | గ్రామ కంఠం | 2-2 | | అరవ కళావతి భర్త, లేటు వెంకయ్య. | | మేక రత్తయ్య | రోడ్ | అరవ రాంబాబు | రోడ్ | |
| 79 | 23 | గ్రామ కంఠం | 2-5 | 61 | మేక రత్తయ్య తండ్రి అబ్బాయి | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | M.హారికరెడ్డి | రోడ్ | జామ 2 |
| 80 | 23 | గ్రామ కంఠం | 2-7 | 62 | మేక వీర వెంకట హరికృష్ణ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | జామ 3, సీతాఫలం 1, నారింజ 1 |
| 81 | 23 | గ్రామ కంఠం | 2-6 | 63 | మేక వీర వెంకట రవికిరణ్ చౌదరి తండ్రి రత్తయ్య | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ | ఖాళీ స్థలం | అరవ వెంకయ్య | ఖాళీ స్థలం | మేక రత్తయ్య | వేప చెట్టు - 1, చింత చెట్టు - 1, సీతాఫలం 2 |

మిగతా 6వ పేజీలో...

# చదువు పూర్తికాగానే ఉద్యోగం, ఉపాధి

-ఐఐటిలకు దీటుగా ట్రిపుల్‌ఐటిలు, ఈ కళాశాలల్లో పిజి కోర్సుల నిర్వహణ,

- దేశంలో అత్యుత్తమ 10 విశ్వవిద్యాలయాల్లో ఎపి వర్సిటీలు

- ట్రిపుల్ ఐటి పాఠ్య ప్రణాళికల్లో అంతర్జాతీయ ప్రామాణికాలు : సిఎంజగన్

**విజయవాడ,జూలై21ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సాంకేతిక విద్యారంగంలో నూతన ఆవిష్కరణలను మార్పులను అందిపుచ్చుకొంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీలు ఐఐటీలకు దీటుగా విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతున్నాయన్నారు.ఇక్కడ కోర్సులు పూర్తి చేసి వచ్చిన వారికి బడా సంస్థల్లోను ,ప్రభుత్వరంగంలోను ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. విద్య,వైద్యరంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.ఇందులో భాగంగానే పెద్ద ఎత్తున వైద్యరంగం నాడు,నేడు కార్యక్రమం కొనసాగుతొందన్నారు.దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్సిటీలుండాలన్నారు.ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనాన్నరు.ఉన్నత విద్య, ట్రిపుల్ ఐటీలు,వైద్యవిద్యపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఈ ఏడాది ట్రిపుల్ ఐటిల్లో సీట్ల కోసం వచ్చిన స్పందన,అడ్మిషినల్ ఫిల్ కావడం,మెరిట్‌లో ముందస్తున ప్రభుత్వ విద్యాసంస్థలు ఉండటం విశేషమని స్పష్టం చేసారేఉ. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ.పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్దతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్దతు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్దతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిబ ఉన ఒన వారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రి క్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్దతులను రూపొందించాలన్నారు.విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్దతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు.బోధనతో పాటు,కోర్శులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ట్రిపుల్ ఐటీలపై సీఎం జగన్ ఇదే సమావేశంలో సమీక్షను నిర్వహిస్తూ రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు.శ్రీకాకుళం,ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో త్రీపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రీపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్శులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కోర్సులు అత్యుత్తమంగా ఉండాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సులను కుడా మంచి నైపుణ్యం ఉన్న మానవవనరులను అందించే విధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికిల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికిల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు.ఆ కాలేజీలను మెరుగ్గా నిర్వహించడానికి చక్కటి విధానాలు పాటించాలనా న్నరు.ఆ కాలేజీల్లో 70శాతం సీట్ల కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు.సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.అంతేకాకుండా ప్రతి కాలేజీ కుడా స్వయం సమృద్ధితో నడుస్తుందన్నారు.దీంతో నిర్వహణ ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లుతో ఖర్చు చేస్తున్నామన్నారు.అందుకోసం పెద్ద ఎత్తున నాడు,నేడు కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

# పుట్టపర్తి ఎమ్మెల్యే ఆస్తుల వేలం!

**శ్రీసత్యసాయిజిల్లా, జులై 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి సంబంధించిన ఆస్తులను వేలం వేస్తున్నట్లు కెనర బ్యాంక్ సికింద్రబాద్ శాఖ వారు ప్రకటన ఇవ్వడంతో ఒక్కసారిగా పుట్టపర్తిలో హాల్‌చల్ మొదలైంది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బ్యాంకులకు ఎగనామం పెడుతున్నారంటూ సర్వత్రా ప్రచారం ముమ్మరం కావడంతో అటు రాజకీయ వర్గాల్లోను, ఇటు సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేగుతోంది. కెనరా బ్యాంకు వారి వద్ద ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హామీ దారుగా ఉండి మైసర్స్ ఏఎస్ఆర్ఇంజనీరింగ్అండ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ (ప్రస్తుతం మైసర్స్ సాయి సుధీర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్) పేరుతో తీసుకున్న రుణాలు ఏప్రిల్ 30వ తేది నాటికి రూ.908.20 కోట్ల వరకు చెల్లించాలని, సదరు మొత్తానికి సంబంధించి కిస్తులను సకాలంలో చెల్లించకపోవడంతో ఆగస్టు 18వ తేదిన ఆయన ఆస్తులను వేలం వేస్తున్నట్లు ఈ నెల 2వ తేదిన జారిచేసిన ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి సంబంధించిన ఆస్తులలో తెలంగాణ రాష్ట్రంలోని మెడ్చల్, గండిపేట, మణికొండ, కర్నూలు, జిల్లాలోని దిన్నదేవర పాటు, అనంతపురం నగరాలలో ఉన్న స్థలాలు, కక్కలపల్లిసమీపంలోని భూమి,రాయదుర్గంనియోజకవర్గంలోని గ్రామదట్ల, టి.వీరాపురం గ్రామల పరిధిలో ఉన్న భూములు, కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సమీపంలో ఉన్న యలహంక వద్ద సైట్లు, కొడిగినహళ్ళి విరూపాక్షపురం వద్ద ఉన్న స్థలాలు, హుబ్లీ సమీపంలోని ఉన్న ఆస్తులను వేలం వేయనున్నట్లు సదరుప్రకనటలో తెలియజేశారు. దీంతో ఇదే అదునుగా ప్రతిపక్ష పార్టీలతో పాటు, సొంత పార్టీ నుండి టికెట్‌ను ఆశిస్తున్న వారు కూడా తమదైన శైలిలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీరును సామాజిక మాధ్యమాలలో ఎండగడుతూ హాట్‌టాపిక్‌గా మార్చారు. ఎక్కడ చూసినా ఈ అంశంపైనే చర్చోపచర్చలు సాగుతుండడంతో శుక్రవారం ఎమ్మెల్యేనే స్వయంగా మీడియా ముందుకు వచ్చి వివరణ ఇవ్వడం జరిగింది. తమ కంపెనీ అంచెలంచెలుగా పెరిగి ఉన్నత స్థాయికి చేరుకుందన్నారు. తమ వ్యాపార సంబంధాలు కెనరా బ్యాంకుతో రెండు దశాబ్దాలుగా ముడిపడి ఉన్నాయని, ఇప్పటి దాకా జరిగిన పరపతి వ్యవహారాల్లో రూ.375 కోట్లు బ్యాంకుకు చెల్లింపులు చేశామన్నారు. తమ కంపెనీ వివిధ రాష్ట్రాల్లో ప్రగతి పనులు కొనసాగిస్తోందని, ప్రత్యేకించి తమ కంపెనీ ప్రభుత్వం కల్పించే మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు మాత్రమే చేపడుతోందన్నారు. సుమారు 1500 కోట్ల పైచిలుకు పనులు ఇప్పటికీ వివిద రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయన్నారు. అయితే గత రెండేళ్ళుగా వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిన సందర్భంలో తమ కంపెనీ చేపట్టిన పనులకు ప్రభుత్వ పరంగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.350 కోట్లవరకు నిలువ ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లులు కనుక సకాలంలో మంజూరై ఉంటే బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించి ఉండేవారమని ఆయన తెలియజేశారు. 2014లో తాము హిందూపురం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసినప్పుడు ఎస్ఆర్ ఇంజనీరింగ్ సంస్థ నుండి వైదొలిగానన్నారు. తదుపరి తమ కుటుంబ సభ్యులకు తన సంస్థ నిర్వహణ బాధ్యతలను అప్పగించానన్నారు. వాస్తవంగా వ్యాపార రంగంలో ఒడిదుడుకులు సహజమేనని, గతంలో కూడా ఇలాంటి వాటిని చవిచూశానన్నారు.చెల్లింపులో జాప్యం జరిగిందే తప్ప బ్యాంకుల రుణాల ఎగవేత అనే అంశమే ఉత్పన్నం కాదన్నారు. కాగా, ఈ విషయమై స్పందించిన తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే దుద్దుకుంట స్థిరాస్తులు రూ.50 కోట్ల మేర ఉండవచ్చని, అలాంటప్పుడు కెనరా బ్యాంకు రూ.908 కోట్ల రుణాన్ని ఎలా మంజూరుచేసిందని ప్రశ్నించారు. తన భార్య, తండ్రితో సాయి సుధీర్ కన్స్ట్రక్షన్స్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటుచేసుకొని జగన్ బినామీ అంటూ కోట్లకు ఎగనామం పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులకు టోకరా వేసి విదేశాలకు పరారైన విజయ్‌మాల్యా, నీరవ్‌మోడి,లలిత్ మోడిలు గుర్తుకు వచ్చేలా ఎమ్మెల్యే వ్యవహారం ఉందని, లోకేష్ తన పాదయాత్రలో ఓడిసి బహిరంగ సభలో మాట్లాడుతూ, దుద్దుకుంట కాదు, దోపిడి కుంట శ్రీధర్ రెడ్డి అంటూ ఎండగట్టిన వైనాన్ని ఆయన గుర్తు చేశారు. పుట్టపర్తిలో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి జలగలా పీడించి పీల్చిపిప్పి చేస్తున్నారని, లక్షలకు లక్షలు దోచుకుంటున్నట్లు ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో బీడుపల్లి మల్లికార్జున రెడ్డికి చెందిన 46 ఎకరాలను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చెల్లని చెక్కులు ఇచ్చి మోసం చేశాడన్నారు. బ్యాంకులు సామాన్యునికి రూ.10 వేల రుణం ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెడతాయని, ఇన్నికోట్లను దుద్దుకుంటకు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జగన్ బినామీగా ఆయన చెప్పుకుంటున్నాడని, దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలన్నారు. ఇంకా ఎన్ని కోట్లకు కుచ్చుటోపి పెడతాడో తెలియదని, సిబిఐతో కానీ, సిట్టింగ్ జడ్జితో కానీ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

# భర్త నాలుకను కొరికేసిన భార్య

**తుగ్గలి,జూలై 21,ప్రభాతవార్త** మండల పరిధిలోని ఎల్లమ్మ గుట్ట గ్రామంలో శుక్రవారం దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఏకంగా భర్త నాలుకనే భార్య కొరికేసింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం గుంటూరు జిల్లాకు చెందిన చందునాయక్,ఎల్లమ్మ గుట్ట తాండ గ్రామానికి చెందిన పద్మావతితో 2015లో ప్రేమ వివాహం జరిగింది. దాదాపు రెండేళ్లు వీరి కాపురం సంతోషంగా సాగింది. వీరికి ఇద్దరు సంతానం కలరు. అయితే వీరు గత రెండేళ్లుగా వీరి పచ్చని కాపురంలో తరచూ గొడవలు పడుతుండేవారు. ఈ గొడవల్లో పద్మావతి భర్త ఆమె వద్దకు వెళ్లడంతో ఆమె ఒక్కసారిగా అతనిపై పడి అతడి నాలుకను కొరికేసింది. దీంతో తీవ్రంగా గాయపడిన చందు నాయక్ చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న జొన్నగిరి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శాంతిభద్రతల విషయంలో

# పోలీసుల సేవలు అభినందనీయం

**ఒంగోలు క్రైమ్, జూలై 21, ప్రభాతవార్త** : శాంతిభద్రతల విషయంలో ఏపీ పోలీసు శాఖ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఒంగోలు ఎంపీ నిధులతో దాదాపు రూ.2కోట్ల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నూతనంగా నిర్మించిన పోలీసు కల్చరల్ యాక్టివిటిస్ బిల్డింగ్ అండ్ గెస్ట్ హౌస్‌ను రాష్ట్ర హోంశాఖ, విపత్తు నివారణ శాఖ మంత్రి తానేటి వనిత, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, గుంటూరు రేజర్ ఐజీ జి.పాలరాజు, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, ఎమ్మెల్సీ కే.శ్రీకాంత్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖ ప్రజలకు సేవలందించడానికి నిత్యం అందుబాటులో ఉంటుందని, ప్రభుత్వం పోలీసు శాఖకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని, దాని ద్వారా పోలీసులు చాలా చక్కగా సేవలందిస్తున్నారని, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, జీరో ఎఫ్ఐఆర్ పద్దతి మా ప్రభుత్వ హయాంలోనే తీసుకురావడం జరిగిందని, నేడు పోలీసులు ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా సత్వరమే స్పందించి విచారణ చేపట్టి తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నారని, మహిళల భద్రతే ధ్యేయంగా ప్రతి జిల్లాలో దిశా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, దాదాపు కోటి 60 లక్షలతో దిశ యాప్ రిజిస్ట్రేషన్లు చేయించి మహిళలకు అత్యవసర సమయంలో రక్షణ సేవలు అందిస్తున్నారని, మహిళలు, యువతులు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉందని, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల మాన, ప్రాణ,ధనాలనుకాపాడుటకు ఎల్లప్పుడు పోలీసు వ్యవస్థ అహర్నిశలు శ్రమిస్తుందని అన్నారు.

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 82 | 23 | గ్రామ కంఠం | 2-8 | 64 | కర్రి సుదర్శన్ రావు తండ్రి పిచ్చయ్య | జి ఐ షీట్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ తాటాకుల షెడ్ ప్రహరీగోడ బోర్‌మోటర్ | కర్రి శ్రీనివాసు | కొవ్వల రమణయ్య | కర్రి ప్రకాంత్ | రోడ్ | జామ 1, నారింజ 1 |
| 83 | 23 | గ్రామ కంఠం | 2-9 | 65 | కర్రి ప్రకాంత్ కుమార్ తండ్రి సుదర్శన్ రావు | సిమెంటు రేకుల షెడ్ | కర్రి శ్రీనివాసు | కొవ్వల రమణయ్య | కర్రి ప్రవీణ్ కుమార్ | కర్రి సుదర్శన్ రావు | వేప చెట్టు - 1, తాటి చెట్టు - 1 |
| 84 | 23 | గ్రామ కంఠం | 1-106 | 66 | కర్రి ప్రవీణ్ కుమార్ తండ్రి సుదర్శన్ రావు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | ఆరవ రాంబాబు | .. |
| 85 | 23 | గ్రామ కంఠం | 2-10/1 | 67 | కర్రి శ్రీను తండ్రి పుల్లయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ బావి | ఆరవ వెంకటేశ్వర రావు | కర్రి సుదర్శన్ రావు | ఖాళీ స్థలం | రోడ్ | వేప చెట్టు -1, తాటి చెట్టు - 1, సీతాఫలం 1 |
| 86 | 23 | గ్రామ కంఠం | 1-63 | 68 | ఆరవ వెంకటేశ్వర రావు తండ్రి సోమయ్య | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ జి ఐ షీట్ వంట షెడ్ ప్రహరీగోడ | వెల్లంకి రాంబాబు | కర్రి శ్రీను | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 87 | 23 | గ్రామ కంఠం | 2-11 | 69 | వెల్లంకి హరినాధ్ బాబూరావు తండ్రి సత్యం | జి ఐ షీట్ ఇల్లు జి ఐ షీట్ బాత్‌రూమ్ సిమెంటు రేకుల గొడౌన్ | వెల్లంకి విజయ భాస్కర్ | A.వెంకటేశ్వర రావు | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 88 | 23 | గ్రామ కంఠం | 2-12 | 70 | వెల్లంకి విజయ భాస్కర్ రావు తండ్రి సత్యం | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ ..2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ (బోర్) | ఇంటి పూర్ణానందం | V.హరినాథ్ బాబూరావు | ఖాళీ స్థలం | రోడ్ | సీతాఫలం 1 |
| 89 | 23 | గ్రామ కంఠం | 2-13/A | 71 | ఇంటి వీరభద్రం తండ్రి వెంకట రత్నం | పెంకుటిల్లు సిమెంటు రేకుల వంట షెడ్ ఆర్‌సిసి రూఫ్ బాత్‌రూమ్స్-2 ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ షీట్ ఓపెన్ షెడ్ ఆర్‌సిసి బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ బోర్స్ మరియు నుయ్యి లు | సాయిలి చంద్రశేఖర్ | వెల్లంకి విజయ భాస్కర్ | ఖాళీ స్థలం | రోడ్ | కొబ్బరి 1 |
| 90 | 23 | గ్రామ కంఠం | 2-15/1 2-22/A | | ఇంటి నవీన్ తండ్రి పూర్ణానందం | | సాయిలి చంద్రశేఖర్ | ఖాళీ స్థలం | ఇంటి సరస్వతి | ఇంటి వీరభద్రం | కొబ్బరి 1, జామ 3 |
| 91 | 23 | గ్రామ కంఠం | 2-18 | | ఇంటి సరస్వతి భర్త వీరయ్య | | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి ప్రదీప్ | ఖాళీ స్థలం | ఇంటి నవీన్ | .. |
| 92 | 23 | గ్రామ కంఠం | 2-16 | | ఇంటి ప్రవీణ్ తండ్రి పూర్ణానందం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ | ఇంటి నవీన్ | వెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ప్రదీప్ | ఇంటి వీరభద్రం | బాదం(Almond) |
| 93 | 23 | గ్రామ కంఠం | 2-17 | | ఇంటి ప్రదీప్ తండ్రి పూర్ణానందం | జి ఐ షీట్ ఇల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ | ఇంటి సరస్వతి | వెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ఆదిత్య | ఇంటి ప్రవీణ్ | నారింజ 1 |
| 94 | 23 | గ్రామ కంఠం | 2-21 | | ఇంటి భాస్కర్ రావు తండ్రి వెంకట రత్నం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల గొడౌన్ ఆర్‌సిసి బాత్‌రూమ్ పెంకుల గొడౌన్ మోటర్ | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి నవీన్ | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 95 | 23 | గ్రామ కంఠం | 2-14 | | | | ఇంటి వీరభద్రం | వెల్లంకి విజయ భాస్కర్ | ఇంటి ప్రవీణ్ | ఇంటి వీరభద్రం | -- |
| 96 | 23 | గ్రామ కంఠం | 2-14/1 | | | | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఇంటి నవీన్ | ఇంటి వీరభద్రం | కొబ్బరి 1, జామ 1 |
| 97 | 23 | గ్రామ కంఠం | 2-19 | 72 | ఇంటి ఆదిత్య తండ్రి వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | వెల్లంకి విజయ భాస్కర్ | భాస్కర్ రావు | ఇంటి ప్రదీప్ | కొబ్బరి 1 |
| 98 | 23 | గ్రామ కంఠం | 2-15 | | ఇంటి పూర్ణానందం తండ్రి వెంకట రత్నం | సిమెంటు రేకుల షెడ్ జి ఐ షీట్ షెడ్ నుయ్యి | సాయిలి చంద్రశేఖర్ | ఇంటి సరస్వతి | ఖాళీ స్థలం | రోడ్ | సీతాఫలం 1 |
| 99 | 23 | గ్రామ కంఠం | 2-22 | 73 | సాయిలి చంద్ర శేఖర్ తండ్రి సత్యం | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ | కొక్కిరేణి సత్యనారాయణ | ఇంటి పూర్ణానందం | ఖాళీ స్థలం | రోడ్ | నారింజ 1, మామిడి 1, కొబ్బరి 3, బత్తాయి 2 జామ 1 |
| 100 | 23 | గ్రామ కంఠం | 2-23 | 74 | కొక్కిరేణి సత్యనారాయణ తండ్రి రోశయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ | పెండ్యాల సత్యనారాయణ | సాయిలి చంద్రశేఖర్ | కొక్కిరేణి సుమియన్ | రోడ్ | మామిడి 1, నారింజ 1 |
| 101 | 23 | గ్రామ కంఠం | 2-24 | 75 | కొక్కిరేణి సుమియన్ తండ్రి రోశయ్య | సిమెంటు రేకుల ఇల్లు | పెండ్యాల సత్యనారాయణ | సాయిలి చంద్రశేఖర్ | ఖాళీ స్థలం | కొక్కిరేణి సత్యనారాయణ | జామ 1 |
| 102 | 23 | గ్రామ కంఠం | 2-25 | 76 | పెండ్యాల సత్యనారాయణ తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సాయిలి చిట్టెమ్మ | కొక్కిరేణి సత్యనారాయణ | సాయిలి వెంకటేశ్వర రావు | రోడ్ | వేప చెట్టు - 1, సుబాబుల్ చెట్టు - 1 జామ 2, సీతాఫలం 2 |
| 103 | 23 | గ్రామ కంఠం | 2-26 | | పెండ్యాల కామేశ్వర రావు తండ్రి సత్యనారాయణ | | | | | | |
| 104 | 23 | గ్రామ కంఠం | 2-27 | 77 | సాయిలి వెంకటేశ్వర రావు తండ్రి సత్యం | సిమెంటు రేకుల గొడౌన్ సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి చంద్రశేఖర్ | పెండ్యాల సత్యనారాయణ | -- |
| 105 | 23 | గ్రామ కంఠం | 2-28 | | సాయిలి చంద్ర శేఖర్ తండ్రి సత్యం | సిమెంటు రేకుల గొడౌన్ సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | ఖాళీ స్థలం | మురుకొండ శ్రావణి | సాయిలి వెంకటేశ్వర రావు | -- |
| 106 | 23 | గ్రామ కంఠం | 2-29 | 78 | మురుకొండ శ్రావణి భర్త బ్రహ్మం | జి ఐ షీట్ ఇల్లు ఆర్‌సిసి బాత్‌రూమ్ మోటర్ | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సాయిలి చంద్రశేఖర్ | సీతాఫలం 3, |
| 107 | 23 | గ్రామ కంఠం | 2-32 | 79 | ఆకుల అనసూర్యమ్మ భర్త గణపతి రావు ( ఆకుల ప్రశాంత్ తండ్రి భాస్కరరావు) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి వెంకటరావు | సీతాఫలం 3, జామ 1, నారింజ 1 |
| 108 | 23 | గ్రామ కంఠం | 2-30 | 80 | సాయిలి చిట్టెమ్మ భర్త చిన్నరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ జి ఐ షీట్ వంట షెడ్ ప్రహరీగోడ | పునుగుపాటి నారాయణ | రోడ్ | సాయిలి వెంకటరావు | రోడ్ | వేప చెట్టు - 1 , జామ 1 |
| 109 | 23 | గ్రామ కంఠం | 2-31 | 81 | సాయిలి వెంకట రావు తండ్రి చిన్నరామయ్య | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ | ఖాళీ స్థలం | రోడ్ | ఆకుల అనసూర్యమ్మ | సాయిలి చిట్టెమ్మ | జామ 1, నారింజ 1 |
| 110 | 23 | గ్రామ కంఠం | 2-33 | 82 | పునుగుపాటి నారాయణ తండ్రి ముత్తయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల పశువుల షెడ్ | కొక్కిరేణి వీర్రాజు | సాయిలి చిట్టెమ్మ | పునుగుపాటి రాజేంద్ర | రోడ్ | జామ 1 |
| 111 | 23 | గ్రామ కంఠం | 2-34 | | పునుగుపాటి రాజేంద్ర తండ్రి నారాయణ | సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 | కొక్కిరేణి వీర్రాజు | సాయిలి చిట్టెమ్మ | ఖాళీ స్థలం | పునుగుపాటి నారాయణ | |
| 112 | 23 | గ్రామ కంఠం | 2-35 | 83 | కొక్కిరేణి సత్యవతి భర్త వెంకట నర్సయ్య | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | కొక్కిరేణి అశోక్ | రోడ్ | వేప చెట్టు - 1 , జామ 1, |
| 113 | 23 | గ్రామ కంఠం | 2-35/1 | | కొక్కిరేణి వీర్రాజు తండ్రి వెంకట నర్సయ్య | | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | కొక్కిరేణి అశోక్ | కొక్కిరేణి సత్యవతి | |
| 114 | 23 | గ్రామ కంఠం | 2-36 | 84 | కొక్కిరేణి అశోక్ కుమార్ తండ్రి వెంకట నర్సయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కర్రి సురేశ్ | పునుగుపాటి నారాయణ | ఖాళీ స్థలం | కొక్కిరేణి వీర్రాజు | .. |
| 115 | 23 | గ్రామ కంఠం | 2-37 | 85 | కర్రి సురేష్ కుమార్ తండ్రి సత్యనారాయణ | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ | సాయిలి శ్రీనివాస్ | కొక్కిరేణి వీర్రాజు | ఖాళీ స్థలం | రోడ్ | కొబ్బరి 1 |
| 116 | 23 | గ్రామ కంఠం | 2-38 | 86 | సాయిలి శ్రీనివాస్ తండ్రి సుబ్రహ్మణ్యం | సిమెంటు రేకుల గొడౌన్ | వెల్లంకి సరస్వతి | కర్రి సురేశ్ | ఖాళీ స్థలం | రోడ్ | -- |
| 117 | 23 | గ్రామ కంఠం | 2-39 | 87 | వెల్లంకి సరస్వతి భర్త రాంబాబు | తాటాకుల ఇల్లు | గొలుసుల వెంకట రమణ | సాయిలి శ్రీనివాస్ | వెల్లంకి సతీశ్ | రోడ్ | జామ 1 |
| 118 | 23 | గ్రామ కంఠం | 2-40 | 88 | వెల్లంకి సతీశ్ తండ్రి రాంబాబు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గొలుసుల వెంకట రమణ | సాయిలి శ్రీనివాస్ | ఖాళీ స్థలం | వెల్లంకి సరస్వతి | .. |
| 119 | 23 | గ్రామ కంఠం | 2-41 | 89 | పాల అన్నపూర్ణ భర్త అంజనేయులు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల షెడ్ ప్రహరీగోడ | కర్రి సావిత్రి | వెల్లంకి సరస్వతి | గొలుసుల వెంకట రమణ | రోడ్ | జామ 1 |
| 120 | 23 | గ్రామ కంఠం | 2-42 | | గొలుసుల వెంకట రమణ భర్త అప్పలరెడ్డి | | కర్రి సావిత్రి | వెల్లంకి సరస్వతి | ఖాళీ స్థలం | పాల అన్నపూర్ణ | |
| 121 | 23 | గ్రామ కంఠం | 2-43 | 90 | కర్రి సావిత్రి భర్త వెంకటేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు జి ఐ షీట్ షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ మోటర్ | బిల్లంకొండ జ్యోతి | పాల అన్నపూర్ణ | ఖాళీ స్థలం | రోడ్ | .. |
| 122 | 23 | గ్రామ కంఠం | 2-44 | 91 | బిల్లంకొండ జ్యోతి భర్త కామేశ్వర రావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సాయిలి రామకృష్ణ | కర్రి సావిత్రి | బోదెల రామారావు | రోడ్ | .. |
| 123 | 23 | గ్రామ కంఠం | 2-45 | 92 | సాయిలి రామకృష్ణ తండ్రి వెంకటరావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ | రోడ్ | బిల్లంకొండ జ్యోతి | బోదెల రామారావు | రోడ్ | మామిడి 1 |
| 124 | 23 | గ్రామ కంఠం | 2-46 | 93 | బోదెలి రామారావు తండ్రి అప్పయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | సాయిలి రామకృష్ణ | జామ 1 |
| 125 | 23 | గ్రామ కంఠం | 2-47 | 94 | దాసరి రమణమ్మ భర్త వీరభద్రం (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | దాసరి శివ ప్రసాద్ | దాసరి శ్రీనివాసు | బోదెల రామారావు | సీతాఫలం 1, జామ 1, బత్తాయి 1 |
| 126 | 23 | గ్రామ కంఠం | 2-47/1 | 95 | దాసరి శివ ప్రసాద్ తండ్రి వీరభద్రం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దాసరి రమణమ్మ | ఖాళీ స్థలం | దాసరి శ్రీనివాసు | బోదెల రామారావు | .. |
| 127 | 23 | గ్రామ కంఠం | 2-50 | 96 | దాసరి వీరయ్య తండ్రి సోమయ్య | సిమెంటు రేకుల ఇల్లు ప్రహరీగోడ | రోడ్ | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | జామ 1 |
| 128 | 23 | గ్రామ కంఠం | 2-51 | | దాసరి రాంబాబు తండ్రి సోమయ్య | | దాసరి వీరయ్య | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | |
| 129 | 23 | గ్రామ కంఠం | 2-49 | 97 | దాసరి శ్రీనివాసు తండ్రి సోమయ్య | ఆర్‌సిసి రూఫ్ ఇల్లు సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ మోటర్ (బోర్) | దాసరి రాంబాబు | దాసరి నారాయణమ్మ | ఖాళీ స్థలం | దాసరి వీరభద్రం | జామ 3 |
| 130 | 23 | గ్రామ కంఠం | 2-48 | 98 | దాసరి నారాయణమ్మ భర్త సోమయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దాసరి శ్రీనివాసు | ఖాళీ స్థలం | కాలిబాట | దాసరి వీరభద్రం | .. |
| 131 | 23 | గ్రామ కంఠం | 2-52 | 99 | ఆరవ నాగభూషణం తండ్రి బజారయ్య | తాటాకుల ఇల్లు మోటర్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | తాటి చెట్టు - 1 , జామ 2 |
| 132 | 23 | గ్రామ కంఠం | 2-54 | 100 | పద్దం ముత్తేశ్వరమ్మ భర్త సాంబశివరావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | సాయిలి సత్యవతి | కాలిబాట | జామ 2 |
| 133 | 23 | గ్రామ కంఠం | 2-55 | 101 | సాయిలి సత్యవతి భర్త వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లులు-3 సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 సిమెంటు రేకుల షాపు (యస్.బుచ్చిరాజుకి మాత్రమే) | రోడ్ | సాయిలి సత్యవతి | ఆరవ సత్యవతి | పద్దం ముత్తేశ్వరమ్మ | జామ 1 |
| 134 | 23 | గ్రామ కంఠం | 2-56 | 102 | సాయిలి బుచ్చిరాజు తండ్రి వెంకటేశ్వర్లు | | | | | | |
| 135 | 23 | గ్రామ కంఠం | 2-56/A | 103 | సాయిలి రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు | | | | | | |
| 136 | 23 | గ్రామ కంఠం | 2-57 | 104 | ఆరవ సత్యవతి భర్త లక్ష్మీపతి | సిమెంటు రేకుల ఇల్లులు-2 సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | రోడ్ | ఖాళీ స్థలం | ఆరవ వెంకయ్య | సాయిలి రామకృష్ణ | .. |
| 137 | 23 | గ్రామ కంఠం | 2-58 | 105 | ఆరవ వెంకన్న తండ్రి నాగభూషణం | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | ఆరవ నాగేశ్వర రావు | ఆరవ సత్యవతి | .. |
| 138 | 23 | గ్రామ కంఠం | 2-53 | 106 | ఆరవ నాగేశ్వర రావు తండ్రి నాగభూషణం | తాటాకుల ఇలు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆరవ వెంకన్న | .. |
| 139 | 23 | గ్రామ కంఠం | 1-23 | 107 | నాగులంచు ఈశ్వరమ్మ భర్త రాజు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల వంట షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | ముప్పిడి శ్రీరాములు | ఖాళీ స్థలం | .. |
| 140 | 23 | గ్రామ కంఠం | 2-60 | 108 | ముప్పిడి పుల్లమ్మ భర్త, లేటు శ్రీరాములు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ఖాళీ స్థలం | అయినాల నాగమణి | నాగులంచు ఈశ్వరమ్మ | నారింజ 1, సీతాఫలం 8 |
| 141 | 23 | గ్రామ కంఠం | 2-62 | 109 | అయినాల నాగమణి భర్త భరతమూర్తి | సిమెంటు రేకుల ఇల్లు మోటర్ | రోడ్ | ఖాళీ స్థలం | అయినాల రాంప్రసాద్ | ముప్పిడి శ్రీరాములు | .. |
| 142 | 23 | గ్రామ కంఠం | 2-61 | 110 | అయినాల రాంప్రసాద్ తండ్రి భరతమూర్తి | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్స్-2 బోర్‌మోటర | రోడ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | అయినాల నాగమణి | వేప చెట్టు - 1 (రెండు కుటుంబాలకు కలిపి) , సీతాఫలం 3, చింత 1 |
| 143 | 23 | గ్రామ కంఠం | 2-63 | | అయినాల రామకృష్ణ తండ్రి భరతమూర్తి | | | | | | |

మిగతా 7వ పేజీలో...

# మణిపూర్ ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఇలాంటి దుర్ఘటనతో యావత్ భారతావని సిగ్గుతో తలదించు కుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు సునీతా లక్ష్మారెడ్డి ట్వీట్ చేసారు. అటువంటి ఘట నలు చోటుచేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మానవత్వానికి ఇదొక మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలపై జరిగిన ఘటన అమానుషమని, చాలా బాధాకరమని ఇది తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్గార్గులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు న్యాయం జరిగేలా చూడాలని వారికి అండగా ఉంటాయని తాను ఆశిస్తున్నానంటూ ఆవేదనతో ఆమె ట్వీట్ చేసారు.

# సిఎం వెల్లడించిన ఖాళీలకు టిఆర్‌టి ప్రకటించాలి

## రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు వెల్లడించిన ఖాళీలకు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని ప్రకటించాలని తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. గత సంవతస్రం అసెంబ్లీలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. అందులో 15వేల టీచర్ ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రాంమోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక శాఖకి 9370 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యాశాఖ నివేదికను ఇచ్చారని తెలిపారు. టెట్ పరీక్షను నిర్వహించి.. టీఆర్‌టీ ప్రకటన ఇస్తామని సంవత్సర కాలంగా ఊరిస్తూ ఇపుడు మళ్లీ హేతుబద్దీకరణ పేరుతో టీచర్ పోస్టులు తగ్గిస్తే ఆందోళన చేయక తప్పదని.. మరోసారి డైరక్టరేట్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. టెట్ ప్రకటన త్వరగా జారీ చేసి గత క్లియర్ వెకెన్సీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. హేతుబద్దీకరణ చేయాలి అనుకుంటే టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేశాక.. టీచర్ల బదలీలు, ప్రమోషన్లతో సంబంధం లేకుండా ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చి టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# వరద ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలి

## జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వరద ప్రాంతాల కు చెందిన జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీకుమార్ శుక్రవారం నాడు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రాంతాలలో వున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా స్థానిక పౌర అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు. వరద ప్రాంతాల ప్రజలకు కావాల్సి న సహాయాన్ని అందించాలని, ఇందుకోసం ప్రణాళికా బద్దంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. వ రదల గురించి ప్రజలకు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని డిజిపి ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో వరదలు ఎక్కువగా వున్నాయని, ఈ పరిస్థితుల్లో పోలీసు శాఖ నుంచి ఆయా ప్రాంతాల ప్రజలు సహాయ సహకారాలు ఆశిస్తారని, వారి ఆశలకు అనుగుణంగా పోలీసులు సమిష్టిగా పనిచేయాలని డిజిపి కోరారు. ఇటువంటి తరుణంలోనే పోలీసులు నాయకత్వ ప్రతిభను చూపి ప్రజలకు చేరువ కావాలని ఆయన ఆకాక్షించారు. భద్రాద్రి కొత్తగూడెంలో వున్న మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డితో డిజిపి మాట్లాడి అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

# రాష్ట్రంలో తగ్గుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ క్రమేపీ విద్యుత్ వినియోగం తగ్గుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో కరెంటు వాడకం తగ్గుతూ వస్తోంది. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 12134 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగగా, మర్నాడు నుండి రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో అది తగ్గుతూ వచ్చింది. ఇందులో భాగంగా 18వ తేదీన 10595 మెగావాట్లకు, 19వ తేదీన 10039 మెగావాట్లకు 20వ తేదీన మరింతగా 8984 మెగావాట్లకు పడిపోయింది. కాగా ఈ నెల మొదటి వారంలో అడపాదడపడా కురిసిన వర్షాలతో విద్యుత్ వినియోగం తగ్గినా, తదుపరి వార్షాలు లేక, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో భారీగా పెరుగుతూ వచ్చింది.

ఈ నెల 1వ తేదీన 9062 మెగావాట్ల డిమాండ్ ఉండగా, అది క్రమేపీ పెరుగుతూ వస్తోంది. ఈ నెల 7వ తేదీ నాటికి 11496 మెగావాట్లు, 11 తేదీ నాటికి 11571 మెగావాట్లు, 12వ తేదీన 11979 మెగావాట్లు, 13న 12415 మెగావాట్లు, 14న 12610 మెగావాట్లు, 15న 12489 మెగావాట్లు, 16న 11895 మెగావాట్ల చొప్పున విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత వానకాలం సాగుకు సంబంధించి రాష్ట్రంలో బోరు బావులపై ఆధారపడి ఎక్కువగా వ్యవసాయం సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో 27 లక్షల బోరు బావులు ఉండగా, వీటి ద్వారా వివిధ పంటలను పండిస్తున్నారు. ఆశించిన మేర వర్షాలు కురియకపోవడంతో రైతులు ఎక్కువగా బోరు బావులపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈ విధంగా గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగింది. అయితే గత మూడు రోజులుగా రాష్ట్రంలో భారీ అనుండి అతి భారీ వర్షాలు పడుతుండటంతో మళ్లీ విద్యుత్ వినియోగం తగ్గుముఖం పట్టింది.

# నిషిద్ధ విదేశీ సిగరెట్లు అమ్ముతున్న వ్యాపారుల అరెస్టు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** విదేశాలకు చెందిన నిషిద్ధ సిగరెట్లను అక్రమంగా అమ్ముతున్న ముగ్గురు వ్యాపారులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల నిషిద్ధ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గోషామహల్‌కు చెందదిన రాజురాం కుమావత్ (29) అనే వ్యక్తి చిన్నపాటి వ్యాపారి. ఢిల్లీకి చెందిన ఒమర్ అనే వ్యక్తి ను ంచి ఇతను నిషేధించిన విదేశీ సిగరెట్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తనకు పరిచయం వున్న చిన్న వ్యాపారులకు అమ్ముతుంటాడు. ఇందుకోసం గోషా మహల్‌లో ఒక చిన్నపాటి గోదామును ఏర్పాటు చేసుకున్నాడు. భారతీయ సిగరెట్లతో పోలిస్తే నిషిద్ధ విదేశీ సిగరెట్లపై పొగరాయుళ్లు మక్కువ చూపుతుంటారు. అయితే విదేశీ సిగరెట్లలో నాసిరకం పొగాకుతో పాటు మత్తు వచ్చేందుకు కొన్నిరకాల రసాయనాలను కలుపుతుండడంతో వీటిని కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధించాయి. ఇదే సమయంలో అసలైన విదేశీ సిగరెట్లు అమ్మాలంటే దానికి సంబంధించి లైసెన్స్ తీసుకోవడంతో పాటే వీటికి పన్నులు చెల్లించాల్సి వుంటుంది. కానీ రాజురాం ఇవేవి పట్టించుకోకుండా నాసిరకం పొగాకుతో తయారు చేసిన నిషిద్ధ విదేశీ సిగరెట్లను తక్కువ ధరకు ఒమర్ అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి వాటిని పాతబస్తీలోని రియాసత్ నగర్‌కు చెందిన సయ్యద్ అజీముద్దీన్ (45), న్యూ రక్షాపురం కాలనికిచెందిన మహమ్మద్ అజర్ అలీ (28) అనే ఇద్దరు చిరు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మగా వా రు వీటిని పొగరాయుళ్లకు అధిక ధరల కు అమ్మసాగారు. కాగా దీనికి పక్కా సమాచారం సేకరించిన దక్షిణ..తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నే తృత్వంలోని పోలీసు బృందం శుక్రవారం ఉదయం మొదట అజీముద్దీన్, అజర్ అలీ దుకాణాలపై దాడిచేయగా పెద్ద ఎత్తున నిషిద్ధ విదేశీ సిగరెట్లు దొరికాయి. వీరిని వి చారించగా రాజురాం కుమావత్ గురించి తెలిసింది.

# మహిళలకు భద్రత కల్పించని మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలి

## నిర్మలా సీతారామన్, స్మృతిఇరానీ ఎందుకు పెదవి విప్పరు?

## మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనలు తెలిపిన కాంగ్రెస్ మహిళా నేతలు



**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** మణిపూర్‌లో గిరిజన మహిళలకు భద్రత కల్పించని దేశప్రధాని నరేంద్రమోడి హోం మంత్రి అమిత్‌షా ఇద్దరు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామచేయాలని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు డిమాండ్‌చేశారు. జాతీయ మహిళా కాంగ్రెస్ పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు ముదిరాజ్ జెఎన్‌టియు చౌరస్తా, మెట్టిగూడలో నిరసనలో పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశిపర్యటలపై ప్రధానమంత్రి హోం మంత్రి చూపుతున్న శ్రద్ద మహిళల రక్షణ విషయంలో చూపడం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏర్పాటై నాటి నుంచి మహిళలపై దాడులు పెరిగా యని అన్నారు. ఉత్తరప్రదేశ్ 'ఉన్నావ్' సంఘ టనలో అక్కడి బిజెపి ఎమ్మెల్యే రేప్ చేసి ఆమె తండ్రికూడా చంపి చివరకు ఆమెను కూడా చంపినారని అర్ధరాత్రి పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ఆమెకు దహనసంస్కారాలు చేశారని గుర్తు చేశారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల మహిళలపై దాడులు పెరిగాయని ఇవి అన్ని కూడా బిజెపి సంఘ్ పరివార్ అనుయాయులు చేసినవేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్మృతిఇరాని నిర్మాల సీతారామ్ వంటి కేంద్రమంత్రులు కూడా ఈ సంఘటనలో పెదవి విప్పడంలేదని వీరికి దళిత గిరిజన వెనుకబడిన మహిళలు అంటే లక్ష్యంలేదని దుయ్యబట్టారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అసలు శాంతి భద్రలు లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అక్కడ అరచేతిలో ప్రాణం పెట్టుకొని బ్రతుకుతున్నారని ఆమె చెప్పారు. మణిపూర్‌లో గిరిజన కుకి తెగను నిర్మూలించడానికి గుజరాత్ తరహాదాడులు పథకం ప్రకారం జరుగుతున్నాయని ఆమె చెప్పారు. బిజెపికి మహిళలు అంటే విలువలేదని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ సవరణ కూడా చేయడంలేదని ఆమె విమర్శలు చేశారు. మహిళా రెజలర్స్ లైంగిక వేధింపుల విషయంలో కూడా బిజెపి ప్రభుత్వం మౌనంగా వుందని కానీ వార మన్‌కీబాత్ వినడానికి నరేంద్రమోడికి సమయం దొరకడం లేదని ఆమె ఆరోపించారు.

# హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగించండి

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఎం కెసిఆర్‌కు లేఖ

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నుంచి హాయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగింపుకు చొరవతీసుకోవాలని తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావుకు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖరాశారు. హైదరాబాద్ నగరం హాయత్‌నగర్‌వైపు విస్తరిస్తున్నది. చాలా మంది హాయత్‌నగర్ నుంచి కష్టపడుతూ ఎల్బీ నగర్ వెళ్ళి మెట్రోను ఎక్కుతున్నారు, సాధారణ ప్రజలకు మరియు ఉద్యోగులకు ఇది చాలా అసౌకర్యంగా వుంది. ఈ లైన్ పొడిగించడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంకు ప్రతిపాదనలు వెంటనే పంపాలి. మెట్రో సౌకర్యం లేకపోవడంతో వాహానాల రద్దీపెరిగి ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.

పైగా హైదరాబాద్ లో రోడ్లుకూడా సరిగా లేవు అని ఆయన సలహాలు విమర్శలతో కూడిన లేఖను కెసిఆర్‌కు రాశారు. ఈ 65 జాతీయరహదారి మార్గంను కేంద్రప్రభుత్వం ఆరులైన రోడ్డుగా మార్చుతున్నది, ఇంకా రానున్నరోజులలో ట్రాఫిక్ పెరుగుతుంది. మెట్రో విస్తరణ చేస్తే సొంతవాహానాల వాడకం కూడా తగ్గుతుంది. మెట్రో విస్తరణ కోసం కేంద్ర గృహనిర్మాణ శాఖ పట్టణ వ్యవహారాల మంత్రి హార్దీష్‌కు గతంలో కూడా లేఖలు రాశాను. ఆ లేఖకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యుత్తర స్పందన కూడా మీకు పంపుతున్నాను. ఈ విషయంలో వీలైనంత తొందరగా స్పందించగలరు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

## టిపిసిసి ఆదివాసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వెంటనే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి గిరిజనులకు భరోసా కల్పించాలని తెలంగాణ పిసిసిసి ఆదివాసి గిరిజన విభాగం అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ గుజరాత్‌లో ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన తరహాలోనే మణిపూర్‌లో గిరిజనులను లక్ష్యంగా చేసుకొని దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. గత 75రోజులుగా హింస జరుగుతున్నా పౌరులు దినమొక గండంగా బతుకుతున్నా ఎందుకు మణిపూర్‌లో రాష్ట్రపతిపాలన పెట్టడంలేదని ఆయన ప్రశ్నించారు. మోడి మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ప్రధాని మోడీ కనీస ప్రయత్నం చేయడంలేదని ఆరోపించారు. గిరిజన జాతులను ఆదివాసి సంస్కృతిని లేకుండా చేయాలనే లక్ష్యంగా బిజెపి దాడులు చేయిస్తుందని ఆయన ఆరోపించారు. గిరిజన హక్కులనఉ కాలరాయడం కోసం కేంద్రప్రభుత్వం కుట్రచేస్తుందని అందులో భాగంగానే మహిళలు పిల్లలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మణిపూర్‌లో మహిళలపై దాడులు వందల సంఖ్యలో జరుగుతున్నాయని ముఖ్యమంత్రి బిరేన్‌సింగ్ నిర్లజ్జగా చెబుతున్నారని ఆయన అన్నారు. మణిపూర్ కుకీ జాతులపై దాడులు చేయడం వెనుక కుట్రకోణం వుందని ఆయన అభిప్రాయ పడ్డారు. బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ మణిపూర్‌లో మహిళలపై దాడులకు పాల్పడుతుందని దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి వీరి లక్ష్యం కాదని ఆయన అన్నారు. బ్రిటిష పాలకుల తరహాలో బిజెపి ప్రభుత్వం గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటుందని భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పోడెం వీరయ్య విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడూ జరగనీ రీతిలో మణిపూర్‌లో మహిళలను వివస్త్రం చేసి వూరేగించి అత్యాచారం చేయడం జరిగిందని ఆవేదన చెందారు. బ్రిటీష కాలంలోజరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

# సహాయక చర్యల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనండి

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త :** వరదల సమయంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సహాయక చర్యలలో పాల్గొనాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయని ఈ సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అండగా నిలువాలని ఆయన కోరారు. ప్రజల వరద కష్టాలను పాలుపంచుకొని వారికి స్వాంతన కలిగించాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగాహైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగాలోతట్టు ప్రాంతాలు జలమయం అయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలోకి నీరు చేరి వరద ముంపుకు గురై కనీస అవసరాలు తీర్చుకోలేని స్థాయిలో ప్రజలు ఉన్నారని ఆయనతెలిపారు. పసిపిల్లకు పాలు ఆయారం ఇవ్వలేని దుర్భల పరిస్థితులు తెలంగాణలో వరదల వల్ల తలెత్తినదని కాంగ్రెస్ కార్యకర్తలు వెంటనే స్పందించి వారి ఆదుకోవాలని ఆయన కోరారు.

# కారుణ్య నియామకాల భర్తీ

## 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టుల అప్‌గ్రేడ్

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని కారుణ్య నియామకాల భర్తీ కోసం రాష్ట్ర సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందు కోసం వివిధ శాఖల్లో 1,266 ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు విడుదల చేశారు. విధుల్లో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 1,266 దరఖాస్తులు వచ్చినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రస్తుం ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను సూపర్ న్యూమరరీ కింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. జిల్లాలో ఎన్ని పోస్టులను భరీత చేయాలన్న వివనాలను ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ పోస్టులను భర్తీ చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించింది. కాగా రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 117 పోస్టులు ఉండగా, అత్యంత తక్కువగా భూపాలపల్లి జిల్లాలో కేవలం 5 పోస్టులు ఉన్నాయి.

6వ పేజీ తరువాయి

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 144 | 3 | గ్రామ కంఠం | 1-99 | 116 | పచ్చిక వెంకన్న బాబు తండ్రి సీతారామయ్య | తాటాకుల ఇల్లు | బొల్లి నాగేశ్వర రావు | ఖాళీ స్థలం | పచ్చిక పంచాయతి కార్యాలయము | పచ్చిక వెంకన్న బాబు | -- |
| 145 | 3 | గ్రామ కంఠం | 1-95 | 113 | గొరరపు వెంకట రమణ భర్త మల్లేశ్వర రావు (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీ స్థలం | పచ్చిక వెంకన్న బాబు | పచ్చిక అశ్వని | .. |
| 146 | 3 | గ్రామ కంఠం | -- | 112 | గొరరపు అశ్వని భర్త సుధాకర్ | తాటాకుల ఇల్లు | పచ్చిక బంగారమ్మ | ఖాళీ స్థలం | గొరరపు వెంకట రమణ | ఖాళీ స్థలం | -- |
| 147 | 3 | గ్రామ కంఠం | 1-78/1 | 111 | బడిస ముత్తమ్మ భర్త దేశయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గొరరపు అశ్వని | ఖాళీ స్థలం | గొరరపు వెంకట రమణ | ఖాళీ స్థలం | -- |
| 148 | 3 | గ్రామ కంఠం | 1-97 | 115 | బొల్లి శ్రీనివాస్ తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | పచ్చిక పంచాయతి కార్యాలయము | ఖాళీ స్థలం | బొల్లి నాగేశ్వర రావు | జామ 2 |
| 149 | 3 | గ్రామ కంఠం | 1-104 | 117 | బొల్లి నాగేశ్వర రావు తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | పచ్చిక వెంకన్న బాబు | బొల్లి శ్రీనివాస్ | దారి | జామ 1 |
| 150 | 3 | గ్రామ కంఠం | 1-93 | 118 | పచ్చిక బంగారమ్మ భర్త లాలయ్య (లేటు ) | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | పచ్చిక సాయిబాబు | బొల్లి మణమ్మ | ఖాళీ స్థలం | -- |
| 151 | 3 | గ్రామ కంఠం | 1-94 | 119 | పచ్చిక సాయిబాబు తండ్రి లాలయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పచ్చిక బంగారమ్మ | గొరరపు అశ్వని | బొల్లి మణమ్మ | ఖాళీ స్థలం | .. |
| 152 | 3 | గ్రామ కంఠం | 1-103 | 114 | బొల్లి మణమ్మ భర్త వెంకయ్య (లేటు ) | తాటాకుల ఇల్లు | ఖాళీ స్థలం | గొరరపు అశ్వని | దారి | పచ్చిక బంగారమ్మ | -- |
| 153 | 3 | గ్రామ కంఠం | 1-87 | 120 | ముక్కెర శ్రీను తండ్రి సత్యం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 2 |
| 154 | 3 | గ్రామ కంఠం | 1-96 | 121 | బొల్లి వరలక్ష్మి భర్త నరసింహారావు (లేటు ) | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బట్టి దేవి | ముక్కెర శ్రీను | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 2 |
| 155 | 3 | గ్రామ కంఠం | 1-100 | 122 | బట్టి దేవి భర్త రాము (లేటు ) | సిమెంటు రేకుల ఇల్లు తాటాకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి దుర్గాప్రసాద్ | బొల్లి వరలక్ష్మి | ఖాళీ స్థలం | CC రోడ్ | జామ 1 |
| 156 | 23 | గ్రామ కంఠం | 1-101 | 123 | బొల్లి దుర్గాప్రసాద్ తండ్రి కోటేశ్వర రావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | బట్టి దేవి | బొల్లి సోమేశ్వర రావు | CC రోడ్ | జామ 1 |
| 157 | 23 | గ్రామ కంఠం | 1-102 | 124 | బొల్లి సోమేశ్వర రావు తండ్రి కోటేశ్వర రావు | తాటాకుల ఇల్లు | CC రోడ్ | బట్టి దేవి | ఖాళీ స్థలం | బొల్లి దుర్గాప్రసాద్ | నేరేడు చెట్టు - 1, తాటి చెట్టు - 2 , జామ 1 |
| 158 | 23 | గ్రామ కంఠం | 1-105 | 125 | సాయిలి రాజేష్ తండ్రి సుబ్రహ్మణ్యం | సిమెంటు రేకుల గోడౌన్ | దారి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | -- |
| 159 | 23 | గ్రామ కంఠం | 1-92 | 126 | బొల్లి మంగమ్మ భర్త కోటేశ్వర రావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి సత్తెమ్మ | ఖాళీ స్థలం | CC రోడ్ | మేడి రాజేశ్వరి | జామ 1 |
| 160 | 23 | గ్రామ కంఠం | 1-89 | 127 | జలమంతుల శ్రీను తండ్రి వీరయ్య | తాటాకుల ఇల్లు | బొల్లి వెంకటేశ్వర్లు | పిట్ల కృష్ణార్జున రావు | జలమంతుల పద్మావతి | CC రోడ్ | -- |
| 161 | 23 | గ్రామ కంఠం | 1-91 | 128 | బొల్లి సత్తెమ్మ భర్త ఆంజనేయులు | తాటాకుల ఇల్లు | దారి | బొల్లి మంగమ్మ | CC రోడ్ | పిట్ల కృష్ణార్జున రావు | -- |
| 162 | 23 | గ్రామ కంఠం | 1-90 | 129 | పిట్ల కృష్ణార్జున రావు తండ్రి వెంకట అప్పయ్య | తాటాకుల ఇల్లు | జలమంతుల పద్మావతి | ఖాళీ స్థలం | బొల్లి సత్తెమ్మ | ఖాళీ స్థలం | తాటి చెట్టు - 1 |
| 163 | 23 | గ్రామ కంఠం | 1-88 | 130 | జలమంతుల పద్మావతి భర్త వీరయ్య | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొల్లి వెంకటేశ్వర్లు | పిట్ల కృష్ణార్జున రావు | జలమంతుల శ్రీను | మేడి బంగారమ్మ | .. |
| 164 | 23 | గ్రామ కంఠం | 1-86 | 131 | బొల్లి వెంకటేశ్వర రావు బొల్లి హరినాధ్ తండ్రి సత్యం (లేటు ) | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | జలమంతుల పద్మావతి | CC రోడ్ | మేడి బంగారమ్మ | .. |
| 165 | 23 | గ్రామ కంఠం | 8-85 | 132 | బొల్లి వెంకటేశ్వర్లు తండ్రి రాంబాబు | తాటాకుల ఇల్లు తాటాకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | జలమంతుల పద్మావతి | బొల్లి హరినాధ్ | మేడి బంగారమ్మ | జామ 1 |
| 166 | 23 | గ్రామ కంఠం | 8-84 | 133 | మేడి బంగారమ్మ భర్త భద్రం | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | మేడి వెంకన్న | బొల్లి వెంకటేశ్వర్లు | చిలకల సత్యనారాయణ | తాటి చెట్టు - 1 |
| 167 | 23 | గ్రామ కంఠం | 1-81 | 134 | బొల్లి భాస్కర్ రావు తండ్రి లాలయ్య | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | CC రోడ్ | మేడి వెంకన్న | పిట్ల కృష్ణార్జున రావు | ఖాళీ స్థలం | చింత చెట్టు -1, తాటి చెట్టు - 1 |
| 168 | 23 | గ్రామ కంఠం | 1-82 | 135 | మేడి వెంకన్న తండ్రి అప్పారావు | తాటాకుల ఇల్లు సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేడి బంగారమ్మ | మేడి రాజేశ్వరి | బొల్లి మంగమ్మ | ఖాళీ స్థలం | తాటి చెట్టు - 4 |
| 169 | 23 | గ్రామ కంఠం | 1-80 | 136 | చిలకల సత్యనారాయణ తండ్రి రామదాసు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ సిమెంటు రేకుల 1 గది ప్రహరీగోడ | CC రోడ్ | ఖాళీ స్థలం | మేడి బంగారమ్మ | నూజివీటి నారాయణమ్మ | జామ 1 |
| 170 | 23 | గ్రామ కంఠం | 1-79 | 137 | నూజివీటి నారాయణమ్మ భర్త అప్పారావు | సిమెంటు రేకుల ఇల్లు సిమెంటు రేకుల షెడ్ సిమెంటు రేకుల బాత్‌రూమ్ ప్రహరీగోడ | CC రోడ్ | ఖాళీ స్థలం | బొల్లి లక్ష్మి | చిలకల సత్యనారాయణ | చింత చెట్టు - 1, |
| 171 | 23 | గ్రామ కంఠం | 1-79/1 | | నూజివీటి వెంకన్న తండ్రి అప్పారావు | | | | | | |
| 172 | 23 | గ్రామ కంఠం | 1-83 | 138 | మేడి రాజేశ్వరి భర్త అప్పారావు | తాటాకుల ఇల్లు | మేడి వెంకన్న | ఖాళీ స్థలం | బొల్లి మంగమ్మ | ఖాళీ స్థలం | -- |
| 173 | 23 | గ్రామ కంఠం | 1-98 | 139 | బొల్లి లక్ష్మి భర్త ఆదినారాయణ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | నూజివీటి వెంకన్న | -- |

పైన తెలిపిన రూఢీ ప్రకటన నిమిత్తం వచ్చిన అభ్యంతరములు అన్నియూ పరిశీలించిన పిదప 2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం 30/2013 ప్రకారం బొజ్జరాయగూడెం గ్రామములో నిర్వాసిత కుటుంబముల వారికి పునరావాసం నిమిత్తం యీ క్రింది తెలిపిన గ్రామము నందు భూమి సేకరించుట జరిగియున్నది.

బొగ్గుగనులు, ఇనుప రాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయివలెను.

పునరావాస మరియు పునఃస్థాపన ప్రతిపాదన ఉత్తర్వులు దీనికి జతపరచడమైనది. ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం జులై 22 2023


# వెంకన్న ఆలయ అర్చకుల వసతి గృహాలకు విరాళాలు



**అమలాపురం, జులై 21, (ప్రభాతవార్త):** అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మాణం తలపెట్టిన అర్చకుల వసతి గృహాలకు స్థానిక కూచిమంచి అగ్రహారం ప్రాంతానికి చెందిన ఒక అజ్ఞాత భక్తురాలు లక్ష రూపాయల విరాళాన్ని ఇచ్చారు. అలాగే పట్టణానికి చెందిన నందిపాటి శ్రీనివాస రత్నకుమార్, అనంత వీర నాగలక్ష్మి రూ. 51,116లు విరాళాన్ని ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కొరికలు తీర్చే దేవుడిగా పేరు ప్రఖ్యాతలు పొందిన వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకుల వసతి గృహాల నిర్మాణానికి తనవంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దూడల ఫణి, ధర్మకర్తల మండలి సభ్యులు యెండూరి రాఘవ నాగేశ్వరరావు, నడింపల్లి వర్మ, ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో నాడు-నేడు పనుల ప్రగతిపై సిఎస్ సమీక్ష : కలెక్టర్ డా కే. మాధవీలత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 21, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులను ప్రణాళిక మేరకు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావలసి ఉందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పష్టం చేసినట్లు జిల్లా కలెక్టర్ కె మాధవిలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ నుండి క్యాంపు కార్యాలయం నుండి పంచాయతీ రాజ్, పాఠశాలలో నాడు నేడు పనులపై డివిజన్, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె. మాధవీలత మాట్లాడుతూ, ఫేజ్-1 కింద చేపట్టిన పనులను పర్యవేక్షణ చేస్తూ, రెండో దశ నాడు నేడు పనులకు చెంది 654 పాఠశాలలో రూ. 49.52 కోట్లతో చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటికే నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. 2293 పనులకు సంబంధించిన పనుల్లో 95 శాతం పనులు పురోగతిలో ఉన్నా వాటికి చెందిన పనుల బిల్లులు అప్లోడ్ చేయడం వల్ల నిధుల విడుదల చెయ్యడం జరుగుతుందన్నారు. అనంతరం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ భవనాలు 141 పనులకు గాను 71 పూర్తి చేయాల్సి ఉండగా 27 మేర, ఆర్బికేలకు చెంది 69 కి గాను 21 పూర్తి చేశారని, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్ 22 పనులకు 11 మాత్రమే పూర్తి చేశారని అన్నారు. లక్ష్యాలను సాధించడంలో జాప్యంపై వివరణ కోరారు. వర్షాకాలం నేపథ్యంలో పరిస్థితికు అనుగుణంగా పనులను చేపట్టి ఎప్పటికపుడు పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మాధవీలత స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో డిఈఓ ఎస్. అబ్రహం, ఎస్ఈ పిఆర్ ఎ బి వి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి.బాలశంకర రావులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం ద్వారా రూ. 6.67 కోట్ల లబ్ధి

## - పథకాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి : కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 21, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం అయిదో విడత 2023-24లో 2,778 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 6.67 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. అర్హత ఉన్న, సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ. 24 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించే అయిదో విడత కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా వెంకటగిరిలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వైఎస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమం కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కృతికా శుక్లా, జెడ్పీ వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు, జిల్లా చేనేత, జౌళి అధికారి కె.పెద్దిరాజు తదితరులు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులతో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సహాయాన్ని జమచేసిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు మెగా చెక్ అందజేశారు. నాణ్యమైన చేనేత వస్త్రాలతో జిల్లాకు మంచి గుర్తింపు కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ చేనేతపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం పథకాన్ని 2019-20 నుంచి అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా డీబీటీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో ఏడాదికి రూ. 24 వేలు చొప్పున జమ చేస్తోందని.. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేనేతకు అవసరమైన పెట్టుబడి కోసం అదే విధంగా మగ్గాలకు ఆధునిక పరికరాలను అనుసంధానం చేసి, సరికొత్త డిజైన్లతో వస్త్రాలు నేసేందుకు ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో ఉప్పాడ, తాటిపర్తి, పెద్దాపురంలో నాణ్యమైన చేనేత చీరలు తయారవుతున్నాయని.. చేనేత నాణ్యత విషయంలో జిల్లా నేతన్నలకు మంచి పేరుందన్నారు. ఉప్పాడ జాంధానీ వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడక్ట్‌గా రిజిస్టర్ అయినట్లు తెలిపారు. శిక్షణ, డిజైనింగ్, మార్కెటింగ్ తదితరాల్లో చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లాలో మూడు చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచి డిజైన్లతో చేనేత వస్త్రాలు రూపుదిద్దుకునేలా చేనేత కార్మికుల్లో పోటీతత్వాన్ని కూడా ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ కృతికా శుక్లా.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తిలకించారు. కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎం.వీర్రాజు, టి.సత్యనారాయణ, ఐ.మల్లేశ్, పి.సత్యనారాయణ, చక్రధర్ తదితరులతో పాటు జిల్లా చేనేత జౌళి శాఖ సిబ్బంది డి.రాంబాబు, కె.గంగరాజు, కె.చేతన్, వివిధ మండలాలకు చెందిన చేనేత కార్మికులు హాజరయ్యారు.

# తూరంగి గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపు : పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు



**కాకినాడ రూరల్, జూలై 21 (ప్రభాతవార్త):** రూరల్ మండలం తూరంగి గ్రామంలో మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష శిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కురసాల అన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. సచివాలయ వ్యవస్థలో వాలంటీర్లే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే రథసారధులని అన్నారు. అనంతరం గ్రామ వైసిపి నాయకులు, గోల్డ్ ,డైమండ్ వర్థక సంఘం అధ్యక్షులు అనిశెట్టి రామకృష్ణ ఆర్థిక సాయంతో ఇటీవల వైరస్ వ్యాధితో చనిపోయిన పందులను ప్రజల అనారోగ్యాలు బారిన పడకుండా పారిశుధ్య కార్మికులు చేసిన సేవలను గుర్తించి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనిశెట్టి సేవలను ఎమ్మెల్యే కన్నబాబు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కర్రే స్వప్న, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, తురంగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి బాబులు, గ్రామపంచాయతీ ఇన్చార్జి సెక్రటరీ పి. పాండురంగారావు, గ్రామ వైసిపి నాయకులు దాట్ల సరబాబు, జగడం, శ్రీహరి దుగ్గన దొరబాబు, ఆశీర్వాదం, వాసంశెట్టి త్రిమూర్తులు, గరికిన అప్పన్న, వాలంటీర్లు గృహసారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకులకు పట్టని సమస్యలు - దాతలకు దక్కని మద్దతు



**తాళ్ళపూడి, జులై 21, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన తాళ్ళపూడిలో సమస్యలను అధికారులు, పాలకులు పట్టించుకోని కారణంగా ప్రజలే ముందుకు వచ్చి అత్యవసర పనులు స్వంతంగా చేపట్టే పరిస్థితి నెలకొంది. పారిశుధ్యం, మురుగునీరు పారుదల, మెయిన్ రోడ్‌లో నీరు పారుదల వంటి అనేక సమస్యలతో ప్రజలు సతమవుతున్నారు. అధికారులు పట్టించుకోరు, పాలకులు అసలే పట్టించుకోని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఆర్ అండ్ బి గోతులు వంటి అత్యవసర పనులు చేద్దామని దాతలు ముందుకు వచ్చారు. గత కొన్ని రోజులుగా మెయిన్ రోడ్‌లో గడియారం సెంటర్ వద్ద రోడ్ గోతులు పడి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పారిశ్రామిక వేత్త స్వంత డబ్బు ఖర్చుతో వైకాపా నాయకులు బంద్రెడ్డి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో గోతులు పూడ్చారు. తీరా గోతులు పూడ్చారు కానీ వర్షం నీరు వెళ్లే పరిస్థితి లేక కొత్త ఇబ్బంది ఎదురైంది. వేరొక ప్రాంతంలో నీరు చేరటంతో, కచ్చా డ్రైన్ పూర్వకాలం డ్రైన్ పూడిక తీయాల్సి వచ్చింది. పూర్వకాలం డ్రైన్ తవ్వబోతుంటే ఆ ప్రాంత ప్రజలు అభ్యంతరం పెట్టారు. కచ్చా డ్రైన్ మాత్రం తీసి వైకాపా నాయకుడు వెంకటేశ్వరరావు వూపిరి పీల్చుకున్నారు. ఆర్ అండ్ బి స్థలాల్లోను, పంచాయతీ స్థలల్లోనూ ప్రజలు పనులు చేస్తుంటే, పంచాయతీ అధికారులు కానీ సర్పంచ్ వంటి పాలకులు ఇక్కడ కాన రాకపోవటం విశేషం. దాతలు ముందుకు వచ్చినా పాలకులు సహకారం కానీ అధికారులు సహకారం కానీ లేక పోవడం దౌర్భాగ్యం. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు కూడా పాలకులకు పట్టని విధంగానే మిగిలిపోయాయి.

# సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన : రవాణా శాఖ మంత్రి విశ్వరూప్

**అమలాపురం రూరల్, జూలై 21, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామంలో రూ 50 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి విశ్వరూప్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతోనే పారదర్శక పాలన (మిగతా 7వ పేజీలో)

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ గణేష్ కుమార్



**గండేపల్లి, జులై 21, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సుబ్బయమ్మపేటలో ఎస్ఐ వై గణేష్ కుమార్ వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్నా ఆర్టిఫిషయాల్ ఇంటిలిజెన్స్ మోసాల పట్ల, సైబర్ మోసాల పట్ల లోన్ యాప్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు చెప్పే మాయమాటలు నమ్మకూడదని, ఎవరైనా బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని అప్డేట్ కోసం ఓటిపి అడిగితే వారి మాటలు నమ్మి ఓటిపి చెప్పకూడదని, రాబోయే ఎలక్షన్ దృష్ట్యా ప్రజలు ఏ విధమైన గొడవలు పడకూడదని దొంగతనాలు జరగకుండా ఏ విధంగా జాగ్రత్త పడాలో ప్రజలకు వీడియోలు రూపంలో ప్రొజెక్ట్ ద్వారా చూపించి జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బర శివ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన ఇన్చార్జ్‌తో సరికొత్త ఉత్సాహం

## - సోషల్ మీడియా వేధికగా సైనికులు హర్షం - క్యాడర్ అంతా ఏకతాటి పైకి వస్తుందా..? - కలిసి పనిచేస్తే గెలుపు తథ్యం అంటున్న విశ్లేషకులు



**కాకినాడ / పిఠాపురం, జులై 21, (ప్రభాతవార్త):** ఎన్నికలంటే ప్రత్యేక తీర్పునిచ్చే పిఠాపురం నియోజకవర్గం, రాష్ట్రం మొత్తం ఒక వైపు ఉంటే మరో వైపు ఫలితాన్ని చూపించే పిఠాపురం ప్రజల నాడి పట్టుకోవటం చాలా కష్టతరం.దాదాపు నాలుగు సార్వత్రిక ఎన్నికల ఫలితాలను చూస్తే రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఎవరికైనా పిఠాపురం రాజకీయాలు అర్థం అవుతాయి.నియోజకవర్గం మొత్తం అత్యధిక శాతం కాపు సామాజిక వర్గం ఉన్న ఇక్కడ అభ్యర్థులను బట్టి ఓట్లు వేస్తారనేది కాదనలేని సత్యం సాధారణంగా ఇక్కడ మెగా అభిమానులు ఉండటం, జనసేన పార్టీకు సైతం స్వచ్ఛంధ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నమాట వాస్తవం చిరంజీవి ప్రజా రాజ్యం పార్టీ స్థాపించి నప్పుడు ఇక్కడ నాన్ లోకల్ అయినా వంగా గీత విజయం సాధించటం మెగా కుటుంబానికి పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న అభిమానం తేటతెల్లం అవుతుంది. తరువాత కాలంలో పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీకు సైతం ఇక్కడ యువత విపరీతమైన అభిమానం చూపించటం, మహిళలు సైతం పెద్ద ఎత్తున రావటం 2019 లో జనసేన పార్టీ విజయం సాధించే సీట్లలో మొట్టమొదటి సీటు పిఠాపురం అని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ కూడా సాగింది. అయితే గత ఎన్నికల్లో ఎలక్షన్స్ కు దగ్గర చేసి నాన్ లోకల్ అయిన కాకినాడ కు చెందిన మాకినీడి శేషుకుమారికి సీటు ఇచ్చారు. సమయం తక్కువ ఉండటం లోకల్ నాయకులను సమన్వయం చేసుకోవటంలో, వారు కలిసి రాకపోవటంతో శేషు కుమారి విఫలం అయ్యారు. అయినా దాదాపు ముప్పై వేల ఓట్లు సాధించారు. ఎన్నికల అనంతరం తమ ఇన్చార్జ్‌ను మార్చమని నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, సైనికులు పదే పదే ఆదిష్టానానికి పిర్యాదులు చేసేవారు..గత నెలలో జరిగిన వారాహి యాత్రలో ఇన్చార్జ్ ను మార్చాలని పవన్‌కు నేరుగా అధిక సంఖ్యలో సైనికులు సైతం పిర్యాధులు చేసారు. (మిగతా 6వ పేజీలో)

# వైసీపీ పాలన పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు



**కొత్తపేట, జులై 21, (ప్రభాతవార్త):** గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట గ్రామంలోని 3వ సచివాలయం పరిధిలో శుక్రవారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సలాది స్వామినాయుడు వంతెన, చినగూళ్ళ పాలెం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి అర్హత ఉన్న ప్రజలకు పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే గత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి ఉన్న తేడాలను వివరించి, మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ నియోజకవర్గంలో ప్రజలకు ఖచ్చితంగా చేరినందునే ఇంత ధైర్యంగా తిరగగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గాన గంగాధరరావు అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్ మండల వైసీపీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు ఎంపీడీవో ఉమహేశ్వర రావు గ్రామ కార్యదర్శి వేగుళ్ల వెంకట్రామన్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్.. ఉచిత శిక్షణకు దరఖాస్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 21, (ప్రభాతవార్త):** తూర్పు గోదావరి జిల్లా నందు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు రెసిడెన్షియల్ ఉచిత కోచింగ్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారిత అధికారి ఎం. సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కోచింగ్ కోసం నిరుద్యోగులకు ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని, ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన అనంతరం సివిల్ సర్వీసెస్ నకు విశాఖపట్నంలోను, గ్రూప్-1సర్వీసెస్, విజయవాలోను, గ్రూప్-2 సర్వీసెస్కు తిరుపతిలో ఉచిత శిక్షణ ఉంటుందని తెలియ చేసినారు. ఆగస్టు 5వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థి వార్షిక కుటుంబ ఆదాయం రూ.6 లక్షలకు మించకుండా ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ http://apstdc.apcfss.in వెబ్ సైట్ను సందర్శించ వచ్చిందని ఆయన ప్రకటనలో తెలిపారు.

## శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీ ఆదాయం రూ. 28,14,162 లు



**మామిడికుదురు, జులై 21, (ప్రభాతవార్త):** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. 57 రోజులకు గాను రూ.28 లక్షల 14వేల162 లు వచ్చిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారిణి జి.మాధవి తెలిపారు. దీనితోపాటు బంగారం 12 గ్రాముల 800 మిల్లీ గ్రాములు,వెండి 126 గ్రాముల 500 మిల్లీ గ్రాములు సమకూరినట్టు ఎ.సి. తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమంలో అమలాపురం తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు, ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, బత్తుల విజయ గంగారత్నం, గూటం శ్రీను, కొమ్ముల సూరిబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేను పరిశీలించిన తహసీల్దారు



**రౌతులపూడి, జూలై 21 (ప్రభాతవార్త ):** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇంటింటి ఓటర్ల సర్వేను బూత్ లెవెల్ అధికారులు ప్రారంభించారు. బలరామపురంలో ఈ సర్వేను తాసిల్దార్ జి భీమారావు, డిప్యూటీ తాసిల్దార్ పివి సత్యనారాయణ పరిశీలించారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు ఈ నెల 21 నుండి ఆగస్టు 20 వరకు సర్వే జరుగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్ గా నమోదు చేసుకోవాలన్నారు. ఒకే ఇంట్లో డబల్ ఎంట్రీ ఓట్లు, మరణించిన వ్యక్తులు ఉంటే తొలగిస్తారన్నారు. సర్వేపై పలు సూచనలను బి ఎల్ ఓకు తెలిపారు. ఈయన వెంట వీఆర్వో కే గోవింద్ కుమార్ పాల్గొన్నారు.

## శిశువు విక్రయాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు



**జగ్గంపేట, జులై 21, (ప్రభాతవార్త):** నెలల పసిగుడ్డుని పెంచలేక వేరొకరికి విక్రయిస్తుండగా ఐసిడిఎస్ అధికారులు, వైద్య సిబ్బంది శుక్రవారం అడ్డుకున్నారు. ఈ సంఘటన జగ్గంపేట రత్నం పేటలో చోటు చేసుకుంది. రత్నం పేటకు చెందిన బుద్దాల సుబ్బలక్ష్మి మతిస్థిమితం లేక మానసిక రుగ్మత కలిగిన అమ్మాయికి వివాహం చేశారు. ఆడపిల్ల పుట్టిన తదుపరి బిడ్డతో తల్లి అత్తవారిల్లు నంద్యాల నుండి తిరిగి జగ్గంపేట పసికందును తీసుకుని వచ్చేసింది. జగ్గంపేటలో తల్లితో కలిసి ఉంటున్న ఆమె నెలల పసికందును పెంచలేక అమ్ముతుండగా అంగన్వాడీ సిబ్బంది అడ్డుకున్నారు. విషయాన్ని జగ్గంపేటలోని సిడిపిఓ అధికారిణి పూర్ణిమకు తెలియజేశారు. కాకినాడ బాలల సంరక్షణ కేంద్రమదికారులతో కలిసి పసికందును సంరక్షణ కేంద్రానికి, తల్లి సుబ్బలక్ష్మిని వైద్య చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిణి పూర్ణిమ, బాలల సంరక్షణ కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ బండారు రాజా, జెడ్పీటీసీ బిందుమాధవి రఘురాం, 3వ వార్డ్ మెంబర్ కిల్లి రమాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల ఉజ్వల భవిష్యత్ జగనన్నతోనే సాధ్యం : ఒమ్మి రఘురామ్




**జగ్గంపేట, జులై 21, (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదలను ఆదుకోవడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ పేద ప్రజల ఉజ్వల భవిష్యత్ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. శుక్రవారం జగ్గంపేట మండలం రామవరం గ్రామ సచివాలయం 2 లో జగ్గంపేట ఎంపీడీఓ వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జగన్ సురక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారని, దీని మీద అందరికీ అవగాహన కల్పించి ప్రజా సమస్యలు జగనన్నకు చెబుదాం 1902 లో నమోదు చేయించాలని కోరారు. వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి, సురక్షా లక్ష్యం తెలియజేసి ఈ కార్యక్రమం ఏర్పడిన లక్ష్యం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురికి వివిధ రకాల సేవలకు చెందిన ధ్రువపత్రాలు ఉచితంగా పంపిణీ చేశారు. జగనన్న ఇచ్చిన హామీలలో 97.5% హామీలు నెరవేర్చారని, పేదల ఆత్మ గౌరవం కాపాడిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామస్థులు, వై యస్ ఆర్ సీ పీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ఒంటిపల్లి రామన్న దొర, మండల సేవాదళ్ అధ్యక్షులు కిలపర్తి వీరబాబు, నీలపల్లి అప్పారావు, పచ్చిపులుసు వీరబాబు,ధనకొండ నాగేశ్వరరావు, దత్తి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇన్చార్జితో సరికొత్త ఉత్సాహం

(5వ పేజీ తరువాయి)

పిఠాపురం నియోజక వర్గం నుండి రాష్ట్ర స్థాయి మహిళా విభాగంలో ఇద్దరు మహిళలకు రాష్ట్ర స్థాయి పదవుల్లో ఇప్పటికే పార్టీ అవకాశం కల్పించింది. వారాహి యాత్ర పిఠాపురం ముగిసిన తరువాత ఇన్చార్జ్ను మారు స్తారనే ఊహాగానాలు వచ్చాయి.అయితే స్థానికులలో ఎవరికో ఒకరికి అవకాశం కల్గుతుందని చాలా మంది నాయకులు భావించారు. కాని అనూహ్యంగా ప్రముఖ వ్యాపారవేత్త, తూర్పుగోదావరి కడియానికి చెందిన టీ టైమ్ అధినేత తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ను పిఠాపురం నియోజక వర్గ జనసేన ఇన్చార్జ్గా నియమిస్తూ జనసేన పార్టీ ప్రకటించింది. దీంతో ఇక్కడ తమకే ఇన్చార్జ్ వరిస్థుందని భావించిన చాలా మంది నాయకుల గొంతులో యలక్కాయి చిక్కుకున్నట్లెయ్యింది. అయితే ఉదయ్ నియమాక పట్ల నాయకుల్లో అభిప్రాయ బేధాలు ఉన్నా జనసైనికుల్లో మత్రం ఉత్సాహం రెట్టింపు అయ్యింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు అత్యంత సన్నిహితైన ఉదయ్ ఇన్చార్జ్ పదవి ఖచ్చితంగా సమర్ధవంతంగా పని చేస్తారని ఇక్కడ సైనికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో, గ్రామాలలో పెద్ద ఎత్తున ఫ్లెక్సిలు పెట్టి ఉదయ్కు అనుకూలం ప్రచారం సైతం ఇక్కడ సైనికులు చేస్తున్నారు. ఇప్పటి వరకు పవన్ కల్యాణ్ ఇక్కడ నుంచి పోటి చేస్తారనే ప్రచారం చాలా ముమ్మరంగా జరిగింది. అందుకే ఇన్చార్జ్ విషయంలో ఎటువంటి నిర్ణయం ప్రకటించటం లేదని రూమర్లు సైతం వచ్చాయి. కాగా ఉదయ్ శ్రీనివాస్ను ఇన్చార్జ్గా నియమించటంతో ఇప్పటివరకు ఉన్న గందరగోళం కూడా సమసిపోయిందని సీనియర్ జనసేన నాయకులు అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఒకవేళ పిఠాపురం నుండి పవన్ పోటి చేస్తే ఉదయ్ను కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా పంపుతారని లేని పక్షంలో పొత్తులో బాగంగా తెలుగు దేశానికి కేటాయించినా ఉదయ్ నుండి వ్యతిరేకత రాదనే ధీమాతోనే నాన్ లోకల్ అయినా ఉదయ్కు ఇన్చార్జ్ ఇచ్చారని కొంతమంది భావిస్తున్నారు..

**గ్రూపు రాజకీయాలు కట్టడి చేస్తారా.....**

గత సార్వత్రిక ఎన్నికల అనంతరం పిఠాపురం జనసేన పార్టీలో గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరించేవారు.

ఈ గ్రూపులకు కేవలం ఎన్నికల ముందు మాత్రమే కనబడే సీజనల్ రాజకీయ నాయకులు వారికి అవకాశంగా మార్చు కుని తమ మార్కు ఉండేలా చూసుకుని గ్రూపుల వారి రాజకీయాలు చేసేవారు..వీరి ఎత్తుగడలకు బిన్నంగా స్థానిక నాయకులెవరికి ఇన్చార్జ్ ఇవ్వకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి ఇన్చార్జ్ ఇవ్వటంపై గ్రూపులు నడిపే వారికి ఇబ్బందిగా ఉన్నా నిజమైన జనసైనికులు మాత్రం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఇన్చార్జ్ గ్రూపులన్ని ఏకం చేసి ఒక తాటిపైకి తీసుకువస్తే జనసేన పార్టీ మరింత పుంజుకుంటుందని జనసైనికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరలోనే కార్యచరణ..**

జనసేన పిఠాపురం ఇన్చార్జ్గా నియమితులైన ఉదయ్ శ్రీనివాస్ ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు.ఇప్పటికే పార్టీలో కొనసాగున్న నాయకులతో మంతనాలు చేస్తున్నారని సమాచారం, నియోజక వర్గ కేంద్రమైన పిఠాపురం పట్టణం పార్టీ కార్యాలయం సైతం ఏర్పాటు చేసి నిత్యం జనసేన కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండటానికి ప్రణాళిక రూపొందించినట్టు వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా మంచి సైన్యం కల్గిన జనసేన పార్టీ ఉదయ్ రాకతో మరింత పుంజుకుని రానున్న ఎన్నికల్లో విజయం సునాయాసనంగా పొందుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## జనసేన పార్టీ "మహా పాదయాత్ర"

**దేవరపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** మండలంలోని త్యాజంపూడి నుండి యాదవోలు వరకు అధ్వానంగా ఉన్న రాష్ట్ర స్థాయి రహదారిని వెంటనే నిర్మించాలని జనసేనపార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరపల్లిలో మహా పాదయాత్ర గోడపత్రికను జనసేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న నిడదవోలు నుండి జంగారెడ్డిగూడెం కలయికలో ఉన్న రహదారి సుమారు 20 కిలోమీటర్ల మేర గత నాలుగు సంవత్సరాల నుంచి అద్వాన స్థితిలో ఉందని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజల కోరిక మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో "మహా పాదయాత్ర" చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి గంగరాజు, త్యాజంపూడి



ఎంపీటీసీ కాళ్ళ వెంకటరత్నం, కృష్ణంపాలెం గ్రామ సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్, జనసేన పార్టీ దేవరపల్లి మండల అధ్యక్షుడు కాట్నం గణేష్, వీర మహిళలు మాధవి, సీతారత్నం, దవల శ్రీను, అంజి, అయ్యప్ప, బుల్లి రాజు, కాశి, రవి, రత్నం, శ్రీను, రాజు, శ్రీనివాస్, మధు, జెకె, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమం




**ప్రత్తిపాడు, జులై 21, (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటింటికి వాలంటరీ వ్యవస్థ ద్వారా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నాము అంటే ఒక్క జగనన్న సురక్ష పథకం ద్వారానని ప్రత్తిపాడు తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం ఏలూరు-1, సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సరికొత్త విధానంలో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం అద్భుతమని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సర్టిఫికెట్ నిమిత్తం రానుపోను మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతూ ఉండడాన్ని గుర్తించి జగన్మోహన్ రెడ్డి 11 రకాల సేవా కార్యక్రమాలను సురక్ష కార్యక్రమం ద్వారా పూర్తి అయ్యేలా ప్రవేశపెట్టారు. దీంతో గ్రామాల్లో కుల దృవీకరణ ఆదాయ నివాస ధ్రువీకరణ మరణ, జనన ధ్రువీకరణ పత్రాలు మ్యారేజ్ సర్టిఫికెట్ లు మొదలగు వాటిని నిరంతరం ఈ కార్యక్రమం ద్వారా అందజేయడం చాలా అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దాడిశెట్టి రాణి చక్రధర్, కన్వీనర్లు, దాడిశెట్టి అనంత బాబ్జి, దాడిశెట్టి నూకాపతి, కే.చిన్నా, గ్రామపంచాయతీ కార్యదర్శి కే.కామరాజు, సచివాలయ గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రరూపం చూపుతున్న గోదావరి

**పి.గన్నవరం, జులై 21, (ప్రభాతవార్త):** గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా గోదావరి నది ఉధృతే క్రమక్రమంగా పెరుగుతూ ఉగ్రరూపం చూపుతోంది. ఇప్పటికే పి. గన్నవరం మండలంలోని లంక గ్రామాలను వరద నీరు ముంచెత్తుతోంది. ఇదిలా ఉండగా వరద ప్రభావిత ప్రాంతాలైన లంకల గన్నవరం, మానేపల్లి శివారు శివాయలంక, నాగుల్లంక, కే.ఏనుగుపల్లి, జొన్నల్లంక గ్రామాలు కూడా మరింత వరద ఉధృతి పెరిగితే నీట మునిగే అవకాశం ఉంది. అదేవిధంగా శుక్రవారం ఉదయం మండలంలోని చాకలి పాలెం శివారులో ఉన్న పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండల పరిధిలోని కనకాయలంక వద్ద ఉన్న కాజ్వే నీటి ఉధృతి పెరగడంతో ముంపునకు గురైంది. ఇప్పటికే ఆ వరద నీటిలోనే రాకపోకలు సాగిస్తున్న గ్రామస్తులు మరింత వరద ఉధృతి పెరిగితే



తమకు రాకపోకలు సాగించేందుకు అధికారులు మర బోట్లను ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల పాలిట వరం..జగనన్న సురక్ష పథకం : ఎమ్మెల్యే చిట్టిబాబు



**మామిడికుదురు, జులై 21, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజల పాలిట వరమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. శుక్రవారం మామిడికుదురు మండలంలోని లూటుకుర్రు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ అడబాల తాతకాపు అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరికైనా ఒక సర్టిఫికెట్ కావాలంటే అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ తిరగవలసి వచ్చేదని జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు ఇంటివద్దకు తీసుకువచ్చి అందిస్తున్నారన్నారు.ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో అక్రమ సిగరెట్లు పట్టివేత

### - నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు



**కాకినాడ సిటీ, జులై 21, (ప్రభాతవార్త):** అక్రమ సిగరెట్లు అమ్మకం నిల్వలపై రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ వారికి ఆందిన సమాచారం మేరకు నగరంలో పలు సిగరెట్లు షాపుల్లో రెవెన్యూ, లీగల్ మెట్రోలజీ, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిపి సంయుక్తముగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నగరానికి చెందిన నున్న హరినాథ్కు చెందిన తిరుమల జనరల్ స్టోర్, వారికి సంబంధించిన గోడౌన్లో 3,56,750/- విలువ చేసే బ్రాండెడ్ కాని నిషేధిత సిగరెట్ ప్యాకెట్ల అయ్యిన గోల్డ్ విమల్, గోల్డ్ విమల్ (మిట్), ఎ10, గోల్డ్ ఫిల్టర్, విమల్ గోల్డ్ (బ్లాక్), పారిస్ ప్యాకెట్లను గుర్తించి సీజ్ చేసారు. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె కుమార్ మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో సీజ్ చేసిన అక్రమ సిగరెట్ల అమ్మకం దారులు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కొరకు కాకినాడ త్రీ టౌన్ పోలీసు స్టేషన్కు అప్పగించామని, రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలోని నిషేధిత సిగరెట్లను నిల్వ చేసిన, అమ్మకము చేసిన సదరు దుకాణలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ తనిఖీలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ రమేష్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ వీరబాబు, లోవ కుమార్ పాల్గొన్నారు.

## జగనన్నకు అండగా నిలుస్తాం



**అమలాపురం రూరల్, జులై 21, (ప్రభాతవార్త):** నేతన్నకు ఆర్థిక భరోసా కల్పించిన జగనన్నకు ఎప్పుడు అండగా నిలుస్తామని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నేతన్న నేస్తం పథకం ద్వారా ఐదవ విడత నగదును లబ్ధిదారుల అకౌంట్లో జమ చేసిన సందర్భంగా సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ డైరెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సమనస గ్రామ సచివాలయం వద్ద సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ చేనేత మగ్గం నేసే కార్మికుల ఆర్థిక స్థితిగతులను గుర్తించిన సీఎం జగన్మోహన్ రెడ్డి నేతన్న నేస్తం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ సంవత్సరం రూ 24వేలు వంతున లబ్ధిదారుల అకౌంట్లో నగదు జమ చేస్తున్నారని ఆయన వివరించారు. చేనేత కార్మికులకు ఆర్థికంగా సహకరిస్తున్న సీఎం జగన్కు తామంతా ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర చేనేత సహకార ఉత్పత్తి సంఘం అధ్యక్షులు కరెళ్ళ వెంకటేశ్వరరావు, సెక్రటరీ కరెళ్ళ నాగరాజు, డైరెక్టర్ కరెళ్ళ మహేష్, సచివాలయ కన్వీనర్ అక్కిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గోడి గ్రామంలో మహిళా చైతన్య యాత్ర



**అల్లవరం, జులై 21, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే మహిళలకు రక్షణ ఉంటుందని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మహిళా చైతన్య రథ యాత్రను అల్లవరం మండలం గోడి పంచాయతి లో నిర్వహించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహిళా కొరకు అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారన్నారు. ఈ పథకాలను మహిళలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు,సర్పంచ్ తోట శ్రీదేవి, ఎంపీటీసీ కాండ్రేగుల అత్యుతం, మాకిరెడ్డి పూర్ణిమ, పోతుల నాగమణి, గెల్లా మీనా కుమారి, లక్ష్మి, తోట నరసింహం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన యం.వి.ఐ



**రౌతులపూడి, జులై 21, (ప్రభాతవార్త):** కత్తిపూడి నుండి పీ.కొట్టాం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్‌లో శుక్రవారం కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో నాలుగు స్కూలు బస్సులపై కేసు నమోదు చేసి 80000 జరిమానా విధించారు. అదేవిధంగా గూడ్స్ వెహికల్‌కు 60000 జరిమానా విధించామని ఆయన తెలిపారు.

## అన్నప్రసాద భవన నిర్మాణానికి రూ.1,25,000లు విరాళం



**అయినవిల్లి, జులై 21, (ప్రభాతవార్త):** కాకినాడకు గుంటూరి కమలాకర్ శ్రీనివాస్ సురేశ్, సర్వమంగళ శ్రీదేవి దంపతులు కుటుంబ సమేతముగా శుక్రవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని,విఘ్నేశ్వర అన్న ప్రసాద భవన నిర్మాణం నిమిత్తం రూ.1,25,000లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రముతో సత్కరించి, స్వామివారి చిత్రపటమును అందజేసారు.

## ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష



**గండేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారమయ్యే విధంగా సమావేశాలు ఏర్పాటు చేసి, పరిష్కారం చూపుతూ వారికి అదే రోజు సర్టిఫికెట్లను మంజూరు చేసి, ఉచితంగా అందిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని, ఇంతటి మంచి కార్యక్రమాలను చేయిస్తున్న జగన్‌కి కృతజ్ఞతలని పి నాయకంపల్లి వైఎస్ఆర్సిపి యువ నాయకులు సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ తనయుడు మలిరెడ్డి పాపారావు పేర్కొన్నారు. శుక్రవారం గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంనిర్వహించారు. అర్హులైన దరఖాస్తు దారులకు 387 సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, వైస్ఎంపీపీ కుంచే రాజా, తాళ్లూరి మధు కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో వెంకట రామన్, తహసిల్దార్ కేవివి సత్యనారాయణ, ఈఓపిఆర్డి మూర్తి, కార్యదర్శి పోతుల శిరీష, అధిక సంఖ్యలో మహిళలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో రైతులకు అవగాహన కార్యక్రమం



**గోకవరం, జులై 21, (ప్రభాతవార్త):** గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం మండల ఇన్చార్జి లగుడు దేవి రైతులకు అవగాహన కల్పించారు ఆ గ్రామానికి చెందిన గొల్లపల్లి కృష్ణ 1.60 సెంట్లు వరి పొలంలో నారు శుద్ధి మరియు కొసలు త్రుంచి నాటడం 1ఐ1లో లైన్ సోయింగ్ చేయడం వల్ల నారు శుద్ధి చేయడం వలన వేరు నుండి భూమి నుండి వచ్చే తెగుళ్లను ముందుగానే అరికట్టుకోవచ్చు. కొసలు త్రుంచి నాటడం వలన ఆకు చివరి భాగంలో కాండం తొలిచే పురుగు 100 నుండి 200 వరకు గుడ్లు పెడుతుంది దీన్ని నివారించుకోవచ్చు. నారుకు నారు దూరంలో నాట్లు వేయడం వలన గాలి వెలుతురు బాగా తగిలి పురుగు మరియు తెగుళ్లు రాకుండా ఉంటుంది అలాగే వీడర్ తిప్పడం వల్ల వేరు తెగి పిలకశాతం బాగా వస్తుంది మినిమం 30 నుండి 40 పిలకలు వరకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది అలాగే మన కలుపు ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు. వీడర్ తిప్పడం వల్ల కలుపు భూమికి సేంద్రియ ఎరువుగా కూడా ఉపయోగపడుతుంది. ఆ గ్రామంలో ఉన్న రైతులకు నారు ఎలా ఓడ్చాలో వివరంగా నాటడం చూపించారు. ఇలా నాటడం వల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ లగుడు దేవి రైతులు యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి టికెట్‌ను స్థానికులకే కేటాయించాలి.. స్థానికేతర్లకిస్తే వ్యతిరేకిస్తాం

**అంబాజీపేట, జులై 21, (ప్రభాతవార్త):** పి.గన్నవరం ఎస్సీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్టును స్థానికులకే కేటాయించాలని, స్థానికేతరులకు కేటాయిస్తే ప్రతిఘటిస్తామని నియోజకవర్గ ఎస్సీ నాయకులు టిడిపి అధిష్టానానికి సూచించారు. అంబాజీపేటలోని వెంకటరాజు ఫ్లోర్ అండ్ ఆయిల్ మిల్ ఆవరణలో నియోజకవర్గంలోని అంబాజీపేట, పి.గన్నవరం, మామిడికుదురు, అయినవిల్లి మండలాలకు చెందిన మాల, మాదిగ సామాజిక వర్గీయులు శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పి.గన్నవరం నియోజవర్గంలోని మాల, మాదిగ సామాజిక వర్గాలలో సమర్థవంతమైన నాయకులు ఉన్నారని, ఈ రెండు కులాలలో పార్టీ అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామన్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసిన టిడిపి అభ్యర్థి పరాజయం కావడంతో పార్టీని విడిచి పెట్టారన్నారు. అప్పట్నుండి నియోజకవర్గంలో పార్టీకి ఇన్చార్జి లేకపోయినా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో



స్థానికులలో ఒకరిని పార్టీ అభ్యర్థిగా ప్రకటించాలన్నారు. వారం రోజుల్లో పి.గన్నవరం నియోజకవర్గంలోని టిడిపికి చెందిన ఎస్సి సామాజిక వర్గీయులతో సమావేశం నిర్వహించి,మా వినతులను పార్టీ అధిష్టానానికి తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో చిన్నం బాల విజయరావు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, నేదునూరి వీర్రాజు, ఉండ్రు శేషారత్నం, చిట్టిగుళ్ళ కిషోర్, మోర్త వెంకటేశ్వర రావు, ఆకుమర్తి ఆశీర్వాదం, బొండాడ నాగమణి, జల్లి బాలరాజు, గెల్లా అశోక్, నేదునూరి వెంకటరమణ బాబు,మంద రాజేష్, మంద నారాయణమూర్తి, నేదునూరి రాజ్ కుమార్, నాగవరపు అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్



**కోరుకొండ, జులై 21, (ప్రభాతవార్త):** ఎస్సీ వర్గీకరణ దృష్ట్యా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆగస్టు నెలలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే సంకల్పంతో గ్రామాలు, మండలాలు, జిల్లాల నుండి ఎస్సీ వర్గీయులు తరలి వెళ్లే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నూతన ఇన్చార్జిలను నియమించడం జరిగిందని, వారిలో తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి పోసుపల్లి వెంకటరాజు ఆధ్వర్యంలో కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించి, ఎస్సీ వర్గీయులను సమయత్తం చేసేకార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం నూతనంగా నియమింపబడిన తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ పోసుపల్లి వెంకటరాజుని పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎమ్మెల్యే అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రసాద్ మాదిగ, తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ ఇండుగమిల్లి చిరంజీవి మాదిగ, రాజానగరం నియోజకవర్గ ఎంఎస్పి ఇంచార్జ్ కండవిల్లి సత్యనారాయణ మాదిగ, రాజానగరం మండల ఇన్చార్జి కొడమంచిలి వెంకట్రావు మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ బంటుపల్లి బాలు, కోరుకొండ మండలం ఎం ఎస్ పి ఇన్చార్జి కత్తి సోమరాజు, కోరుకొండ ఎం ఎస్ పి కో కన్వీనర్ కొమ్ముకూరి వీరబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన : రవాణా శాఖ మంత్రి విశ్వరూప్

(5వ పేజీ తరువాయి)

అందుతుందన్న దృఢ సంకల్పంతో సీఎం జగన్ సచివాలయ వ్యవస్థకు అంకురార్పణ చేశారన్నారు. కోట్ల కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతీ గ్రామంలోనూ సచివాలయ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని మంత్రి వివరించారు. ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగులు దోహదపడతారన్నారు. అనంతరం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కూడా మంత్రి విశ్వరూప్ పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పని చేస్తుందని, పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలన్నదే సీఎం జగన్ ఉద్దేశ్యమన్నారు. వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేయకుండా అర్హులైన వారందరికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. అనంతరం పలువురికి మంత్రి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, వక్ఫ్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎస్ కె ఖాదర్, ఎంపీపీ



కుడుపూడి భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడిపూడి వెంకటేశ్వర, గ్రామ సర్పంచులు రేలంగి దుర్గారావు, పెనుమల సునీత ఏడుకొండలు, పొనకల గణేష్, ఎంపీటీసీలు రేవు శ్రీనుబాబు, పరమట నాగమణి విష్ణు ప్రసాద్, తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఈవోపిఆర్డీ మల్లిఖార్జునరావు, వైకాపా రూరల్ అధ్యక్షులు బొంతు గోవింద్ శెట్టి, మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, పరమట శ్రీనివాస రావు, ములపర్తి సత్యనారాయణ, గుత్తాల సత్యనారాయణ,గుత్తుల సత్యనారాయణ, రేవు ప్రసాద్, పితాని చంద్రశేఖర్, కుంచే భీమేశ్వరరావు, కార్యదర్శి బి ఆదిశంకరం, రాము శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష



**దేవరపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** సమస్యల సత్వర పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించడం జరిగిందని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం చిన్నాయిగూడెంలో సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రామంలో నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పిటిసి పొట్టి స్వర్ణలత, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధన్ రావు, మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, సొసైటీ చైర్మన్ గడ జగదీష్, గడ రాంబాబు, కుసులూరి వెంకట సతీష్, సాదే సుబ్బారావు, ఆచంట అనసూయ, కడలి హైమావతి, పంచాయతీ సర్పంచ్ దేగపాటి జ్యోతిరాణి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

### ఎస్‌బిఐ బ్రాంచి చీఫ్ మేనేజర్ సురేష్



**అంబాజీపేట, జులై 21, (ప్రభాతవార్త):** దేశానికి నిస్వార్థ సేవలందించిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంబాజీపేట బ్రాంచి చీఫ్ మేనేజర్ ఎం.సురేష్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అజాధిక అమృత మహోత్సవ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల సంయుక్త ఆదేశాల మేరకు స్వాతంత్ర్య సమరయోధుడు ఆకెళ్ల లక్ష్మి నరసింహమూర్తి సతీమణి ఆకెళ్ల సుబద్రను సన్మానించారు. అంబాజీపేట పెద్దవీధిలో నాగమల్లి చెట్టు సమీపంలో గరిమెళ్ల శ్రీనివాస్ స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ దేశానికి నిస్వార్థ సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఆజాధిక అమృత మహోత్సవంలో సన్మానించాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో నగదు అధికారి బెహరా రాజేష్, ముక్కవిల్లి విశ్వనాథం, గరిమెళ్ల శ్రీనివాస్ దంపతులు, స్థానికులు పాల్గొన్నారు.

## యానాంలో పెరుగుతున్న వరద ఉధృతి



**యానాం, జులై 21, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధవలేశ్వరం నుండి అధిక నీటిని విడుదల చేయడంతో గోదావరి వరద ఉధృతి పెరిగింది పల్లపు ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. నీటి మట్టం పెరిగి రాజీవ్ బీచ్ మార్గంలోకి వరద నీరు ప్రవేశించింది. ఈ మేరకు యానాంకి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలైన ఫెర్రీ రోడ్డు, ఫ్రాన్స్ తిప్ప,గురు కృష్ణాపురం తదితర ప్రాంతాల్లో పరిపాలన అధికారి మునిస్వామి పర్యటించారు. ప్రజా పనుల శాఖ అధికారులను ఇసుక బస్తాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. గురు కృష్ణాపురంలో అధిక వరద నీరు చేరడంతో మోటార్ల సహాయంతో వరద నీటిని తోడేందుకు ప్రయత్నాలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ఎంట్రు కోనలో హౌస్ టు హౌస్ ఓటర్ సర్వే



**అల్లవరం, జులై 21, (ప్రభాతవార్త):** అల్లవరం మండలం యెంట్రు కోన గ్రామపంచాయతీ పరిధిలో హౌస్ టు హౌస్ సర్వే ఓటర్ చేర్పులు మార్పులు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ గ్రామ విఆర్ఓ, సచివాలయం మహిళా పోలీస్, నార్గన శ్రీను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

### మండల విద్యాశాఖాధికారి నాయక్




**గండేపల్లి, జూలై 21 (ప్రభాతవార్త):** రాష్ట్ర పథక సంచాలకులు ఆదేశాల ప్రకారం, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కేహెచ్.నాయక్ తెలిపారు. మండలంలో ఇప్పటివరకు ఏడుగురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలను స్కూళ్లలో జాయిన్ చేయడం జరిగిందని ఈ ప్రత్యేక కార్యక్రమం జూలై 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మండలంలోని అన్ని గ్రామాల్లోను పాఠశాల వయస్సు ఉన్న ఏ ఒక్క ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వదలకుండా స్కూల్లో చదివే విధంగా చూడడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఐఈఆర్.టిలు ఎస్.లోవ, ఎస్.ప్రకాష్, ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ అప్పలరాజు, సిఆర్.పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాసంవత్సరంలో అన్ని పాఠ్యపుస్తకాలు పంపిణీ : ఎంఇఓ కేహెచ్ నాయక్



**గండేపల్లి, జులై 21, (ప్రభాతవార్త):** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలు అందరు విద్యార్థులకు సంబంధించి పాఠశాల స్థాయికి చేరవేయబడ్డాయని మండల విద్యాశాఖాధికారి కేహెచ్.నాయక్ తెలిపారు. వీటిని జూలై 22 శనివారం విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తారన్నారు. ఈ విద్యా సంవత్సరం పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయబడ్డాయని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల వర్క్ బుక్స్‌ను ఎప్పటికప్పుడు సరిదిద్దుతూ విద్యార్థులను వారి తరగతి స్థాయికి కావలసిన సామర్థ్యాలను సాధించాలని ఈ విషయంలో వెనుకబాటుతనంలో ఉన్న ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయనీ మండల విద్యాశాఖ అధికారి కే.హెచ్.నాయక్ హెచ్చరించారు.

## ఆదిత్య ప్రొఫెసర్ రఘునాథ్‌కు డాక్టరేట్



**గండేపల్లి, జులై 21, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఎమ్.రఘునాథ్‌కి "మొనాడ్ యూనివర్సిటీ, ఢిల్లీ ఎన్.సి.ఆర్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. డాక్టర్ సచిన్ సక్సేనా నేతృత్వంలో ఎమ్. రఘునాథ్ సమర్పించిన శీర్షిక "డిజైన్ ఆప్టిమైజేషన్ ఆఫ్ సర్కులర్లీ పోలరైజెడ్ మైక్రో స్ట్రిప్ ప్యాచ్ యాంటీనా ఎరే యూజింగ్ ఇంప్రూవ్డ్ మెటాహియురిస్టిక్ అల్గారిధమ్స్" అనే అంశంపై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. రఘునాథ్ తన జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషా రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డా. ఎమ్. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎ.రమేష్, డీన్ పి.ఎస్.వి. వి.యస్. రవి కుమార్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డా.జి.రామకృష్ణ, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్‌లు అభినందనలు తెలిపారు.

## గాయత్రి ట్రస్ట్ ప్రోత్సాహంతో కుట్టు మిషన్ శిక్షణలు



**అమలాపురం టౌన్, జులై 21, (ప్రభాతవార్త):** శ్రీ వేదమాత గాయత్రీ దివ్య భవ్య సాధన మందిరం నందు ఈరోజు నుండి స్వయం ఉపాధి పథకం కింద మహిళలకు మిషన్ కుట్టుట లో నేర్పించి శిక్షణ ఇప్పించేలా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ని లక్ష్మీ నరసింహ గారు గీతా లక్ష్మీ, సుజాత, గాయత్రి ట్రస్ట్ సభ్యులు ఆకుల బాబి, శ్రీదేవి మరియు కోకా రాంబాబులు ప్రారంభించారు. కుట్టుమిషన్ యందు మహిళకు శిక్షణను ఇచ్చేటందుకు ఆకుల మంజు ట్రైనర్‌గా ముందుకు వచ్చారు. ఇందులో 40 మంది మహిళలు నేర్చుకోవడానికి ఆసక్తి కనబరిచి ముందుకు వచ్చారని ఆకుల బాబీ తెలిపారు.

## డిమాండ్ల పరిష్కారం కోరుతూ విఆర్ఎల దీక్షలు

**రావులపాలెం, జూలై 21 (ప్రభాతవార్త) :** తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ రావులపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎలు రెండు రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసి విఆర్ఎలకు కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని, డి.ఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించాలని, డి.ఏతో కూడిన వేతనం ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరిని విఆర్ఎలుగా నియమించి, ఆ కుటుంబాలకు న్యాయం చెయ్యాలని, అందరికి ప్రమోషన్స్ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ విఆర్ఎలకు వర్తింప చెయ్యాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామారావు, మేడపాటి కాసురెడ్డి తదితరులు విఆర్ఎల దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# "ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి వరద ఉధృతి"





**ధవళేశ్వరం, జులై 21, (ప్రభాతవార్త):** అఖండ గోదావరికి వరదల సీజన్ గత ఏడాదితో పోలిస్తే ఈ సీజన్ ఆలస్యంగా మొదలైంది. గత నాలుగు రోజుల నుంచి అల్పపీడన ప్రభావంతో గోదావరి వరద ఉధృతి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వచ్చినా, వరద ఉధృతి శుక్రవారం సాయంత్రం నుంచి నెమ్మదిగా తగ్గుతూ వస్తోంది. భద్రాచలంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 43. 7 0 అడుగులకు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి అనంతరం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 44.70 అడుగులకు చేరుకొని స్థిరపడింది. గోదావరి ఎగువ భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకోవడంతో ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద 175 గేట్లను పూర్తిగా ఎత్తివేశారు. దాంతో తొమ్మిది లక్షల 75 వేల 187 క్యూసెక్కుల వరద నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది. ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద శుక్రవారం సాయంత్రం 11.60 అడుగులు వరకు వరద ఉధృతి కొనసాగి సాయంత్రం ఏడు గంటల నుంచి నిలకడగా మారింది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు రాకుండా వరద నెమ్మదిస్తుండటంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు కొంత ఊరట లభించింది. గోదావరి పరివాహక ప్రాంతాలలో గత 24 గంటలలో అల్పపీడన ప్రభావం తగ్గి వర్షాలు కురవక పోవడంతో రాబోయే రెండు మూడు రోజులలో నది తీవ్రత బాగా తగ్గి సాధారణ స్థాయికి చేరుకోగలదని అధికారులు భావిస్తున్నారు. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాలేశ్వరం, పేరూరులలో నది నీటిమట్టాలు తగ్గుతూ వస్తున్నాయి. భద్రాచలంలో 44.20 అడుగుల నుంచి 41.74 అడుగులకు, పోలవరంలో 11.6 4 0 మీటర్ల నుంచి తగ్గుతూ వస్తుంది. శుక్రవారం డెల్టా కాలువలకు 11వేల వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# పంచాయితీ షాపులకు వేలం నిర్వహించాలి

### - ప్రజాభిప్రాయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తాం



**రావులపాలెం, జులై 21, (ప్రభాతవార్త):** రావులపాలెం గ్రామ పంచాయతీ నిర్వహణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్సులలోని షాపులకు ఈ నెలాఖరుతో లీజు గడువు ముగుస్తున్నందున కొత్తగా వేలం పాట నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. 2006 సంవత్సరంలో మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రామ పంచాయతీ ప్రతిపాదించగా, నిధులు లేకపోవడంతో గుడ్ విల్ ఆక్షన్ ద్వారా నిధులు సమీకరించి నిర్మాణం పూర్తి చేసారు. రూ.లక్ష నుంచి రూ. 5 లక్షల వరకు పాడుకుని వ్యాపారులు షాపులను దక్కించుకున్నారు. ఈ విధంగా వచ్చిన సుమారు రూ.3 కోట్లతో 58 షాపులతో కాంప్లెక్స్ నిర్మించారు. ఒక్కో దుకాణానికి రూ.501 నుంచి రూ.2000 వేలు అద్దె చెల్లించేలా నిర్ణయించారు. 2017వ సంవత్సరంలో 30 శాతం అద్దె పెంచి లీజు గడువు 2023 జూలై నెలాఖరు వరకు ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి దీనిపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం రావులపాలెంలో పంచాయతీ కాంప్లెక్సులు ఉన్న ప్రాంతంలో షాపుల అద్దెలు రూ.20 వేల నుంచి రూ.40 వేల వరకు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో రెండు, మూడు వేల అద్దెకు పంచాయతీ షాపులు ఇవ్వడం ఆదాయం కోల్పోవడమే అన్నారు. అలాగే ఔత్సాహికులు అయిన వ్యాపారుల అవకాశాలకు గండి కొట్టడమే అన్నారు. వెంటనే వేలం పాట నిర్వహించి కొత్త వారికి షాపులు ఇవ్వాలని కోరారు. ప్రజల అభిప్రాయాల మేరకు అధికారులు తీర్మానం చేసారు. ఈ తీర్మానాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఈవోపీఆర్డీ గంగుల కృష్ణ, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకుని సత్ఫలితాలు పొందండి : ఎంపీపీ జడ్పిటిసి

**గోకవరం, జులై 21, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష పథకాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ సత్ఫలితాలు పొందాలని, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ అన్నారు. శుక్రవారం గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయంలోని మూడు, నాలుగు సచివాలయాల ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు పలు రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. ఈ సురక్ష పథకం ద్వారా ప్రభుత్వం ద్వారా అందించే 11 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందించడంతోపాటు ధ్రువ పత్రాలు కూడా ఉచితంగా అందజేస్తానన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు పలు ధ్రువపత్రాలను ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జడ్పిటిసి



దాసర శ్రీరంగ రమేష్‌లు చేతిలు మీదగా అందజేశారు ఈ కార్యక్రమంలో గోకవరం ఎంపీడీవో పద్మజ్యోతి తాసిల్దార్ డి సుగుణ, ఈ ఓ పి ఆర్ డి రాజేశ్వరరావు, గోకవరం ఈవో శ్రీనివాస్, గోకవరం గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు, వైసీపీ నాయకులు చింతల అనిల్, వర్షాల ప్రసాద్, నరాల శెట్టి నరసయ్య, ఉనుకూరి ఏసురత్నం, తోలేటి రాంప్రసాద్, పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాడతో మూసుకుపోయిన కాలువలు

### - నాలుగేళ్లుగా తవ్వించలేదంటున్న రైతులు

### - రూ.500-1000 చందాలతో తవ్వించుకుంటున్నారు



**యు.కొత్తపల్లి, జులై 21, (ప్రభాతవార్త):** గత నాలుగేళ్లుగా పంట కాలవలను పట్టించుకునే నాయకులు,అధికారులు లేరని రైతులు, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. పంట కాలవలు పూడికతో మూసుకుపోవడంతో సాగునీరు పారే పరిస్థితి, వరద నీరు పోయే పరిస్థితి లేదని రైతులంటున్నారు. పంట కాలవలు ఎక్కడికక్కడ మూసుకుపోవడంతో రైతులే సొంత డబ్బులు చందాలుగా వేసుకునే తవ్వించుకునే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. వర్షాలు ఆలస్యం కావడంతో ప్రస్తుతం సాగునీరు రావడం కూడా ఆలస్యం అయింది. దీంతో మండలంలో ఖరీఫ్ సాగు ఆలస్యమయ్యే పరిస్థితి వచ్చింది. సొంత పొలాలు ఉన్న రైతులు కన్నా కౌలు రైతులే అధికంగా సాగు చేస్తుండడంతో కాలువల పరిస్థితిని పట్టించుకునే పరిస్థితి లేదని కౌలు రైతులు సైతం వాపోతున్నారు. కాలువను బట్టి ఎకరాకు రూ.500 నుంచి 1000 చందాలు వేసుకుని కాలువలు తవ్వించుకునే పరిస్థితి వచ్చిందంటున్నారు. ఇప్పటివరకు సరిపడినంత వర్షాలు కురవక పోవడంతో రానున్న రోజుల్లో వర్షాలు అధికంగా కురిసే పరిస్థితి ఉందని కాలువలు తూటు, పూడికతో పూడుకు పోవడం వల్ల అధిక వర్షాల వలన కలిగే వరద నీరు పోయే పరిస్థితి ఉండదని దీంతోపంటల మునిగిపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో కాలువలలో పూడికను పూర్తిస్థాయిలో తవ్వించకపోతే వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదని రైతులు అంటున్నారు.

## నారాయణలో ఘనంగా వన మహోత్సవం



**రావులపాలెం, జూలై 21 (ప్రభాతవార్త) :** స్థానిక నారాయణ స్కూల్లో ప్రిన్సిపల్ సి.ఎల్.వి. రమణబాబు ఆధ్వర్యంలో శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు పెంపకం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు రావులపాలెం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ఎస్సై వెంకటరమణ, ఎంఈఓ క్రిస్టోఫర్ తదితరులకు మొక్కలను అందజేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ రీజినల్ ఇన్చార్జి అప్పారెడ్డి, ఏవో వెంకటరెడ్డి, కోఆర్డినేటర్స్ హరిత, రాధాకృష్ణ, డీన్ సోమన్న, వైస్ ప్రిన్సిపల్స్ శైలజ, దేవి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌ని సత్కరించిన జగజ్జీవన్ ఎంప్లాయిస్ యూనియన్




**అల్లవరం, జులై 21, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సంక్షేమ అభివృద్ధి కమిటి మెంబెర్‌గా ఎన్నికైన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌ని శుక్రవారం డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ ఇజ్రాయెల్‌ని వారి గృహం వద్ద కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు, ఎ.పి. ఎస్.సి. గజిటెడ్ ఎంప్లాయీస్ రాష్ట్ర కార్యదర్శి రాయి రాంబాబు, జగజ్జీవన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తెన్నేటి రాజబాబు, జిల్లా అధ్యక్షుడు మడికి సత్యనారాయణ మొదలగు వారు ఉన్నారు.

## వరద ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి : చీకురుమెల్లి

**అయినవిల్లి, జులై 21, (ప్రభాతవార్త):** పి.గన్నవరం నియోజకవర్గంలో లంక గ్రామాల్లో వరద ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజల్ని అధికారులు గుర్తించి సురక్షిత ప్రాంతానికి తరలించాలని, వారికి ఉన్న ఇబ్బందులను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేయాలి పి.గన్నవరం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చీకురమెల్లి వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నియోజకవర్గంలో పలు లంక గ్రామాల్లో గోదావరి వరద నీరు చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు దృష్ట్యా అధికారి యంత్రాంగం అప్రమత్తం అవ్వాలని, ఏ ఒక్కరికి ఇబ్బందులు కలగకుండా అధికారులు పనిచేయాలన్నారు.అవసరమైతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో వున్న వారికి వసతి ఏర్పాట్లు చేయాలని కోరారు. రానున్న 3 రోజుల్లో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున లంక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీకురుమెల్లి అన్నారు.

## విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం : కార్యదర్శి చక్రవర్తి



**శంకవరం, జులై 21, (ప్రభాతవార్త):** గ్రామంలోని కొండ వారి పేట వాసులకు విద్యుత్ సమస్య పరిష్కరించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి వాడవు చక్రవర్తి పేర్కొన్నారు. కాలనీకి వెళ్లే రహదారిపై సరైన విద్యుత్ సౌకర్యం లేక విష సర్పాలు సంచరించడంతో కాలనీవాసులు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు పంచాయతీకి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై శుక్రవారం కాలనీకి వెళ్లే రహదారివెంట ఆరు విద్యుత్ స్తంభాలను లైట్లు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ కాలనీ వాసులకు గతంలో ఐరన్ స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు వేయడం జరిగిందని అయితే వర్షాలు కారణంగా ఐరన్ స్తంభాలు విరిగి పోవడం జరిగింది అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో కాలనీ నివాసులకు విద్యుత్తు సమస్య తొలగించి శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందని పేర్కొన్నారు గ్రామంలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు మెరుగు పరచడం జరుగుతుందని వాతావరణ మార్పులు దృష్ట్యా ప్రజలంతా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో సచివాలయం సిబ్బంది వీరబాబు చక్ర కామేశ్వరరావు గౌతు దొరబాబు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps



## పిన్నవయసులోనే రిటైర్మెంట్

### పాక్ క్రికెటర్ ఆయేషా నసీమ్

**కరాచి:** పిన్నవయసులోనే పాక్‌జట్టులో చోటు సంపాదించి స్టార్‌గాఎదిగిన ఆయేషా నసీం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. 18ఏళ్ల వయసులోనే కెరీర్‌కు గుడ్‌బై చెపుతున్నట్లు ప్రకటించింది. తను ఇస్లాం నిబంధనలకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు తెలిపింది. ఇదే అంశాన్ని పాక్‌క్రికెట్ బోర్డుకుకూడా ఆమె తెలిపింది. పాక్‌లో మహిళా క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈక్రమంలో ఆమె భవిష్యత్తు స్టార్‌గా ఎదిగే అవకాశం ఉందని చాలామంది కితాబునిచ్చారు. తనుమాత్రం క్రికెట్‌ను వదిలి ఇస్లాంకు అనుగుణంగా జీవించాలని అనుకుంటున్నట్లు ఆయేషా షాకింగ్‌నిర్ణయం ప్రకటించింది. తన ట్యాలెంట్‌తో పాకిస్తాన్‌మహిళ జట్టుకు ఎంపికయింది. 2020లో ఈ టీమ్ తరపున అరంగేట్రంచేసిన ఆమె ఇప్పటివరకూ 30 టి20లు నాలుగు వన్డేల్లో పాక్‌కు ప్రాతినిధ్యం వహించింది.

# రెండోరోజు జోరుతగ్గిన భారత్

## రెండో టెస్ట్‌లో ఆరువికెట్ల నష్టానికి 373 పరుగులు



**పోర్టావుప్రిన్స్:** వెస్టిండీస్ భారత్ మధ్యజరుగుతున్న రెండో టెస్టుమ్యాచ్‌లో రెండోరోజు ఆటప్రారంభం అయింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఓవర్‌నైట్ స్కోరను 288/4తో ఆటను కొనసాగించింది. తొలిరోజు తొలిసెషన్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించింది. రెండోసెషన్‌నుంచి మాత్రం జోరు కొనసాగించలేకపోయింది. రెండోరోజు భారత్‌స్కోరు ఆరు వికెట్ల నష్టానికి 373 పరుగులు చేసింది. తొలిసెషన్‌లో దూకుడు చూపించిన విరాట్‌కోహ్లీ 121పరుగులు వ్యక్తిగత పరుగులవద్ద రనౌట్ అయ్యాడు. కాసేపటికే జడేజా 61 పరుగులు చేసి వెనుదిరిగాడు.

108 ఓవర్లు పూర్తికాగా ప్రస్తుతం క్రీజులో ఇషాన్ కిషన్ 18 పరుగులు, అశ్విన్ ఆరుపరుగులతో కొనసాగారు. 104వ ఓవర్‌లో రోచ్‌వేసిన బంతిని ఎదుర్కొనే క్రమంలో వికెట్ కీపర్ డిసిల్వాకి క్యాచ్ ఇచ్చి జడేజా 61 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అంపైర్‌మొదట నాటౌట్ ప్రకటించగా విండీస్ డిఆర్‌ఎస్‌కు వెళ్లింది. ఫలితంగా ఔట్‌అని ప్రకటించారు. సెంచరీ బాదిన విరాట్‌కోహ్లీ 121పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. వారికన్ వేసిన 99వ ఓవర్‌లో రనౌట్ అయ్యాడు.

స్ట్రైక్‌లోఉన్న కోహ్లీ సింగిల్‌కు ప్రయత్నించగా విండీస్ ఆటగాడు జోసెఫ్ నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో వికెట్‌కు నేరుగా బంతిని విసిరాడు. శతకం దాటి భారత్‌కు మంచి స్కోరు అందించిన కోహ్లీ పెవిలియన్‌కు చేరడంతో ఇషాన్‌కిషన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. రెండోరోజు ఆటలో కోహ్లీ శతకంతోపాటు రవీంద్రజడేజా అర్ధశతకంతో మెరుపులు మెరిపించారు.



## యాషెస్ సిరీస్‌లో చెలరేగిన ఇంగ్లండ్ బ్యాటర్లు

### తొలి ఇన్నింగ్స్‌లో 275 పరుగుల ఆధిక్యం

**న్యూఢిల్లీ,జులై 21:** యాషెస్ నాలుగో టెస్టులో ఇంగ్లండ్ బ్యాటర్లు చెలరేగారు. ఒకరితర్వాత ఒకరు భారీ షాట్లతో ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దీనితో ఆజట్టు తొలి ఇన్నింగ్స్‌లోభారీ ఆధిక్యం సాధించింది. ఓల్డ్‌ట్రాఫోర్డ్ వేదికగా జరుగుతున్న ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 317 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కువచ్చిన ఇంగ్లండ్‌కు అనుకున్న ఆరంభం దక్కలేదు. బెన్‌డకెట్ ఒకే ఒక్కపరుగుచేసిక్రీజులో నిలవలేదు. మరో ఓపెనర్ జాక్‌క్రాలీ 189 పరుగులతో ధనాధన్ ఆటతో రెచ్చిపోయాడు. ఆతని అండతో మొయిన్ అలీ 54, జోరూట్ 84పరుగులతోరాణించారు. తర్వాత వచ్చిన కెప్టెన్ బెన్‌స్టోక్స్ 51, హ్యారీబ్రూక్ 61 కూడా ఆడారు. చివరిలో టెయిలెండర్ల సాయంతోజానీ బెయిర్‌స్టో 99 పరుగులకు నాటౌట్‌గా నిలిచి విశ్వరూపంచూపించాడు. బౌండరీలు బాదిన ఆతడు ఆసీస్ బౌలర్లకు చుక్కలుచూపించాడు. ఆతడిని ఔట్‌చేయడం ఆసీస్ వల్లకాలేదు. ఎంతమంది బౌలర్లను మార్చినా ఫీల్డింగ్‌సెట్‌చేసినా బెయిర్‌స్టో దూకుడుకు మాత్రం కళ్లెం వేయలేకపోయారు. చివరిలోజేమ్స్ ఆండర్సన్ ఐదు పరుగులకే ఔట్‌చేయడంతో బెయిర్‌స్టో సెంచరీపూర్తిచేయలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ఐదు వికెట్లతో చెలరేగాడు. ఆతనితోపాటు కామరూన్ గ్రీన్ మిచెల్‌స్టార్క్ చెరో రెండు వికెట్లుతీసారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ధాటిగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో జట్టు 592 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్‌పై 275 పరుగుల ఆధిక్యంలోనిలిచింది.ఈ స్కోరు అధిగమించి మ్యాచ్ గెలవడం ఆసీస్‌వల్ల అయ్యేపనికాదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

## విండీస్‌పై మూడోసారి కోహ్లీ సెంచరీ



**పోర్టావుప్రిన్స్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో చెలరేగాడు. మొత్తం 101 పరుగులు చేసాడు. తొలిరోజు 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రెండోరోజు ఆటను ప్రారంభించిన విరాట్ సెంచరీ పూర్తిచేసాడు. విండీస్‌పై ఇది మూడో సెంచరీ తన కెరీర్‌లోనే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న విరాట్‌సెంచరీతో చిరస్మరణీయం చేసుకోవడంవిశేషం. ఇప్పటికే అత్యధిక టెస్టు పరు గుల్లో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించిన విరాట్ ఇపుడు ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ 8643 పరుగులుకూడా దాటేశాడు. విరాట్‌కోహ్లీ 8655 పరుగులతో కొనసాగుతున్నాడు. టెస్టు కెరీర్‌లో ఈ సెంచరీతోకలిపి విరాట్‌ఖాతాలోకి 29 చేరాయి. దీనితో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్‌కేన్ విలియ మ్సన్ 28,మైకేల క్లార్క్ 28, హాషీమ్ ఆమ్లా 28 టెస్టుల మార్క్‌ని అధిగమించాడు. అలాగే సెంచరీల జాబితాలోక్రికెట్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 29తో కలిసి సమంగా నిలిచాడు. బ్రాడ్‌మన్‌కేవలం 52 టెస్టుల్లోనే 29 సెంచరీలు బాదగా విరాట్‌మాత్రం 11 టెస్టులు తీసుకున్నాడు.

## అతడిబౌలింగ్ స్పీడ్‌గన్ కంటే వేగం

### ఆసీస్ మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ



**ముంబయి:** స్టార్ క్రికెటర్ స్పీడ్‌గన్ జస్‌ప్రీత్‌బుమ్రా సేవలు మిస్‌కావడంపై ఆసీస్‌మాజీ పేసర్ జాసన్ గిలెస్పీ స్పందించాడు. ఇలాంటి పేసర్ జట్టులో ఉంటే ఎంతోప్రయోజనకరంగా ఉంటుందని, ఆతడు స్పీడ్‌గన్‌కంటే వేగంగా బౌలింగ్ చేస్తాడన్నాడు. గాయాలనుంచి కోలుకుని రావడం పేసర్లకు సవాల్‌తో కూడుకున్నదేనన్నారు. బుమ్రా జట్టులో లేకపోవడం టీమిండియాకు పెద్ద షాక్ అన్నాడు. ప్రపంచంలోనే ఉత్తమ బౌలర్లలో బుమ్రా ఒకడు. ప్రధాన బౌలర్‌ను కోల్పోవడం ఏజట్టుకైనా నష్టమే. మరీ ముఖ్యంగా బుమ్రా వంటి బౌలర్‌సేవలను భారత్ ఏడాదిపాటుమిస్ అయింది. ప్రత్యేకమైన శైలి కలిగిన బుమ్రా స్పీడ్‌గన్‌కంటే వేగంగా బంతులను సంధిస్తాడు. ప్రపంచంలోని చాలామంది బ్యాటర్లనుంచి సేకరించిన వివరాలప్రకారం బుమ్రా బౌలింగ్ ఎదుర్కొనడం చాలా కష్టం. గన్‌నుంచి వచ్చే బులెట్‌కంటే వేగంగా ఆతడి బంతి వస్తుందనేది వారి అభిప్రాయం ఇలాంటి బౌలర్లు ఉండటం జట్టుకు ఎంతో బలం. త్వరలోనే ఆతడు కోలుకుని పూఐర్తిస్థాయిలో బరిలోకి వస్తాడని ఆశిస్తున్నట్లు చెప్పాడు.

## 211 పరుగులకే ఎమర్జింగ్ ఇండియా ఏ-జట్టు ఆలౌట్



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ వన్డే టోర్నమెంట్‌లోభాగంగా బంగ్లదేశ్‌తో జరుగుతున్న సెమీఫైనల్‌లో భారత్‌ఏ జట్టు ఇన్నింగ్స్‌ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 49.1 ఓవర్లు ఆడి 211 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ యష్‌ధుల్ 66 పరుగులతో అర్ధసెంచరీచేస్తే ఓపెనర్లు సాయి సుదర్శన్ 21, అభిషేక్‌శర్మ 34 పరుగులతో ఔట్ అయి నిరాశపరి చారు. బ్యాటింగ్‌ప్రారంభాఇంచిన భారత్ తొలుత నిలకడగానే ఉన్నా జట్టుస్కోరు 29 పరుగులవద్ద హాసన్ షకీబ్ వేసిన ఏడో ఓవర్‌చివరి బంతికి భారీ షాట్ ఆడిన సాయిసుదర్శన్ అక్బర్ ఆలీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలిడౌన్‌లో వచ్చిన నికన్‌జోస్ 17పరుగులు, మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ కలిసి ఇన్నింగ్స్ సర్దుబాటుచేసారు. కానీ ఒక్క ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్ బాటపట్టారు. దీనితో ఒక్కసారిగా జట్టు కష్టాల్లోకి వెళ్లింది. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ యష్‌ధుల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్ నిర్మించాడు. క్రీజులో నిలదొక్కు కుంటూ ఆడాడు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదుతూ స్కోరును ముందుకు తీసుకెళ్లాడు. అయితే రిఫన్ మండల్ వేసిన 49.1వ బంతికి భారీ షాట్ ఆడి రకీబుల్ హాసన్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. ధుల్ నిలకడగా ఆడినా ఆవలి ఎండ్‌లో వచ్చిన నిషాంత్ సింధు ఐదు, రియాన్‌పరాగ్ 12, ధ్రువ్‌ఒకటి, హర్షిత్‌రాణా తొమ్మిది మనవ్‌సుతార్ 21, మంగార్గేకర్ 15 తక్కువపరుగులకే వెనుదిరగడంతో భారత్ 211పరుగులకే రిమితం అయింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హాసన్, హాసన్ షకిబ్, హాకీబుల్ హాసన్ తలో రెండువికెట్లు తీయగా సైఫ్ హాస్సన్ సౌమ్య సర్కార్, రిపన్ మండల్ ఒక్కో వికెట్ తీసారు.

# డీమార్ట్ చేతికి హెల్త్ అండ్ గ్లో

**బెంగళూరు, జులై 21:** అవెన్యూ సూపర్‌మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ వ్యాపారాన్ని నడుపుతున్న రాధాకిషన్ దమానీ, బెంగళూరుకు చెందిన బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో ను కొనుగోలు చేశారు. రాజన్ రహేజా, హేమేంద్ర కొఠారి నుంచి దమానీ ఈ డీల్ పూర్తి చేశారు. ఈ డీల్ రూ.700-750 కోట్లకు జరిగినట్లు విషయం తెలిసిన వ్యక్తుల ద్వారా వెల్లడైంది. దీంతో బ్యూటీ ఉత్పత్తుల రంగంలో కూడా దమానీ అడుగుపెట్టారు. బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ రిటైల్ చైన్ హెల్త్ అండ్ గ్లో, బాంబే స్వదేశీ స్టోర్స్ తర్వాత రాధాకిషన్ దమానీ చేసిన రెండవ పెద్ద డీల్. దమానీ 2015లో బాంబే స్వదేశీ స్టోర్స్‌ని కొనుగోలు చేసిన విషయం విదితమే. హెల్త్‌అండ్ గ్లో 1997లో ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఫిజికల్ స్టోర్ చెన్నైలో ప్రారంభించింది.



అప్పటి నుంచి హెల్త్ అండ్‌గ్లో బెంగళూరు, మంగళూరు, పుణె, ముండో, కొచ్చి, కోల్‌కతా, భోపాల్, భువనేశ్వర్, హైదరాబాద్‌లలో మొత్తం 175 స్టోర్‌లను ప్రారంభించింది. ప్రస్తుతం రాధాకిషన్ దమానీ నికర విలువ రూ.1,66,949 కోట్లుగా ఉంది. జూన్ 2023 త్రైమాసికం వరకు దమానీ 14 కంపెనీల షేర్లలో పెట్టుబడులను కలిగి ఉన్నట్లు కార్పొరేట్ షేర్ హోల్డింగ్ డేటా వెల్లడించింది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో దమానీకి గరిష్ట వాటా ఉంది. విఎస్‌టి ఇండస్ట్రీస్‌లో ఆయన అతిపెద్ద వాటాదారుగా ఉన్నారు. ఇదే క్రమంలో ఇండియా సిమెంట్స్‌లో 21శాతం వాటా కలిగి ఉన్నారు. రాధాకిషన్ దమానీ ఇండియా సిమెంట్స్‌లో అతిపెద్ద పబ్లిక్ పెట్టుబడిదారు. అలాగే దమానికి టాటా గ్రూప్ చైన్ ట్రెంట్‌లో కూడా వాటాలున్నాయి.

## చైనాకు చెక్ పెట్టేందుకు భారత్ 'పవర్'!

**చైనా, జులై 21:** ఆగ్నేయాసియా దేశాల్లో చైనా పలుకుబడికి చెక్ పెట్టేందుకు భారత్ సరికొత్త 'పవర్‌వ్యూహాన్ని' సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో భారత్ పెంచుకొంటున్న పునరుత్పాదక విద్యుత్ వనరులను ఇందుకోసం వాడుకోవాలని చూస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కీలక వ్యక్తులు వెల్లడించారు. ఈ విద్యుత్‌ను మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తున్నారు. ఈ గ్రిడ్ అనుసంధానతను పూర్తి చేసేందుకు ఎంతలేదన్నా కనీసం నాలుగేళ్ల పడుతుందని అంచనా. భారత్‌ద పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలను మరింత పెంచుకోవాలని ప్రయత్నాలు



పారిశ్రామిక రంగానికి ఆయువుపట్టైన విద్యుత్తును ప్రత్యేక గ్రిడ్ అనుసంధానం ద్వారా ఆయా దేశాలకు సరఫరా చేయాలని భావిస్తోంది. ముఖ్యంగా

చేస్తోంది. ఇందుకు తాజాగా గోవాలో జరుగుతున్న జీ-20 మంత్రివర్గ స్థాయి సదస్సులను వేదికగా వాడుకొంటోంది. పవర్‌గ్రిడ్ అనుసంధానంపై తాజాగా వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా దీనిలో బ్యాంకుల మద్దతు, డెవలపర్ల పెట్టుబడిని సాధించడానికి జీ20 సభ్యుల నిర్ణయాలు కీలకమని వారు పేర్కొన్నారు.

## శ్రీలంక అధ్యక్షుడితో అదానీ భేటీ..

**న్యూఢిల్లీ, జులై 21:** భారత పర్యటనలో ఉన్న శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడితో సమావేశమైనట్లు గౌతమ్ అదానీ ట్వీట్ చేశారు. ఈ భేటీలో కొలంబో పోర్టు అభివృద్ధి పనులతో పాటు శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. 'శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెతో సమావేశం కావడం గొప్ప గౌరవం. ఈ భేటీలో శ్రీలంకలో అదానీ గ్రూప్ చేపడుతున్న పలు ప్రాజెక్టుల గురించి చర్చించడం జరిగింది. కొలంబో పోర్టు వెస్ట్ కంటైనర్ టెర్మినల్ అభివృద్ధి, 50 మెగావాట్ విండ్ ప్రాజెక్ట్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ గురించి చర్చించాం' అని గౌతమ్ అదానీ ట్వీట్‌లో పేర్కొన్నారు.



కొలంబో పోర్టు వెస్ట్ టెర్మినల్ అభివృద్ధికి సంబంధించి మార్చి 2021న శ్రీలంక అధికారులు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారు. శ్రీలంక పోర్టు అథారిటీ, జాన్ కీల్స్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లతో కలిసి అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ వెస్ట్ కంటైనర్ టెర్మినల్ నిర్మాణాన్ని చేపట్టనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో 35యేళ్లలో డబ్ల్యూసిటిని అభివృద్ధి చేయనున్నారు.

# మెక్‌డొనాల్డ్స్‌కు రూ.6 కోట్ల ఫైన్!

## వాణిజ్యం

**వాషింగ్టన్, జులై 21:** చికెన్ నగెట్స్ తిందామని ఆశపడిన చిన్నారికి విపరీతమైన వేడిగా ఉన్న ఆహారం అందించినందుకు ప్రముఖ ఫుడ్ చెయిన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్‌కు భారీగా జరిమానా పడింది. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. ఒలివియా కారబల్లో అనే నాలుగేళ్ల చిన్నారి 2019లో ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడర్‌డేల్ సమీపంలో మెక్‌డొనాల్డ్స్ డ్రైవ్ ఇన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లింది. అక్కడ హ్యాపీ మీల్‌ను కొనుగోలు చేసింది. దానిని తినేందుకు కారులో బాక్స్ తెరవగా విపరీతమైన వేడిగా ఉన్న ఓ నగెట్ ఆమె కాలుపై పడింది. ఈ ఘటనలో ఆమె కాలుకు స్వల్ప గాయమైంది. దీనికి తోడు ఆమె భయంతో చాలా సేపు ఏడుస్తూనే ఉంది. దీంతో ఒలివియా కుటుంబ సభ్యులు మెక్‌డొనాల్డ్స్‌పై ఫ్లోరిడాలోని న్యాయస్థానంలో కేసు ఫైల్ చేశారు. కోర్టుకు చిన్నారి గాయం ఫొటోలు, ఆ సమయంలో పాప బాధతో ఏడుస్తున్న ఆడియోను అందించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆ చిన్నారికి గతంలో పడిన ఇబ్బందికి నాలుగు లక్షల డాలర్లు, భవిష్యత్తు కోసం మరో నాలుగు లక్షల డాలర్లు చెల్లించాలని మెక్‌డొనాల్డ్స్‌ను ఆదేశించింది. ఇది భారత కరెన్సీలో రూ.6.5 కోట్లకు సమానం. ఈ కేసులో మెక్‌డొనాల్డ్స్ తరపు లాయర్ స్పందిస్తూ కాలిన గాయం మూడు వారాల్లో తగ్గిన తర్వాత నొప్పి కూడా పోయిందని బాధితురాలి కుటుంబీకులు చెప్పారని వాదించారు. ఆమెకు 1.56 లక్షల డాలర్లు సరిపోతాయన్నారు. ఆ పాప ఇప్పటికీ మెక్‌డొనాల్డ్స్ ఔట్‌లెట్లకు వెళ్లి చికెన్ నగెట్లను తింటోందని చెప్పారు. కానీ న్యాయస్థానం మాత్రం 8,00,000 డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. పాప తల్లి కోర్టు బయట మాట్లాడుతూ, ఈ తీర్పు కీలకమని తాము న్యాయస్థానం నుంచి ఏమీ ఆశించలేదని చెప్పారు.



## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు

### రూ.2 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జులై 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. వారాంతంలో మార్కెట్లు ఊహించని నష్టాలను చవిచూశాయి. ప్రధానంగా ఐటి, మెటల్స్, ఎఫ్ఎంసిజి రంగాలు మార్కెట్లను కిందకు లాగాయి. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 888 పాయింట్లు క్షీణించి 66,684.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 234.20 పాయింట్లు క్షీణించి 19,745 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ గరిష్టంగా 1000 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. ఈ సమయంలో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.2 లక్షల కోట్లు ఆవిరైంది. గత కొంతకాలంగా గరిష్టాలకు చేరుకున్న సూచి వారాంతంలో చతికిలపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 46 పాయింట్లు, నిఫ్టీమిడ్‌క్యాప్ సూచి 136 పాయింట్ల మేర నష్టాలతో తమ ప్రయాణాన్ని ముగించాయి.



ప్రధానంగా మార్కెట్లో ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ షేర్లలో తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి నెలకొనడం, రిలయన్స్ ఆదాయాలపై ఇన్వెస్టర్ల ఆందోళనలకు కారణమయ్యాయి. ఆదాయ అంచనాలు తగ్గించుకోవడం ఇన్వెస్టర్లను అమ్మకాల వైపు నడిపించింది. దీనికి తోడు అమెరికా కీలక సూచీలు ఆర్థిక మాంద్యం రావొచ్చని సూచించడం, అక్కడి మార్కెట్లు నష్టాల్లో ముగియడం భారత పెట్టుబడిదారులను ప్రభావితం చేస్తోంది.

## టెస్లాతో రూ.1.64 లక్షల కోట్లు మస్క్‌కు షాక్

**వాషింగ్టన్, జులై 21:** ట్విట్టర్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు భారీ షాక్ తగిలింది. టెస్లా షేర్లు భారీ పతనంతో మస్క్ ఒక్కరోజే ఏకంగా 20.3బిలియన్ డాలర్ల అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.1.64 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. అయినప్పటికీ ఇంకా ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ధరలను మరింత తగ్గించాలని యోచిస్తున్నట్లు టెస్లా ప్రకటించింది. వడ్డీరేట్లు ఇలాగే కొనసాగితే విద్యుత్ వాహనాల ధరలను మరింత తగ్గించకతప్పదని మస్క్ వెల్లడించారు. దీంతో గురువారం నాటి అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీ ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేర్ల ధర భారీగా క్షీణించింది. షేరు ధర ఏకంగా 9.7శాతం కుంగింది. దీంతో ఒక్కరోజే ఎలాన్ మస్క్ సంపదలో 20.3 బిలియన్ డాలర్లు ఆవిర య్యాయి. ఈ యేడాది జూన్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ స్థాపించిన ఎల్‌విఎంహెచ్ షేర్లు భారీగా పతనమవ్వడంతో ఆయన సంపద తరిగిపోయింది. దీంతో మస్క్ మళ్లీ బెర్నార్డ్‌ను దాటి ప్రపంచ కుబేరుడి జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఇప్పుడు టెస్లా షేర్ల నష్టంతో వీరిద్దరి సంపదల మధ్య వ్యత్యాసం తగ్గింది. అయినప్పటికీ మస్కే ఇంకా తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

## ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లిస్టింగ్ జోష్

**ముంబై, జులై 21:** ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ శుక్రవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలిరోజే ఈ ఐపిఒ బిఎస్‌ఇలో 59.80 శాతం ప్రీమియంతో రూ.39.95 వద్ద లిస్టింగ్ చేయ బడింది. అదే సమయంలో ఎన్‌ఎస్‌ఇలో కంపెనీ షేరు రూ.40 వద్ద లిస్టింగ్ జరిగింది. బ్యాంకింగ్ కంపెనీ తన షేర్లను రూ.23 నుంచి రూ.25 ధరకు విక్రయించింది. అయితే లిస్టయిన తొలిరోజే మార్కెట్లలో ఐపిఒకు మంచి స్పందన లభిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ 12 జులై నుంచి 14 జులై 2023 వరకు తెరవబడింది. పెట్టుబడిదారులు దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి 3 రోజుల కాలంలో కొనుగోలు చేయడానికి లాట్ పరిమాణం 600 షేర్లుగా నిర్ణయించబడింది. అంటే ఐపిఒలో షేర్లను కొనుగోలు చేసేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. మూడు రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో కంపెనీ షేర్లు 133 సార్లు సభ్యత్వం పొందింది. ఐపిఒ జులై 14న 110.77 సార్లు సబ్‌స్క్రిప్షన్ చేయబడింది. రిటైల్ విభాగంలో 78.38 శాతం, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 135.71 రెట్లు నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీలో 88.74 రెట్లు సబ్‌స్క్రిప్షన్ ఐపిఒ పొందింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.